ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 17, పేజీలు : 12 వెల : 6.50

పాక్‌లో ఒకేసారి రూ. 22 పెరిగిన పెట్రోలు 9లో

ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడిన రష్యా

## ఒక ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లకు జైలు

### గిరిజనుడిని నిర్బంధించిన కేసు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** గిరిజన యువకుడిని అక్రమంగా పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించి అకారణంగా చిత్రహింసలకు గురిచేసిన ఎస్సైబిబి గణేష్, కానిస్టేబుళ్లు ఎ.గణేష్, టి.సంతోష్‌కుమార్, పివివి రామకృష్ణలకు కోర్టు ఏడాది జైలుశిక్ష, జరిమానాతో పాటు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా ఆదేశించింది. నగర పోలీస్‌వర్గాల్లో కలకలం సృష్టిస్తున్న ఈ కేసు వివరాలల్లోకి వెళ్తే... నగరంలో నివాసం ఉంటన్న అదరశెట్టి చంద్రశేఖర్‌అనే గిరిజన యువకుడిని 2013, అక్టోబర్ 6న రాత్రి 9 గంటల సమయంలో అప్పటి నాల్గో పట్టణ పిఎస్ ఎస్ఐ.బిబి గణేష్‌పైన పేర్కొన్న ముగ్గురు కానిస్టేబుళ్లు కలిసి అదుపులోకి తీసుకుని స్టేషన్‌కుతరలించారు. చంద్రశేఖర్‌పై ఎటువంటి ఫిర్యాదు, కేసు లేకుండా పోలీసులు మరుసటి రోజు వరకు లాకప్‌లో ఉంచి చిత్రహింసలకు గురిచేశారు. రెండు రోజులు కావస్తున్నా కుమారుడు ఇంటికి చేరకపోవడంతో అనుమానం వచ్చిన తండ్రి, చంద్రశేఖర్ చిన్నాన్న డాక్టర్ ఎ.గోపాలరావుకు ఫోన్‌చేసి, కుమారుడు ఇంటికి రాలేదని చెప్పాడు. దీంతో చిన్నాన్న గోపాలరావు పోలీసులను నిలదీయగా, వెంటనే చంద్రశేఖర్‌ను వదిలేసారు. గాయాలపాలైన చంద్రశేఖర్ని చికిత్స నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. వైద్యులు కెజిహెచ్‌లో చంద్రశేఖర్‌కు సర్జరీతోపాటు, ప్లాస్టిక్ సర్జరీ చేశారు. ఈ నేపథ్యంలో పౌరహక్కుల నేత ఎన్‌హెచ్ అక్బర్ సహాయంతో ఫస్ట్ ఎడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ కోర్టులో బిధితుడు పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ విషయం ≫2

# రాష్ట్ర భవిష్యత్ బంగారు బాట



గురువారం విశాఖలో జరిగిన గ్లోబల్‌టెక్ సమ్మిట్ సదస్సులో మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్నాథ్

## గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు విశాఖనగరం

### గ్లోబల్ టెక్ సమ్మిట్లో మంత్రి అమర్నాథ్ వెల్లడి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** విశాఖలో వచ్చేనెల 3, 4, తేదీలలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేయనుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. పల్సస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి దేశంలోని పలు ప్రధాన నగరాలలో గ్లోబల్ టెక్ సమ్మిట్లు నిర్వహిస్తూ వస్తోంది ఇందులో భాగంగా విశాఖ నగరంలో రెండు రోజులు పాటు నిర్వహిస్తునున్న గ్లోబల్ టెక్ సమ్మిట్ స్థానిక విఎంఆర్‌డిఏ చిల్డ్రన్ ఎరీనాలో గురువారం ప్రారంబమైంది ఈ సదస్సుకు సుమారు వందల మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సులో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ దేశ విదేశాల్లోని దిగ్గజ ఐటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ మరీ ముఖ్యంగా విశాఖలో తమ కార్యకలాపాలు ప్రారంబించేందుకు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు.సమీప భవిష్యత్తులో విశాఖ నగరం ఐటీ గమ్యస్థానం కాబోతుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. కాస్మోపాలిటన్ సిటీగా పేరొందిన విశాఖ నగరంలో ఐటీతోపాటు ఇతర పరిశ్రమల స్థాపించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో ఐటీ విభాగంలో శిక్షణ పొందిన యువకులు కూడా పుష్కలంగా ఉన్నారని ఆయన చెప్పారు.

ఇప్పటికే పలు ఐటీ కంపెనీలు విశాఖలో కార్యకలాపాలు నిర్వహిస్తుండగా వచ్చే రెండు నెలల్లో ఇన్ఫోసిస్ వంటి కంపెనీలు ఇక్కడ నుంచి విధులు నిర్వహించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. జి20, అమెరికా వంటి దేశాలలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులలో ప్రతి నలుగురిలో ఒక తెలుగు వాడు ఉన్నారంటే ఇక్కడ యువకుల నైపుణ్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని మంత్రి అమర్నాథ్ అన్నారు. పలు దేశ ఆర్థిక అభ్యున్నతిలో తెలుగు వారి పాత్ర కీలకంగా ఉందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని టెక్ కంపెనీలను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తు ≫2

## 'సుప్రీం' బెంచి హంటింగ్‌పై సిఎం జవాబివ్వాలి

### టిడిపి నేత వర్ల రామయ్యడిమాండ్

**మంగళగిరి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** భారతి సిమెంట్స్ ఆస్తుల సీజ్ తాలూకా కేసు విచారణ వ్యవహారంలో సుప్రీంకోర్టు బెంచ్‌లో బెంచ్ హంటింగ్ జరిగిందని ఇన్వేస్టిగేటివ్ జర్నలిస్ట్ సౌరవ్‌దాస్ ఆధారాలతో బయటపెట్టారని దానిపై భారతి సిమెంట్స్ ఆస్తుల సీజ్‌కు సంబంధించిన కేసు విచారణలో సుప్రీంకోర్టులో బెంచ్ హంటింగ్ ఎలా జరిగిందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా బెంచ్ హంటింగ్‌పై చర్చ జరుగుతోందని, దానిపై ముఖ్యమంత్రి ఎందుకు ప్రకటన చేయరంటూ ప్రశ్నించారు. న్యాయస్థానాలపై తనకు ఏమాత్రం గౌరవమర్యాదలున్నా జగన్మోహనరెడ్డి సుప్రీంకోర్టు బెంచ్ హంటింగ్‌పై తక్షణమే ప్రకటన చేయాలన్నారు.

## బిజెపికి కన్నా గుడ్‌బై

### టిడిపి వైపు అడుగులు!

### సోము విధానాలు నచ్చకపోవడమే కారణం

### కన్నా ఆరోపణలను ఖండించిన జివిఎల్



**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ (బిజెపి) పూర్వాధ్యక్షుడు, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు.గురువారం ఆయన తన ముఖ్య అనుచరులతో చర్చించిన మీదట మీడియాకు నేరుగాను, ప్రకటన రూపంలోను ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయనతో పాటు ఆయన అనుచరులుకుడా బిజెపిని వదిలి పెడుతున్నట్లు ప్రకటించారు. కొంత కాలం నుంచి ఏపీ బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజుపై నిప్పులు చిమ్ముతూ అసంతృప్తిని వ్యక్తం చేసిన కన్నా ఎట్టకేలకు పార్టీని విడిచిపెడుతున్నామని ప్రకటించారు. కేవలం రాష్ట్ర నాయకత్వంపై అసంతృప్తితో తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన ప్రకటించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు జెపీ నడ్డాకు పంపినట్లు తెలిపారు.వ్యక్తిగత కారాణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన రాజీనామా లేఖలో కన్నా ప్రస్తావించారు.

బిజెపి రాష్ట్ర నాయత్వంలోని ఓ కోటరీ కన్నాను లక్ష్యంగా చేసుకుని చేసుకుందని ఈ సందర్భంగా కన్నా వర్గీయులు ఆరోపించారు. ఆ కోటరీ చర్యలు పార్టీకి నష్టం చేసే విధంగా ఉన్నా అధినాయకత్వం జోక్య చేసుకుకోవడం, వారి చర్యలకు మరింత ఊతమిచ్చినట్టమవుతోందన్న అసంతృప్తి కన్నా శిబిరంలో ఉండేదన్నారు. వాని చర్యలు మరింత ఊతమిచ్చినట్టవుతుందన్న అసంతృప్తి కన్నా శిభిరంలో ఉండేది కన్నాను రాజకీయంగా దెబ్బతీసే క్రమంలోనే.ఆయన హయంలో నియమించిన పార్టీ జల్లా అద్యక్షులు ఆరుగురిని అర్ధాంతరంగా తొలిగించారని కన్నా సన్నిహితులు తెలిపారు.ఆ విషయంలో కన్నా బహిరంగంగానే పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు సోము వీర్రాజుపై ఆరోప ≫2



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర జెఎసి ఛైర్మన్ విఎస్ దివాకర్

## విఆర్ఏ సంఘం కొత్త కమిటీ

**విజయవాడ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక తాడేపల్లి పూజిత కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర జెఎసి ఛైర్మన్ విఎస్ దివాకర్ మరియు ఏపి ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆ క్రమంలో రాష్ట్రంలో 26 జిల్లాల సభ్యులు హాజరైన సమావేశంలో విఎస్ దివాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సహాయ సంఘం అధ్యక్షుడిగా కడపకు చెందిన జి.ధైర్యం, కార్యదర్శిగా కర్నూలుకు చెందిన కె.సత్యరాజు, కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా శ్రీకాకుళంకి చెందిన వై.అప్పలరాజు, కోశాధికారిగా నెల్లూరుకి చెందిన జి.హాజరత్, ఉపాధ్యక్షుడిగా గుంటూరుకు చెందిన పి.ప్రభాకర్‌రావు, కార్యవర్గ సభ్యులుగా డి.చిన అప్పారావు, పి.అచ్చమ్మ, డి.పేలేసు, పి.సుబ్బయ్య, బి.మినర ≫2

## సోమేశ్ కుమార్‌కు ఇక విఆర్ఎస్!

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐఎఎస్ అధికారి,తెలంగాణా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ స్వచ్ఛంధ పదవి విరమణ చేయనున్నారు.ఆ దిశలో ఆయన పెట్టుకున్న దరఖాస్తును సీఎం జగన్ ఆమోదించినట్లు సమాచారం. సోమేశ్‌కుమార్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు వెళ్లాలని తెలంగాణా హైకోర్టు ఇటీవల ఆదేశించింది.ఆయనను ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తొలిగించింది.

ఆయన జనవరి 12న అమరావతికి వచ్చి ఏపీ క్యాడర్‌లో రిపోర్టు చేసి,సీఎం జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఇది జరిగి నెల అవుతున్నా ఆయనకు ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వలేదు. అయితే సోమేశ్ తనకు ఏ పదవి ఇచ్చినా ఆ బాధ్యతలు స్వీకరిస్తానని అప్పట్లో ప్రకటించారు. తరువాత ఆయన నిర్ణయం మార్చుకుని స్వచ్ఛంధ పదవి విరమణకు దరఖాస్తు పెట్టుకున్నట్లు అధికార వర్గాల సమాచారం.ఇందుకు సీఎం జగన్ సుదీర్ఘ తర్జన,భర్జన అనంతంం ఆమోదం తెలిపినట్లు చెబుతున్నారు.సోమేశ్ స్వచ్ఛంధ పదవి విరమణ అంశాన్ని నేడో రేపో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## జలజీవన్ మిషన్‌తో జాతీయ గుర్తింపు



### గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు

### నీటికోసం రూ. 10,947 కోట్లు కేటాయింపు : సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త ప్రతినిధి:** జలజీవన్ మిషన్ అమలులో రాష్ట్రలక్ష్యాలకు మించి పనిచేస్తోందని. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి తెలిపారు.జాతీయ స్థాయిలో మన రాష్ట్రంలోని పలు జిల్లా ర్యాంకులు సాధిస్తుందన్నారు.గ్రామాల్లో మంచినీటి ఎత్తడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి రాకముందే గ్రామాల్లో మంచి నీటి ససమస్యలు తెలత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు ఉద్దేశించిన పథకం జలజీవన్ మిషన్.

ఈకార్యక్రమంఅమలులో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలిచింది. రాష్ట్ర కేంద్ర ఉమ్మడి నిధులతో ఈ పథకం అమలు జరుగుతుంది. రాష్ట్రాల వారిగా పథకం అమలు జరుగుతున్న తీరుపై కేంద్రం ర్యాంకులు ప్రకటిస్తోంది. కేంద్రజలశక్తి శాఖ పరిధిలోని మంచినీరు, శుద్ధీకరణ విభాగం జలజీవన్‌మిషన్ సర్వేక్షణ్ బులిటిన్ పేరుతో ఎప్పటికప్పుడు తాజా ప్రగతిని విడుదల చేస్తోంది.గత ఏడాది చివరినెలల్లో సంబంధించి దేశవ్యాప్తంగా జీలజీవన్ మిషన్ పథకం అమలు జరిగిన తీరుపై ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది.విశాఖ దేశంలో రెండో ర్యాంకు,అంబేద్కర్ కోనసీమ జిల్లా 5వ ర్యాంకు, అనకాపల్లి జిల్లా 10వ ర్యాంకు సాధించాయి. ఈ సందర్భంగా మంచినీటి వ్యవస్థ నిర్వాహణాధికార యంత్రాంగాన్ని సిఎం జగన్ అభినందించారు.రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి అనేది తలెత్తకుండా ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యచరణ ప్రణాళిక అమలు సత్వరం జరగాలని ఆదేశాలు జారీ చేసారు.పల్లెప్రాంతాల్లో ప్రతి ఇంటికి మంచినీరు అందేవిధంగా చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలులో జాప్యం జరుగకూడదన్నారు. ఈ ఉత్తర్వులను అనుసరించినట్లు గ్రామీణ ప్రాంతంలో మంచినీటికి కటకట ఉండకూదనే లక్ష్యంతో రూ.10,974 కోట్లును కేటాయింపు జరిగినట్లు సమాచారం ఆయా,ఆయా అంశాలో అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమార్పులు తీసుకొని వస్తోంది.గ్రామాల్లో మంచినీటి ఎద్దడిలేకుండా చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని తరుణాల్లో మంచినీటికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితులే ఉంటున్నాయి.

భూగర్భజలాలు అడుగంటో, సరైన నిర్వాహణలేనందు వలన మంచినీటికి బోర్లుకుడా సహకరించని పరిస్థితులున్నాయి. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి జగన్ పలు పర్యాయాలు వెల్లడించారు.ప్రతి ఇంటికి మంచినీరు అందాలని జగన్ ఆదేశాలను అధికారులు జారీ చేసారు.మంచినీటిని మెరుగైన రీతిలో గ్రామీణ ఇళ్లకు అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇందులో భాగంగా ఇంటింటికి కుళాయి కనెక్షను ఇచ్చేందుకు జలజీవన్ మిషన్‌కింద ఏర్పాట్లు సంసిద్ధం చేస్తోంది.గ్రామాల్లోని అన్ని ఇళ్లకు 2024నాటికి కల్లా మంచినీటి కుళాయిలు అమర్చి, ప్రతి రోజు ఒకొక్కక్క వ్యక్తికి 55లీటర్లు చొప్పున నీటి సరఫరా చేయాలన్నా లక్ష్యంతో జలజీవన్ మిషన్‌ను అమలు చేయాలని సీఎం జగన్ స్పష్టం చేసారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇందులో సగం రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తుంది. ≫2

## సాగీసాగని 'శ్రీనివాస సేతు'



పి.పద్మనాభమ్/తిరుమల

### రూ. 684 కోట్ల ఖర్చుతో 68 కి.మీ. పొడవున నిర్మాణం

### 18 నెలల్లో పూర్తికి ప్రణాళిక

### 2019లో ప్రారంభమైనా ఇంకా నత్తనడక

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి నిత్యం వస్తున్న లక్షమందికిపైగా భక్తులు సాఫీగా కొండకుచేరుకునేందుకు వీలుగా తిరుపతినగరంలో నిర్మాణంలో ఉన్న "శ్రీనివాససేతు" ప్లయిఓవర్ (సీతకోకచిలుక నమూనాలో)పనులు ఇంకా సాగుతున్నాయి. దాదాపు684కోట్ల రూపాయలు బడ్జెట్‌తో సుమారు 6కిలోమీటర్లు పొడవున సులభంగా భక్తులు, యాత్రికులు తిరుమలకు చేరుకునేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ పనులు 2019 జనవరిలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్లయిఓవర్ పనులు 18నెలల్లో పూర్తి చేయాలనిఅప్పట్లో ప్రతిపాదనలు సిద్ధం చేసి నిర్ణయించారు.తిరుచానూరురోడ్డులోని మార్కెట్‌యార్డు నుంచి కపిలతీర్థం నందికూడలి సమీపం వరకు (ఎలివేటెడ్ స్మార్ట్ కారిడార్ పేరుతో) ప్లైఓవర్ నిర్మించేందుకు తిరుపతి స్మార్ట్‌సిటీ కార్పొరేషన్, తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్తంగా ఒప్పందం చేసుకున్నాయి.

ఇందులో తిరుమల తిరుపతి దేవస్థానం వాటాగా 458.28 కోట్లు రూపాయలు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు నుండి 225.72కోట్లరూపాయలు నిధులు వ్యయం చేయాలని నిర్ణయించారు. ఈప్లైఓవర్ నిర్మాణం పనులను ఆఫ్కాన్స్ సంస్థ టెండర్ చేజిక్కించుకుని పనులు మొదలుపెట్టింది. ఈ సమయంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో నిధులు కొరత సమస్య ఎదురైంది. స్మార్ట్‌సిటీప్రాజెక్టు నిధులతో తొలుతకొంతదూరం వరకు ప్లయిఓవర్ 36 స్తంభాలు నిర్మాణంతో పనులు ప్రారంభించారు. ఈ స్తంభాలు తిరుపతి ఆర్టీసిబస్టాండ్ సమీపం నుంచి కపిలతీర్థం నంది కూడలి ముందువరకు నిర్మించారు. దాదాపు పూర్తికావడంతో స్తంభాలపై వెంకన్న నామాలను అచ్చువేశారు. ఇదీ కొంతకాలం వివాదంగా మారింది. ఆ తరువాత నామాలు తొలగించి స్మార్ట్‌సిటీ లోగోను వేయించారు. 2020నాటికి ఈ ప్లయిఓవర్ తిరుపతి నగరంలో అందుబాటులోకి తీసుకురావలసి వుంది. అయితే 2020,2021 వరకు కరోనా వైరస్ ప్రభావంతో బాటు నామాల వివాదంతో ఆరేడునెలల వరకు పనులు ఆగిపోయాయి. దీనిపై అప్పట్లో తిరుపతి వాసులనుంచి వ్యతిరేకత, విమర్శలు వ్యక్తమవడంతో ఈ పనులు చేపట్టేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి కూడా అంగీకరించింది. టిటిడి వాటాగా అందించాల్సిన నిధులు తొలుత 50కోట్లు, ఆ తరువాత విడతల ≫2



## కెజిహెచ్‌లో ఇంత దారుణమా?

### బిడ్డ శవంతో పాడేరుకు పేరెంట్స్

### అంబులెన్స్ కావాలంటే వేలకు వేలు డిమాండ్

### కానరాని కెజిహెచ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఒలు

**జ్ఞానాపురం (విశాఖపట్నం), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** బిడ్డ శవాన్ని చేత్తో పట్టుకుని కంట తడిని కళ్లల్లోనే నింపుకుని పయనమైన తల్లిదండ్రులు 100 కిలోమీటర్ల పైన ప్రయాణించి ఎంత ఆవేదన చెంది ఉంటారో. కెజిహెచ్‌లో మృతి చెందిన బిడ్డను తరలించడానికి అంబులెన్స్ యజమానులు వేలాది రూపాయలు డిమాండ్ చేస్తే చెల్లించుకోలేని దుస్థితి... ఆదుకునే వారికోసం ఎదురు చూసినా కనిపించని కనికరం... చివరకు తల్లిదండ్రులే బిడ్డ మృతదేహాన్ని ద్విచక్రవాహనంపై తరలించి మానవత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. చిన్నారి మరణిస్తే అంబులెన్స్ ఇవ్వకుండా ... వేలాది రూపాయలు డిమాండ్ చేసిన ప్రైవేట్, కెజిహెచ్ సిబ్బంది... చేసేదిలేక గిరిజన బాధితుడు బిడ్డ శవాన్ని టూవీలర్‌పై మోసుకుంటూ అడవుల్లోకి పయనమయ్యాడు. వైద్యశాఖ మంత్రి పేద, మధ్యతరగతి రోగులను అక్కున చేర్చుకుని నాణ్యమైన వైద్యం అందిస్తున్నామంటూ విశాఖలో అనేకసార్లు ధాంబికాలు పలికారు. వాస్తవాలకు దూరంగా మంత్రి వాఖ్యాలు ఉండటంతో విశాఖ వాసులు మండిపడుతున్నారు. కెజిహెచ్ ఆసుపత్రిలో చేరాలంటే వణికిపోతున్నారు. దీంతో రోగులు ప్రైవేటుబాట పడుతున్నారు. కెజిహెచ్‌లో గురువారం వెలుగులోకి వచ్చిన సంఘటన హృదయ విదారకంగా మారింది. అల్లూరి జిల్లా ≫2

## శిథిలాల్లో అద్భుతం.. 228 గంటల తర్వాత ప్రాణాలతో బయటపడిన వైనం 9లో



గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఆదివాసి ఎగ్జిబిషన్‌లో వారు అల్లిన వస్త్రాలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# సాగీసాగని 'శ్రీనివాస సేతు'

వారీగా 100 కోట్లు, మరో 100కోట్లు ఇలా నిధులు విడుదలచేసింది. ఇంకా శ్రీనివాససేతు ఫ్లయిఓవర్‌కు టిటిడి వాటాగా మరో 200 కోట్లు రూపాయలు పైగానే విడుదల కావలసి వుందనేది సమాచారం. ఈ నిధులను 2023-24 వార్షిక బడ్జెట్‌లో విడుదల చేసే అవకాశం ఉందని స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు వర్గాలు ,ఆప్కాన్స్ సంస్థ వర్గాలు కూడా భావిస్తున్నాయి. అయితే మండలి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తాజాగా జరిగిన టిటిడి పాలకమండలి బడ్జెట్ సమావేశంలో ఈ నిధుల కేటాయింపు ఊసు ఉందాలేదా? అనేది ఇప్పుడు తిరుపతి మేధావుల్లోనూ చర్చమొదలైంది. శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మొదటి దశను ఆర్టీసీ బస్టాండ్ శ్రీనివాసం వద్ద నుంచి కపిలతీర్థం సమీపం వరకు పూర్తైచేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా 2021లో అందుబాటులో తీసుకువచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అప్పటి నుంచి తిరుమలకు వెళ్ళేవాహనాలతో బాటు చిత్తూరు, బెంగుళూరు, అనంతపురం వైపు వెళ్ళే ఆర్టీసీ బస్సులు ఫ్లయి ఓవర్‌పై రాకపోకలు సాగిస్తుండటంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గుముఖం పట్టింది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఫ్లయిఓవర్ రెండోదశ పనులు పూర్తవడంతో లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గం వరకు అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్, కడప,కర్నూలు ,విజయవాడ వైపునుంచి రేణిగుంట విమానాశ్రయంలో దిగిన ప్రయాణీకులు, భక్తులు తిరుమలకు వచ్చే యాత్రికులు సులభంగా ట్రాఫిక్ తలనొప్పులు లేకుండా ప్రయాణం సాగిస్తున్నారు.

**మార్చినెలాఖరుకు మూడవదశ మార్గం అందుబాటులోకివచ్చేనా**


శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మూడవదశ పనులు ఇంకా సాగుతున్నాయి. నిత్యం వేలాదిమంది యాత్రికులతో కిటకిటలాడే రైల్వేస్టేషన్,ఆర్టీసి బస్టాండ్ వద్ద నుంచి రేణిగుంట వెళ్ళే మార్గంలో, తిరుచానూరు వైపు వెళ్ళే మార్గంలో పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్నీ పూర్తైతే, ర్యాంప్‌లు ఏర్పాటుకు ఇంజనీరింగ్ అధికారులుచర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు రామానుజకూడలి వద్ద అద్భుతంగా రింగురోడ్డు తరహాలో ఫ్లయిఓవర్ నిర్మాణం చేస్తున్నారు. అటు రేణిగుంట వైపునుంచి తిరుచానూరుకెళ్ళే యాత్రికులకు సౌకర్యంగా ర్యాంప్‌లను తీర్చిదిద్దుతున్నారు. చెన్నై, పుత్తూరు మార్గంలో వచ్చిన యాత్రికులు తిరుచానూరు వైపు గానీ, ఆర్టీసి బస్టాండు మీదుగా తిరుమలకు వేరుకోవాలన్నా రామానుజకూడలి కీలకంగా మారనుంది. ఈ పనులు మార్చినెలాఖరుకు పూర్తిచేయాలని టిటిడి ఇఇ ఏవి ధర్మారెడ్డి, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు పర్యవేక్షిస్తున్న తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ అనుపమఅంజలి సంబంధిత టిటిడి సిఇ నాగేశ్వరరావు, తిరుపతి నగరపాలక ఎస్‌ఇ మోహన్ నేతృత్వంలో ఆప్కాన్స్ సంస్థ ఇంజనీర్లకు ఆదేశించారు. ఈ పనులు జోరుగా జరుగుతున్నా మరీ టిటిడి నుంచి శ్రీనివాససేతుకు విడుదల కావలసిన నిధులు మంజూరుచేస్తే ఈ పనులు ఏప్రిల్ రెండవ వారంలో పూర్తయ్యే సూచనలు ఉన్నాయి. ఈ శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ పూర్తయ్యి మొత్తం అందుబాటులోకి వస్తే తిరుపతినగరానికి తలమానికంగా నిలిచిపోతుంది.

# జాతీయ గుర్తింపు

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 95,66, 332 ఇళ్ళు ఉండగా వీటిలో 31,93,400 ఇళ్ళకు మాత్రమే ఇప్పటి వరకు మంచినీటి కుళాయిలున్నాయి.మిగిలిన 63,72,932 ఇళ్ళకు వచ్చే నాలుగేళ్లలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా కుళాయి సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.ఈ పథకానికి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులు ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ వద్ద ఇప్పటికి రూ.976కోట్లు అందుబాటులో ఉన్నాయి.అంతేకాకుండా ఈ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడిగా మరో రూ.1,581 కోట్లు కేటాయించాయి. 2021-24 ఆర్థిక సంవత్సరాల్లో ఈ పథకానికి రూ.8,417కోట్లు కేటాయింపులు జరుగుతాయని అధికారిక అంచనా.మొత్తంగా ఈ పథకానికి రూ.10,974కోట్లు వ్యయం చేయాల్సి వుంటుంది. ఇందుకు అనుగుణం చేపడుతున్న చర్యలన్నీ ప్రణాళికాబద్ధంగా జరగాలని ముఖ్య మంత్రి జగన్ అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసారు.గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా లేనందు వలన ప్రజలు తప్పనిసరి పరిస్థితులు కలుషిత నీరు తాగుతున్న పరిస్థితులకు స్వస్తి చెప్పాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యా నించారు. జలజీవన్ మిషన్ పథకంలో కాకుండా మంచినీటి వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేసే దిశలో ఇరిగేషన్ ప్రాజెక్టులను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు.ఇదే సందర్భంలో వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ప్రజలందరి ఆరోగ్య సమస్యలు,వైద్య అవసరాలు ఉన్నా.కరోనా అను మానిత లక్షణాలున్నా అత్యవసర సేవలు అందించడానికి వీలుగా వారికి అత్యవసరంగా చేసే కాల్‌సెంటర్లు నెంబర్లు పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలన్నారు.104,14410, 1902 నెంబర్లుకు ఫోన్ చేసినా వెంటనే వెళ్ళి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింద న్నారు.వైద్య సేవలందించడ వంటి ప్రక్రియలు సజావుగా జరిగే విధంగా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరిస్థితుల్లో విలేజ్,వార్డు క్లినిక్ వ్యవస్థను మనం పటిష్ట చేసుకోవాల్సి వుం దన్నారు. టెలిమెడిసిన్,విలేజ్,వార్డు క్లినిక్‌లు, ఆరోగ్య ఉపకేంద్రాలు, పిహెచ్‌సీలు, సిహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులు,జిల్లా ఆస్పత్రులు.జీజీహెచ్‌లు ఇతరత్రాలన్ని ఒక వ్యవస్థగా సమన్వయంగా ముందుకు సాగాలన్నారు.ఈ వ్యవస్థలో దిగువ స్థాయి నుంచి కోవిడ్ పరీక్షలతో సహా, ఏలాంటి వైద్యపరీక్షలైనా జరిపే పరిస్థితి ఉండాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల సంఖ్యను పెంచి వారిలో కొందరికి వైఎస్సాఆర్ విలేజ్ క్లినిక్కులనే కేటాయించాలన్నారు.

ఈ క్లినిక్కులు 27రకాలపైగా వైద్యసేవలను అందించ డమే కాకుండా,తరుణవ్యాధులకు సంబంధించిన మందులతో పాటూగా, మధుమేహం,రక్త పోటు వంటి వ్యాధులకు మందులు ఇచ్చే స్థితిలో ఉంటా యన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకుని వెళ్ళాలన్న లక్ష్యంతోనే గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం అమలు చేస్తోం దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు.ఈ లక్ష్యానికి అనుగుణంగా కార్యనిర్వాహణ ఉండాలన్నారు.వ్యవస్థ లక్ష్యాలను ఇబ్బంది కలిగించే రీతిలో వ్యవహరించే సిబ్బంది పట్ల ఉపేక్ష ఉండదన్నారు. సచివాలయాల ఉద్యో గులు,గ్రామ,వార్డు వాలంటీర్లు బాధ్యతగా వ్యవహ రించాలన్నారు. గ్రామ, వార్డు సచివాల యాలు మరింత మెరుగ్గా, సమర్థవంతంగా పనిచేసేలా చూడండి. సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలని సిఎం జగన్ అధికారులకు మార్గ దర్శకాలు జారీ చేసారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు.ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం,లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయ సిబ్బందిపై ఉంచామన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మ రించినా వ్యవస్థ లక్ష్యాలకు ఇబ్బంది ఉంటుంద న్నారు. అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు..ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక ఆడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు.

పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు.లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతైనా ఈ పథకాల ప్రయోజనం వర్తించ కుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించా లన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో వద్ద 1902 నంబరుతున్నకళ్లితంగా డిస్ప్లే చేయాల న్నారు. అలాచేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథ కాల అర్హత,ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. ప్రతి అంశంలోను జవాబు దారితనం అత్యంత కీలకమన్నారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల సమస్యలు, గ్రీవెన్స్ కోసం కూడా ఈ ఏర్పాటు. ఇది సచివాల యాల సిబ్బంది పనితీరుపై ఫీడ్‌బ్యాక్‌కు ఉపయోగ పడుతుందన్నారు.



చాగంటిని సత్కరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

# సిఎం జగన్‌తో చాగంటి భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి :** ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, చాగంటి కోటేశ్వరరావు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలే ఆయన టిటిడి ధార్మిక సలహాదారులుగా నియమితులయ్యారు.నేటి సామాజిక పరిస్థితులకు అన్వయిస్తూ ఆయన చేసే ఆధ్యాత్మిక ప్రవచనాలకు మంచి ఆదరణ ఉంది.శాంతా బయోటెక్స్ లిమిటెడ్ వ్యవస్థాపకులుకెఐ వర ప్రసాద్‌రెడ్డితో సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత మజిలీ కార్యాలయంలో కలిసారు.తనకు గౌరవ ప్రదమైన బాధ్యతను అప్పగించినందుకు చాగంటి సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.తన పట్ల ప్రేమాభిమానాలకు ధన్యవాదులు చెప్పారు.చాగంటి రాక పట్ల సీఎం జగన్ సంతోషాన్ని వ్యక్తం చేసారు.ఆయనను ఘనంగా సత్కరించారు.ఆయన శ్రీవెంకటేశ్వరుని జ్ఞాపికను అందించారు. సిఎం జగన్‌కు చాగంటి ఆశీస్సులు అందజేసారు.

సిఎం జగన్‌ను కలిసిన అనంతరం చాగంటి, వరప్రసాద్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఇంటి ప్రాంగణంలోని గోశాలను సందర్శించారు.గోశాల నిర్వహణ తీరును ఆయన ప్రశంసించారు. గోశాల చక్కగా,మంచి వాతావరణంలో ఉందని ఈ సందర్భంగా చాగంటి వ్యాఖ్యానించారు.

# కానిస్టేబుళ్లకు జైలు

అప్పట్లో వెలుగులోకి వచ్చింది. అప్పటి సిపి దీనిపై శాఖాపరమైన విచారణ చేపట్టినప్పటికి, ఈ ఘాతుకానికి పాల్పడిన పోలీస్‌లపై చర్యలు తీసుకోకపోవడం విశేషం. ఈ తరుణంలో కోర్టులో వాదోపవాదాలు జరిగిన 8 మంది సాక్షులను విచా రించగా నేరం రుజువు అయ్యింది. ముఖ్యంగా చంద్రశేఖర్‌ని పోలీసులు నిర్బంధించి చిత్రహింసలు గురైనట్లు ఆధారాలు లభించడం, సర్జరీలు చేసిన నలుగురు వైద్యులు కోర్టులో తమ వాంగ్మూలాలను ఇవ్వడం కేసుకు బలం చేకూరింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఫస్ట్ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి యుగంధర్ తీర్పునిస్తూ ఎస్సై గణేష్, ముగ్గురుకానిస్టేబుళ్లకు ఏడాది జైలుశిక్ష, జరి మానా విధించారు. ఐపిసి 326సెక్షన్‌కింద గణేష్‌కు ఏడాదిజైలు, పదివేలు జరిమానా, 342 సెక్షన్ల కింద నలుగురకిఏడాది జైలు, జరిమానా,మరో రెండు సెక్షన్ల కింద నలుగురికి ఏడాది జైలు, జరి మానాలు విధిస్తూ ఆయన తీర్పు వెల్లడించారు. మొత్తంగా ఎస్సైకి మూడుసంవత్సరాలు, కానిస్టేబుళ్లకురెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. జరిమానాలుకట్టనిపక్షంలో మరో నెలరోజులుజైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. బాధితుడికి రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని న్యాయ మూర్తి ఆదేశించారు.

# కొత్త కమిటీ

ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం విఎస్ దివాకర్, కాకర్ల వెంకటరామిరెడ్డి'లు నూతన కార్యవర్గం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి రాగానే అన్న మాట ప్రకారం 4వేల మంది విఆర్‌ఏ'లకు విఆర్వోలుగా పదోన్నతి కల్పించిందని, అలాగే విఆర్వోలకు సీనియర్ సహాయకులుగా పదోన్నది కల్పించిందని, దానికి మేమంతా రుణపడి ఉంటామన్నారు. తదుపరి కార్యవర్గ సభ్యులు కార్యాచరణ పత్రంలో ముఖ్య సమస్యలు పరిష్కారానికై ప్రభుత్వంతో సామరస్యంగా చర్చించి సాధించే దిశగా అందరూ ఏకతాటిపై నిలవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని విఆర్‌ఏ సభ్యులు నాయకులు, పాల్గొన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:16/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 855826
2nd Prize Rs.7000/- 72827
3rd Prize Rs.3500/-
30336 42502 58378 58993 67307 70420 70438 72754 78198 86027
4th Prize Rs.200/-
0619 1338 1378 1567 4568 4664 5256 6771 9098 9355
5th Prize Rs.100/-
0148 0377 0467 1954 2822 4228 5539 5965 7142 7827
6th Prize Rs.50/-
0050 1309 2855 4304 6161 7658 9347 0251 1334 2898 4408 6225 8140 9378 0289 1435 3110 4453 6460 8321 9388 0383 1487 3207 4454 6494 8365 9417 0403 1639 3219 5156 6537 8700 9451 0538 1746 3335 5273 6608 8726 9503 0545 1770 3364 5640 6610 8753 9652 0837 1966 3414 5758 6614 8982 9690 0908 2018 3752 5857 6809 9002 9896 0926 2021 3843 5938 6820 9023 9965 0952 2236 3963 6036 6909 9089 0993 2442 3980 6075 7013 9122 1020 2455 4101 6136 7228 9212 1049 2692 4152 6141 7295 9261 1251 2795 4276 6153 7564 9290

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 272132
2nd Prize Rs.7000/- 84752
3rd Prize Rs.3500/-
24635 35018 49579 52213 57769 68019 69726 76206 85077 91800
4th Prize Rs.200/-
0229 0801 1915 3615 4428 5255 5593 5875 7721 9768
5th Prize Rs.100/-
0279 1229 1251 2145 2293 3068 5802 7237 8192 9573
6th Prize Rs.50/-
0131 1672 2502 4481 5636 7161 9043 0151 1750 2507 4551 5653 7173 9063 0215 1756 2648 4574 5752 7753 9180 0256 1794 3009 4761 5777 7853 9356 0412 1838 3020 4789 5898 7898 9376 0515 1945 3057 4869 5924 7907 9394 0590 1981 3096 5118 5944 8052 9575 0992 2091 3116 5284 6167 8090 9743 1052 2107 3265 5286 6213 8339 9793 1115 2170 3730 5310 6233 8436 9926 1197 2203 3797 5311 6292 8467 1205 2296 3957 5312 6365 8754 1220 2403 4193 5365 6482 8951 1562 2411 4214 5383 6561 8991 1664 2429 4385 5436 6740 9040

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:16/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 195787
2nd Prize Rs.7000/- 26282
3rd Prize Rs.3500/-
09518 25899 29652 46297 53025 73039 74781 81469 88670 99828
4th Prize Rs.200/-
1114 2245 2616 2634 4580 5159 5629 5694 7580 8120
5th Prize Rs.100/-
0376 1315 1363 1837 2808 3422 4373 4938 5271 8526
6th Prize Rs.50/-
0116 1343 3017 4369 6114 8031 9308 0280 1380 3154 4600 6402 8077 9409 0345 1416 3168 4910 6518 8095 9546 0349 1577 3212 4933 6642 8296 9626 0369 1713 3628 4973 6856 8297 9687 0597 1776 3641 5030 6956 8457 9741 0717 2139 3709 5080 7139 8545 9769 0763 2141 3892 5372 7196 8623 9801 0773 2222 3960 5616 7376 8702 9808 0872 2322 4024 5715 7516 8710 9819 0931 2345 4042 5739 7684 8766 1045 2534 4088 5778 7737 8879 1052 2781 4197 5843 7788 8896 1112 2951 4208 5898 7957 9102 1149 2960 4221 5985 8017 9135

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 777978
2nd Prize Rs.7000/- 28322
3rd Prize Rs.3500/-
05435 22191 32015 32020 42896 45015 48094 53650 58561 70837
4th Prize Rs.200/-
0367 4584 5892 6785 7952 8117 8404 8488 9252 9581
5th Prize Rs.100/-
5175 5996 6058 6314 6518 7662 8524 8588 9187 9669
6th Prize Rs.50/-
0205 1599 2676 3840 5304 6974 8609 0263 1627 2701 3969 5375 7028 8633 0319 1643 2732 4044 5601 7177 8747 0327 1810 2792 4059 5609 7186 8775 0333 1869 2926 4278 5836 7381 8790 0504 2160 3071 4301 5883 7411 9002 0597 2166 3088 4417 5886 7449 9034 0686 2186 3173 4442 5957 7654 9057 1251 2299 3212 4679 6258 7824 9109 1335 2358 3345 4769 6359 7988 9115 1447 2426 3374 4772 6553 8218 1458 2435 3391 5011 6632 8427 1503 2491 3770 5187 6833 8505 1568 2539 3831 5208 6908 8572 1595 2663 3833 5216 6934 8578

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:16/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 648915
2nd Prize Rs.7000/- 32677
3rd Prize Rs.3500/-
09612 10505 29669 36357 40219 42419 63870 70944 83721 93866
4th Prize Rs.200/-
0433 1039 1273 1279 4671 4842 6037 7142 7230 8517
5th Prize Rs.100/-
0593 0735 1688 2981 3822 6559 6641 8866 9032 9298
6th Prize Rs.50/-
0223 1250 2728 4677 6464 7943 9152 0507 1270 2794 4915 6576 7959 9180 0602 1329 2840 5013 6586 8045 9190 0615 1594 2910 5061 6633 8056 9192 0619 1756 2942 5102 6734 8220 9197 0708 1844 3190 5164 6883 8328 9568 0760 1892 3420 5209 6907 8379 9651 0797 2036 3538 5522 6922 8418 9695 0803 2134 3673 5709 7005 8436 9739 0831 2140 3714 5794 7083 8549 9872 0950 2177 3742 5878 7492 8658 0990 2267 3835 6000 7567 8746 1045 2438 3921 6219 7721 8943 1178 2541 3991 6238 7733 8966 1197 2664 4529 6428 7751 9119

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 361824
2nd Prize Rs.7000/- 94515
3rd Prize Rs.3500/-
03656 05239 05467 11120 21120 57975 59795 64727 71858 87308
4th Prize Rs.200/-
1248 3343 3841 4653 6395 6420 7827 8205 8605 9112
5th Prize Rs.100/-
0927 1935 2242 2337 2963 4519 5011 5791 8479 9082
6th Prize Rs.50/-
0155 2261 3994 5541 7392 8859 9505 0507 2483 4025 5732 7459 8968 9574 0666 2534 4039 5945 7463 8982 9690 0730 2609 4296 5968 7760 9011 9854 0837 2689 4587 6069 7778 9056 9855 0978 3017 4620 6237 7862 9125 9866 1071 3038 4693 6293 7867 9126 9900 1086 3172 4762 6668 7997 9182 9922 1200 3330 4822 6705 8082 9212 9954 1287 3390 4916 6794 8112 9238 9966 1426 3644 5034 6852 8296 9330 1509 3762 5083 6885 8346 9372 1566 3926 5179 7030 8403 9376 1815 3939 5194 7206 8658 9420 2062 3979 5475 7226 8806 9446

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:16/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 252833
2nd Prize Rs.7000/- 79846
3rd Prize Rs.3500/-
06633 12383 28329 35376 46281 46445 60621 80976 88369 93097
4th Prize Rs.200/-
1979 2747 3414 4297 4308 4478 5768 7233 7627 9139
5th Prize Rs.100/-
1229 1678 3531 4517 4673 4784 4903 4921 8461 9380
6th Prize Rs.50/-
0018 1810 3999 5534 6603 7736 8814 0079 2282 4235 5551 6641 7815 8931 0179 2360 4469 5621 6717 7946 8952 0254 2368 4473 5708 6767 7976 9240 0372 2382 4726 5856 6805 8071 9398 0401 2520 4793 5895 6919 8249 9519 0454 2709 4907 6000 7023 8284 9588 0637 2842 4969 6067 7141 8355 9743 0649 2902 5094 6123 7165 8368 9863 0888 3014 5112 6255 7202 8473 9918 0922 3117 5167 6277 7217 8512 1380 3188 5378 6303 7450 8577 1520 3297 5388 6331 7539 8664 1532 3579 5434 6335 7662 8665 1646 3932 5516 6581 7693 8694

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 482778
2nd Prize Rs.7000/- 49353
3rd Prize Rs.3500/-
03595 10521 12647 14207 20158 47698 65051 78167 79229 80565
4th Prize Rs.200/-
0242 0634 2738 3260 3520 4092 4235 6881 7207 9457
5th Prize Rs.100/-
0385 1207 1551 2160 2373 3781 6648 6749 7799 7817
6th Prize Rs.50/-
0009 1447 2679 4202 6036 7784 9268 0142 1539 2770 4427 6228 7974 9276 0145 1574 2845 4474 6341 8162 9280 0497 1591 2989 4600 6361 8357 9592 0552 1743 3044 4807 6511 8416 9706 0570 1868 3535 4921 6748 8661 9730 0608 1997 3539 5033 6858 8843 9800 0681 2211 3634 5050 6907 8905 9810 0691 2412 3801 5321 6913 8987 9874 0773 2425 3807 5377 6951 9057 9904 0799 2435 3919 5510 7039 9068 0992 2485 4008 5586 7054 9124 1251 2508 4017 5604 7372 9157 1276 2534 4067 5734 7694 9187 1344 2635 4111 5790 7780 9253

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:16/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 227282
2nd Prize Rs.7000/- 76325
3rd Prize Rs.3500/-
02962 05093 06255 14172 42459 44815 48567 50301 51288 57114
4th Prize Rs.200/-
1592 1624 4170 4903 5259 5796 5967 6290 8419 9378
5th Prize Rs.100/-
1445 1876 3867 5965 6957 7669 8726 8774 9342 9563
6th Prize Rs.50/-
0313 1410 2737 3944 5773 7741 8854 0369 1424 2830 4019 5793 7840 8912 0424 1494 2860 4120 5802 7930 9020 0492 1516 2874 4164 6093 8011 9311 0507 1900 3009 4333 6105 8016 9347 0558 1995 3063 4382 6118 8023 9637 0728 2002 3158 4611 6345 8043 9650 1081 2327 3214 4656 6352 8048 9928 1109 2427 3258 4916 6425 8086 9947 1124 2527 3266 5013 6573 8113 9969 1169 2558 3449 5118 6870 8128 1247 2562 3554 5315 6965 8225 1290 2673 3615 5488 7195 8249 1339 2706 3630 5492 7276 8411 1379 2718 3861 5697 7640 8579

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 635835
2nd Prize Rs.7000/- 46290
3rd Prize Rs.3500/-
06369 16845 28913 31097 39326 44302 53697 56814 60671 68056
4th Prize Rs.200/-
2063 2338 2353 3870 4306 5892 6175 8434 9511 9857
5th Prize Rs.100/-
0036 0527 0597 1647 2345 4230 4543 7579 7704 9447
6th Prize Rs.50/-
0038 2028 3401 4887 6128 7231 9129 0101 2038 3771 4939 6155 7314 9327 0111 2409 3814 4980 6167 7351 9340 0176 2426 3861 5009 6227 7535 9450 0189 2479 4103 5167 6311 7551 9485 0216 2601 4124 5231 6498 7651 9577 0546 2609 4158 5260 6512 7772 9601 0648 2673 4324 5297 6581 8237 9622 1050 2703 4462 5612 6635 8284 9725 1128 2719 4510 5656 6651 8335 9952 1414 2750 4609 5773 6688 8474 1508 3068 4623 5929 6697 8578 1518 3109 4645 6010 6796 8883 1667 3209 4650 6076 7146 8922 1965 3353 4876 6113 7201 8953

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:16/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 598737
2nd Prize Rs.7000/- 65903
3rd Prize Rs.3500/-
19555 21295 32643 43345 43723 54333 65592 76635 87525 87984
4th Prize Rs.200/-
1289 1549 2931 4722 4769 4808 5441 5917 9247 9742
5th Prize Rs.100/-
0036 1063 1884 2421 3006 6201 6336 8247 9266 9440
6th Prize Rs.50/-
0086 1404 2849 4367 5855 7177 8426 0277 1487 3003 4487 6003 7240 8459 0406 1548 3023 4589 6058 7349 8510 0554 1577 3038 4626 6108 7403 8747 0652 1651 3175 5010 6346 7497 9402 0739 1735 3739 5052 6381 7544 9578 0872 1801 3740 5077 6444 7756 9622 0933 1952 3897 5395 6720 7768 9708 0966 1980 3924 5428 6723 7866 9731 1010 2149 3970 5455 6740 7890 9814 1022 2206 4087 5456 6758 7968 1030 2275 4107 5468 6810 7985 1043 2807 4116 5534 6857 8186 1047 2812 4223 5628 6944 8347 1301 2843 4346 5692 7051 8412

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 742680
2nd Prize Rs.7000/- 75334
3rd Prize Rs.3500/-
18515 29111 29850 31343 42132 53399 64315 75610 86446 97584
4th Prize Rs.200/-
0675 0916 0956 1214 4735 4977 6127 8086 8178 8870
5th Prize Rs.100/-
0006 1048 3280 4954 5653 7468 8375 8741 8825 9695
6th Prize Rs.50/-
0040 1692 3177 4987 6407 7456 8684 0086 1878 3428 5086 6426 7497 8923 0140 1905 3525 5350 6512 7501 9050 0344 2124 3689 5389 6550 7574 9147 0400 2167 3710 5459 6605 7739 9222 0471 2219 3775 5478 6671 7842 9291 1032 2513 3940 5518 6674 7887 9328 1292 2549 3987 5625 6725 8138 9401 1421 2759 4418 5797 6746 8166 9682 1447 2804 4533 6015 6804 8267 9986 1517 3015 4586 6038 6875 8308 1522 3126 4624 6049 6906 8430 1580 3127 4646 6088 7203 8472 1618 3150 4773 6166 7215 8481 1656 3165 4928 6297 7216 8577

# బిజెపికి కన్నా గుడ్‌బై

ఇలు చేసారు.ఆయన జనసేన నేతలను సమన్వయం చేసుకోవడంలో విఫలమయ్యారనే అభియోగాలు చేసారు.అయితే గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న కన్నా లక్ష్మీనారాయణ నేరుగా తెలుగుదేశం పార్టీ ఎజెంటుగా వ్యవహరించారనే అనుమానాలు వచ్చాయి.ఆయన టీడీపీ లీడరు రాసిన స్క్రీప్ చదివేవారనే అభియోగాలు వచ్చాయి.పార్టీలో సాధారణ క్యాడరు నుంచి సుదీర్ఘ కాలం నుంచి పార్టీని నమ్ముకున్న వారు ఇదే ఆరోపణ చేసిన క్రమంలో సోము వీర్రాజును అధ్యక్షుడిగా నియమించారు.నిజానికి కన్నాను అధ్యక్షునిగా నియమించే సందర్భంలో ఆ పార్టీలోకి సోమును అధిషా ్టనం నియమిస్తుందని భావించారు.అది జరుగలేదు,తన ఆశించిన పదవికి భిన్నమైన పదవి వచ్చినా అందులోనే ఉంటూ సోము రాష్ట్ర అధ్యక్షుడిగా అధిష్టానాన్ని ఒప్పించి ఎంపికయ్యారు.అప్పటి నుంచి పార్టీలో సోము వర్సెస్ కన్నా వర్గపోరు అంతర్గాతంగా సాగింది.ఒక దశలో ఆయన పార్టీలో వ్యవహరిస్తున్న తీరు గమనించి జనసేన మధ్యవర్తిత్వం చేయడానికి ప్రయత్నించింది.ఆ సమయంలో కన్న ఘాటుగానే స్పందించారు.ఈ క్రమంలో కన్నా బిజెపి ఏపీ విభాగంపై అసహనం వ్యక్తం చేస్తూ పార్టీకి రాజీనామా చేసారు. ప్రస్తుతం ఆయన సైకిల్ ఎక్కేతుందుకు సన్నద్ధమవుతున్నారు.10రోజుల కిందటనే ఆయన ఆ దశలో హైదారాబాద్‌లో టిడిపి అధినేతలతో చర్చలు జరిపినట్లు సమాచారం.ఈ నెల 22,24తేదిలో ఎదొక రోజు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరే అవకాశం ఉంది.ఈ పరిణామాల నడుమ కన్నా మీడియాతో మాట్లాడుతూ2014లో నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడిని అయి బిజెపిలో చేరానన్నారు.పార్టీకి 2019లో అభ్యర్థులను తానే ఎంపిక చేసానన్నారు. తాను కేవలం సోము వైఖరికి విసిగిపోయానని,ఆయన నాయకత్వంలో పార్టీ ముందుకు నడవదన్నారు.ఆయన కక్షసాధింపులు కారణంగానే పార్టీ నుంచి బయటకు వచ్చానన్నారు.ఇదీలా ఉంటే సోముపై కన్నా విమర్శలను ఎంపీ జీవీఎల్ నరసింహరావు తీవ్ర ఖండించారు. ఆడలేక మద్దల దర్వు అన్నట్లు కన్నా వ్యవహార సరళీ ఉందన్నారు.సోము అధిష్టానం ఏదీ చెబితే అది చేసారన్నారు.

# కెజిహెచ్‌లో ఇంత దారుణమా?

కుమడ గిరిజన తండాకు చెందిన దంపదులకు ఇటీవల బిడ్డ జన్మించాడు. ఆరోగ్యం బాగోలేకపోవడంతో తల్లిదండ్రులు విశాఖలోని కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి పిడియాట్రిక్ వార్డులో చేర్చిన బాలుడిని అక్కడ వైద్యులు సిబ్బంది నిర్లక్ష్యధోరిణితో వ్యవహారించడంతో బిడ్డ మరణించినట్టు బాధితులు చెబుతున్నారు. విశాఖకు సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిజన ప్రాంతం నుంచి కెజిహెచ్‌కు తీసుకొచ్చిన బిడ్డ ఆరోగ్య రక్షణపై వైద్యులు చూపించిన నిర్లక్ష్యమే బిడ్డ మరణానికి కారణమంటూ బాధితులు కెజిహెచ్ యాజమాన్యంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యంమాటెలా ఉన్నా బిడ్డ ఆసుపత్రిలో తనువు చాలించాడు. వాస్తవానికి గత తెలుగుదేశం ప్రభుత్వం వంద కిలోమీటర్ల దూరం వరకు మరణించిన మృతదేహాన్ని తరలించేందుకు మహాప్రస్థావం అనే అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. కాని వాటి నిర్వహాణపై అనేక ఆరోపణలు ఉండటంతో వాటిపై బాధితులు వెళ్లలేక అంబులెన్స్‌లు మూలకు చేరాయి. దీంతో కెజిహెచ్ మార్చురీ, భవనగర్, క్యాజువాలిటీ తదితర వార్డులను ఆసరాగా చేసుకుంటూ ఆంబులెన్స్ యజమానులు, డ్రైవర్లు అజమాయిషీ చేస్తున్నారు. వీరు కోరినంత డబ్బులిస్తేనే శవాన్ని కదిలిస్లుంటారు. వీరికి నాలుగో శ్రేణి ఉద్యోగులు అత్యంత సన్నిహితంగా వ్యవహారిస్తున్నారు. దీంతో మరణించిన వారి బంధువులు ఆంబులెన్స్ సిబ్బంది కోరినంత ఇవ్వకపోతే కెజిహెచ్ సిబ్బంది కూడా బాదితులకు సహాకరించడం లేదు. ఈ కోవలోనే గురువారం ఆసుపత్రిలో మరణించిన బిడ్డను తరలించడానికి అంబులెన్స్ సిబ్బంది సుమారు రూ. 25 వేల వరకు అడిగినట్టు తెలుస్తుంది. అంత సొమ్ము తాము ఇచ్చుకోలేమని... ఎంతగా బతిమిలాడినా ఆంబులెన్స్ సిబ్బంది కనికరించకపోవడంతో దిక్కులేని మృతుని పేరెంట్స్ టూవీలర్‌పై బాబును వేసుకుని పాడేరు వరకు కన్నీరు మున్నీరవుతూ పయనమయ్యారు. పాడేరు చేరేసరికి విషయం అక్కడి ఆసుపత్రికి తెలియడంతో అక్కడి నుంచి ఆంబులెన్స్‌ను కుమడ వరకు అందుబాటులో ఉంచారు. ఇదండి ఘనత వహించిన మన కెజిహెచ్ నిర్వాకం.

వేలకు వేలు వేతనాలు పొందుతూ పర్యవేక్షణ లేని అదికారులు రాజ్యమేలుతున్నారు. రోగులకు ఎల్లవేళల అందుబాటులో ఉండేందుకు సూపరంటెండెంట్‌తో పాటు ఇద్దరు ఆర్‌ఎంఒలు ఉన్నారు. సాధారణంగా ఈ తరహా వ్యవహారాలన్నీ ఆర్‌ఎంఒ పర్యవేక్షిస్తుంటారు. ఆర్‌ఎంఒలు వారి విదులు సక్రమంగా నిర్వహిస్తే ఈ తరహా సంఘటనలు జరిగవు. కాని నాలుగో తరగతి సిబ్బంది డ్యూటీలు వేయడం, వారిపై పర్యవేక్షణ మినహా ఆర్‌ఎంఒలు రోగులకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. ఆర్‌ఎంఒలకు ఎవరైనా పిర్యాదు చేయాలంటే అసలు సీట్లలో కనిపించరు. ఎవరైనా పిర్యాదు చేయాలంటే ఆర్‌ఎంల నెంబర్లు అందుబాటులో ఉండవు. ఎవరికైనా అడిగినా వారు వైద్యుల నెంబర్లు ఇవ్వరు. ఇలా విసుగుచెందుతున్న బాధితులు ఫిర్యాదులు చేయకుండానే వెళ్లిపోతున్నారు. కెజిహెచ్‌కు ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా విధుల్లో చేరిన డాక్టర్ అశోక్‌కుమార్ పర్యవేక్షణా బాధ్యతలు పూర్తిస్థాయిలో నిర్వహించలేకున్నట్టు సిబ్బంది చెబుతున్నారు. రోగులకు అంబులెన్స్‌లను కూడా అందుబాటులో ఉంచలేని యజమాన్యం రోగులకు మంచి వైద్యం ఎలా అందిస్తుందన్న ఆరోపణలు లేకపోలేదు. బిడ్డ ఆనారోగంతో ఆసుపత్రిలో చేరితే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహారించిన వైద్యులపై ఎలాంటి చర్యలు ఉండవు, నిర్లక్ష్య వైఖరితో ఉన్న నర్సులది తప్పుకాదు. ఇలా ఎవరికి వారు తప్పించుకుంటే రోగులు ఆసుపత్రిలో ఎలా బతికి బట్టకడతారో కలెక్టర్‌కే తెలియాలి. ఇలాగేనా జిల్లా పరిపాలన సాగించేది ... కలెక్టర్ నిత్యం స్థలాల పరిశీలన, ఆక్రమణలు పెద్దలకు అందివ్వడం వంటి కార్యక్రమాలు మినహా వైద్య ఆరోగ్యంపై ఎలాంటి శ్రద్ధ కనబర్చడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కెజిహెచ్‌ను ప్రక్షాళన చేయకపోతే బాదితులు రోడెక్కె పరిస్థితి వచ్చే అవకాశాలు లేకపోలేదు.

## వారం - వర్జ్యం

**17-2-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కారి ధనిష్ఠ

ద్వాదశి రా.08-32; పూర్వాషాఢ సా.05-41

వర్జ్యం రా.01-08 ల 02-37

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు మంజూరు. ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** కుటుంబంలో స్వల్ప మనర్ధలకు అవకాశం. చర్చలు విఫలం.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఉద్యోగులకు స్థాన చలనం.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు పూర్తి చేస్తారు. నూతన వాహన యోగం.

**కన్య:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**తుల:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆకస్మిక ధన లాభం.

**మకరం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం కుదుటపడుతుంది.

**కుంభం:** చిరు వ్యాపారులకు లాభం. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శివదీక్షకు పెరుగుతున్న ఆదరణ

## వేలాది మంది మాలధారణ

## ఎంఎల్ఎచే వినూత్న ప్రయోగం



కొట మండపం వద్ద శివమాల ధరించిన భక్తులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి ప్రాంతంలోని రాజకీయ ద్వితీయశ్రేణి నాయకుల్లో భక్తి భావం అలవాటు చేయటానికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విన్నూత్న ప్రయోగం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన 'శివమాల' ధరించారు. తాను ముందు ఆచరించి తరువాత ఎదుటి వారికి సూచించాలనే సిద్ధాం తంతో శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ధార్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వేలాది మందిచే 'శివమాల'ను ధరింపజేసారు. భక్తి భావాన్ని ఉట్టిపడేటట్లు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత రెండు సంవత్సరాలుగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి 'శివమాల దీక్షను' ధరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనతో పాటు ఈ ఏడాది తమపార్టీకి చెందిన అనుయాయులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, యువ కులు కూడా మాల ధరించాలని పిలుపు నిచ్చారు. గురువారం ఉదయం సూర్యో దయానికి ముందే శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి తన తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డితో కలసి శ్రీకాళహస్తీశ్వరాలయానికి చేరుకున్నారు. అక్కడ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ వికె సాగర్‌బాబులు ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. ఆయన మందీ మార్బలంతో భక్తిశ్రద్దలతో కాషాయం బట్టలు ధరించి దక్షిణ గోపురం గుండా ఆలయంలోనికి ప్రవేశించారు. ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన రెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శంఖం ఊదుతూ దమరుకం వాయిస్తూ ఆలయంలో ప్రవేశించారు. ఆలయంలోనిఅలంకార మండపంలో వారి స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను దర్శించు కొని మాలను ధరించారు. ఐదు రోజుల పాటు భక్తిభావంతో స్వామి అమ్మవార్ల తీరునాళ్లకు వచ్చే భక్తులను ఆదరించాలని సేవలందించాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచిం చారు. ఆయన పిలుపుతో ఆలయానికి చెందిన పలువురు ఉద్యోగులు కూడా మాలధరించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి కొంత సేపు నాలుగుకాళ్ల మండపం వద్ద ధార్మికతను గురించి వివరించారు. ధార్మికత మనిషిలో శాంతిని నింపుతుందని సహానాన్ని ప్రసాదిస్తుందని, మానసిక ప్రశాంతను కల్గిస్తుందని వివరించారు. ప్రతి రోజూ ఉదయాన్నే చన్నిటి స్నానమాచరించి మన ఇష్టదైవమైన శివయ్యను దర్శించి ప్రార్థిస్తే మన కొర్కెలను తీర్చుతారని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి తన అనుచరులకు బోధ చేసారు.

**ఆదరణ పెరుగుతున్న శివమాల దీక్ష:**

దక్షిణ కైలాసంగా, పంచభూత లింగాల్లో వాయులిం గేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం ఈదివ్యక్షేత్రంలో రెండేళ్లుగా శివమాల ధరిస్తున్న భక్తుల సంఖ్య పెరుగుతుంది. గత కొంత కాలంగా అయ్యప్పమాలను ధరించే భక్తులు అదే తరహాలో 'శివదీక్ష'ను కూడా ఆచరి స్తున్నారు. శక్తిమాలను కూడా ధరించి జాతర సంద ర్భంగా తమ ధార్మికతను చాటుతున్నారు. అలాగే కొందరు శివమాలను ధరించి శ్రీశైలం వెళ్లేవారు. గత ఏడాది మూడు రోజుల పాటు మాల ధరించి మార్గదర్శకమైన శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి ఈ ఏడాది ఐదు రోజులు చేసారు. ఇలాగే మండలం అర్థమండలం మాల ధరింప జేయుటకు తన అనుచరులను మానసికంగా సిద్ధం చేస్తున్నారు.



హంస, యాళీ వాహనాలపై స్వామి అమ్మవార్లు

# హంస, యాళీ వాహనాలపై స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీ శ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం స్వామి అమ్మవార్లు హంస,యాళీవాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో ఏర్పాట్లలో ఆలయాధి కారులు సిబ్బంది నిమగ్నమై ఏర్పాట్లను చురుగ్గా చేస్తున్నారు. శుక్రవారం పలు ప్రారంభోత్సవాలకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులు, సిబ్బం దిని పరుగులు తీయిస్తున్నారు. అయితే కార్యాల యంలో శాఖలమధ్య సమన్వయం కుదరటం లేదు. ఎవరు ఏ పని చేస్తున్నారో అంతా అయోమయంగా మారింది. గురువారం ఉదయం స్వామి అమ్మ వార్లను అలంకార మండపంలో చక్కగా అలంకరిం చారు. రాజేష్,సూరి గురుకుల్స్ స్వామి అమ్మ వార్లతో పాటు పంచమూర్తులను చక్కగా ముస్తాబు చేయగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఒ వికె సాగర్‌బాబులు హారతులిచ్చి గ్రామోత్సవా నికి తరలించారు. వివిధ వాయుద్య బృందాలతో భక్తుల్ని గగుర్పాటు కల్పిస్తూ ఉత్సవాన్ని శివయ్య గోపురం, రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు చేర్చారు. స్వామి వారిని బంగారు హంస వాహనంపై, అమ్మవారిని బంగారు యాళీ వాహనంపై ప్రతిష్టించారు. ఆలయ ఇఒ వికె సాగర్ బాబు హారతులిచ్చి ఊరుగింపును ప్రారంభించారు. స్వామి అమ్మవార్ల ముందు వినాయకుడు, వల్లిదేవ సేన సమేత సుబ్రమణ్యం స్వామి, కన్నప్ప వెళుతుండగా కోలాటాల బృందాలు కోలాటాలతో భక్తులను ఆకర్షించారు.

ఓ వైపు తప్పెట్ల మోత, మరోవైపు బ్యాంకు మేళాలు, ఇంకొక వైపు సంప్ర దాయ సన్నాయి, డోలు, ఇంకో వైపు శాక్స్,బ్యాంకు మేళాలతో ఊరేగింపు దద్దరిల్లింది. ఉత్సవాలను ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్‌లు పర్యవేక్షించారు. ఊరేగింపు సందర్భంగా పట్టణ సిఐ అంజూ యాదవ్ సూచనలతో ట్రాఫిక్ ఎఎస్ఐ రియాజ్‌బాషా, బాలాజి,వెంకటరెడ్డిలు ఎలాంటి ఇబ్బంది లేకుండా వాహనాలను దారి మళ్ళించారు. గ్రామోత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల గుండా సాగింది.

# ఎస్తేర్‌రాణి హత్యపై నేషనల్ ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు

**మంగళగిరి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** తాడేపల్లి దివ్యాంగురాలు ఎస్తేర్ రాణి హత్యపై నేషనల్ ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు చేసినట్లు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ...తాడేపల్లి సిఎం నివాసం,డిజిపి ఆఫీసులు ఉన్నప్పటికీ మహిళ లకు రక్షణ కరువైందన్నారు.డ్రగ్‌తో ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లుతునా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.పోలీసుల ఉదాసీన వైఖరితో తాడేపల్లిలో గతంలో అనేక దారుణమైన సంఘటనలు జరిగాయని అన్నారు.ఫిబ్రవరి 12న నిందితుడు దివ్యాంగురాలు ఎస్తేరు రాణిని చిత్రహింసలకు గురిచేశాడని, బాధితురాలి తల్లి నిందితుడి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. దివ్యాంగురాలిపై రాజు దాడిచేసి తలపై కత్తితో నరికాడని,హాస్పటల్‌కు తీసుకెళ్లే క్రమంలో దివ్యాంగురాలు మృతి చెందిందని ఆవేదన వ్యక్తంచేశారు.నిందితుడు రాజు నేరచరిత్ర ఉన్నవాడు, పోలీసుల ఉదాసీన వైఖరే దివ్యాంగురాలి హత్యకు కారణమన్నారు.నిందితుడు రాజు డ్రగ్స్‌కు బానిసైనట్లు తెలుస్తుందని,డ్రగ్స్ దందాపై అనేకమార్లు ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.దివ్యాంగురాలిని అత్యంత దారుణంగా హతమార్చిన రాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.



గాలేరు-నగరి సుజల స్రవంతి శిలాఫలకం వద్ద నినాదాలు చేస్తున్న రామకృష్ణ,తదితరులు

# రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం!

### మీ ప్రభుత్వంలో ఒక్క ప్రాజెక్టయినా కట్టారా?

### సిఎం జగన్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సూటి ప్రశ్న

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ నిర్వీర్యం అవుతున్నాయని,పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సుదీర్ఘ పోరాటం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ బృదం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా నాలుగవ రోజు తిరుపతికి చేరుకున్నారు.స్థానిక బైరాగిపట్టెడ నుండి కరకంబాడి తారకరామనగర్ వరకు పార్టీ కార్య కర్తలు భారీస్కూటర్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తారకరామనగర్ వద్దనున్న గాలేరు-నగరి సుజల స్రవంతి శిలాఫలకాన్ని పరిశీలించారు. అనంతరం మల్లెమడుగు బాలాజి రిజర్వాయర్‌ను సందర్శించారు.తెలుగు గంగ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి,ప్రాజెక్టు పనుల గురించి ఆరా తీశారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ గత నాలుగేళ్ల మీ వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? ఒక్క కాలువైనా నిర్మిం చారా అని సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు, పంట కాలువలకు రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈనెల 13 నుండి 22 తేదీ వరకు రాష్ట్రం లోని ప్రాజెక్టులన్నీ పరిశీలించి,తరువాత ఒక నివేదిక రూపొందిస్తామన్నారు. త్వరలో విజయ వాడలో ఇరిగేషన్ ఇంజనీర్లు, మేథావులు, వివిధ రాజకీయ పార్టీల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను దెబ్బతీసేవిధంగా కర్ణాటక ఎన్నికలలో లబ్ధి పొందేందుకు ఆ రాష్ట్రంలోని ఎగువ భద్రకు కేంద్రం నిధులు కేటాయించిందని, దీనిపై సిఎం జగన్ నోరు మెదపడం లేదని, ఎంపిలు సైతం నిద్రపోతున్నారని దుయ్యబట్టారు.

# ఎపిలో విద్యా ప్రమాణాలు భేష్..

## పలు పాఠశాలలను సందర్శించిన న్యూఢిల్లీ బృంద సభ్యులు



కొత్తపేటలోని బాలికల పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న న్యూఢిల్లీ బృందం ఎస్‌సిఈఆర్‌టి సభ్యులు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో విద్యాప్రమాణాలు ఎంతో మెరుగ్గా ఉన్నాయని న్యూడిల్లీ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మరియు డిల్లీ ప్రభుత్వ ఎస్‌సిఈఆర్‌టి జతీయ మెంటర్ టీచర్స్ మరియు సభ్యులు ఈనెల 12 నుంచి 18 వరకు ఏపిలో పర్యటించి పలు పాఠ శాలల్లో విద్యాప్రమాణాలపై ఆరాతీశారు. కార్యక్రమానికి నోడల్ అధికారిగా తొండమనాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ వ్యవహరించగా, పిఠాపురం డైట్ అసిస్టెంట్ ప్రొసెసర్ మృదుల భరద్వాజ్ కోఆర్డినేటర్ మరియు అసిస్టెంట్ ప్రొపెసర్ మరియు నోడర్ అధికారి, అంతర్జాతీయ, జాతీయ ఎక్స్‌పోజర్ విజట్ ఎస్‌సిఈఆర్‌టి అసిస్టెంట్ ప్రొపెసర్ ప్రీతిలతో పాటు మరో 28మంది బృంద సభ్యులు విచ్చేశారు. వీరికి ఎంఈవో భువనేశ్వరి సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా డైట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మృదుల భరద్వాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాప్రమాణాలు ఎంతో మెరుగ్గా ఉన్నా యని సంతృప్తిని వ్యక్తం చేశారు. తరగతి గదుల్లోని విద్యార్థులతో మాట్లాడారు. ఏపి పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న వివిధ పథకాలైన అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక తదితర అంశాలు నోడల్ అధికారి వివరించారని దీంతో సంతృప్తివ్యక్తం చేశారమన్నారు. ఇటీవలే కొత్తగా 8వ తరగతి విద్యార్థులకు బైజూస్‌తో ఒప్పందం కుదుర్చుకుని ట్యాబ్‌లు రూ.36వేలు విలువచేసే ట్యాబ్‌లు పంపిణీచేసి అందులో 8,9 తరగతులకు చెందిన పాఠ్యాంశాలు మాత్రమే ఉండడం గమనార్హం అన్నారు. తాము విజయవాడలో రెండు రోజులు, తిరుపతి, రేణిగుంట పాఠశాలలను సందర్శించిన అనంతరం శ్రీకాళహస్తిలోని కొత్తపేటలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను సందర్శించడం ఎంతో అభినందనీయంగా ఉందన్నారు. ఇక్కడి విద్యావిధానాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని తమ రాష్ట్రంలో కూడా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. రుషివ్యాలీ పాఠశాలలను సందర్శించిన అనం తరం తాము ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నట్లు తెలిపారు. నోడల్, మరియు లైజనింగ్ అధికారి సురేష్ మాట్లాడుతూ గత ఏడాది ఏపిలో పలు జిల్లాల నుంచి ఉపాధ్యాయుల బృందం ఢిల్లీకి వెళ్లి అక్కడి పాఠశాలల్లో విద్యార్థుల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించామని ప్రస్తుతం ఏపిలో అమలు చేస్తున్న విద్యాప్రమా ణాలను తెలుసుకునేందుకు ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం పర్యటిస్తోందన్నారు. అనంతరం తెలుగుసంస్కృతి, సంప్రదాయాలు ఎంతో బాగున్నాయని విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలకు వారిని అభినందించారు.

**విద్యార్థినులతో మాటా మంతి**

న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఎస్‌సిఈఆర్‌టి బృందం పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుతున్నారు. ఇక్కడి విద్యాప్రమాణాలు, ప్రభుత్వం పంపిణీచేసిన ట్యాబ్‌లు ఎవరెవరు ఎంతమేరకు వాడుతున్నారో తెలుసుకున్నారు. ట్యాబ్‌లో ఉన్న 8,9 తరగతులకు చెందిన పాఠ్యాంశాలు ఎంతోచక్కగా ఉన్నా యని వాటిని సరిగ్గా అర్థం చేసుకుని చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుం దన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు పౌష్టికాహారం ఎంతో అవసరమని దీనితోనే విద్యార్థినులు ఆరోగ్యంగాఉంటారన్నారు. ప్రతి రోజు కొత్తకొత్త కూరలతో విద్యార్థి నులకు భోజనం అందించడం సంతోషకరంగా ఉందన్నారు. అంతే కాకుండా విద్యార్థినులకు ప్యూరిఫయర్ వాటర్‌ను ఏర్పాటును పరిశీలించారు. ప్రతి ఒక్కరు ప్రత్యామ్నాయ బోధనల గురించి బహిర్గతం మరియు జ్ఞానాన్ని పెంచడం, జీవితనైపుణ్యాలు, నాన్‌అకడమిక్ నైపుణ్యాలుపై ప్రాముఖ్యత అవగాహన పెంచు కోవడం, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి మరియు విజయానికి సృజనాత్మక పరిష్కారం, 21వ శతాబ్దపు నైపుణ్యాల అభివృద్ధి ఉపాధ్యాయులు ప్రేరణ మరియు ఉత్సాహాన్ని మెరుగుపరచడం వంటి అంశాలను పరిశీలించారు. వారితోపాటు ఎంఈవో భువనేశ్వరి, బుచ్చినాయుడుకండ్రిగ ఎంఈవో రవీంద్ర నాథ్, హెచ్ఎం చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీస్ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి



**సచివాలయం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాల్లో గ్రామ, వార్డు సచివాలయాలు సహా వివిధ విభా గాల్లో ఖాళీలను ప్రస్తుతం ఉన్న సిబ్బంది రేషనలై జేషన్ లేదా పదోన్నతులు కల్పించుట లేదా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడం ద్వారా త్వరిత గతిన భర్తీ చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయాలం ఐదవ బ్లాకులో కలెక్టర్ల సమా వేశంలో సీఎస్ అధ్యక్షతన కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరచడం, డెలిగేషన్ ఆఫ్ పవర్స్, ఎపిపిఎస్సీ ద్వారా గ్రూప్ 1,2 పోస్టుల ఖాళీల భర్తీ, ఇ-ఆఫీసు ద్వారా ఇ-రిసీప్ట్స్, ఇ-డిస్పాచ్ ఆపరేషనలైజేషన్, ఎసిబి, విజిలెన్స్ కేసుల పరిష్కారం, కలెక్టర్ల వీడియో సమావేశాల్లో వచ్చిన అంశాలపై ఫాలోఅప్ చర్యలు, అసెంబ్లీకి సంబం ధించి సత్వర సమాచారం అందించడం తదితర అంశాలపై కార్యదర్శులతో సమీక్షించారు. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఎసీబీ, విజిలెన్సు కేసులను నిరంతరం మానిటర్ చేస్తూ ఆయా కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల్లో నమోదు అవుతున్న కోర్టు కేసుల్లో జాప్యం లేకుండా సకాలంలో చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశిం చారు. దీనిపై త్వరలో జిపీలు, కార్యదర్శులతో ఒక వర్కు షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో నిర్వహించిన ఉద్యోగ సంఘాల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాల్లో ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన డిమాండ్లలో ఆర్థికేతర అంశాలకు సంబంధించిన డిమాండ్లను త్వరితగతిన పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశానికి తొలుత సర్వీసెస్ శాఖ కార్యదర్శి పోలీ భాస్కర్ స్వాగతం పలుకగా సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, సాయిప్రసాద్, రాజశేఖర్, అజయ్‌జైన్, రజత్ భార్గత తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా స్వర్ణరథోత్సవం

**చంద్రగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో గురువారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు స్వామివారి రథరంగడోలోత్సవం కన్నుల పండు వగా సాగింది. ఆలయ కంకణ భట్టార్ బాలాజీ రంగాచార్యులు వాహన విశిష్టతను వివరిస్తూ శ్రీని వాసుడు, శ్రీదేవి (లక్ష్మీదేవి) బంగారు కాగా ఆమెను భరించే స్వామికి బంగారు రథంలో ఊరేగడం ఎంతో ఆనందం. బంగారం శరీరాన్ని తాకుతుంటే శరీరంలో రక్తప్రసరణ సవ్యంగా సాగుతుంది. ఈ స్వర్ణరథంపై ఊరేగడం స్వామి వారికి ఇష్టం. స్వామి వారి మహోన్నతినీ, సార్వభౌమత్వాన్ని, శ్రీసతిత్వాన్నీ, భూదేవీనాథత్వాన్నీ సూచిస్తుంది. ఈ స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంద్వారా లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలు, భూదేవి కరుణతో సమస్త ధాన్యాలు, శ్రీవారికృపతో సర్వశుభాలు, సుఖాలు చేకూరతాయని అన్నారు.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### ఎమ్మెల్యే వసంత వెంకటప్రసాద్



**తిరుమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి ఆశీ స్సులతో రాష్ట్రప్రజలు సంతోషంగాఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలసి గురువారం ఉదయం ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఇష్టదైవమ్ శ్రీవేంకటే శ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పిం చారు. రంగనాయకుల మండపంలో వేదపండి తులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనతో బాటు ప్రవాసాంధ్రులు లకిరెడ్డి హనిమిరెడ్డి, జయ ప్రకాష్‌రెడ్డి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# తిరుపతి సీటుపై జనసేన ఆసక్తి!




**తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జనసేన పార్టీ తిరుపతి స్థానం నుంచి పోటీచేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు ఘంటాపథంగా చెబుతున్నారు. ఆ పార్టీ అధి నేత, సినీనటుడు పవన్‌కల్యాణ్ కూడా ఆ దిశగా టిడిపితో పొత్తు తప్పనిసరిగా ఉంటుందని జనసేన నేతలు తిరుపతిలో చెబుతున్నారు. దీంతో తిరుపతిలో పోటీచేసేదెవరనే అనుమానం అటు టిడిపివర్గాల్లోనూ సంచలనంగా మారింది. రాష్ట్రం విడిపోయిన తరువాత తొలిసారిగా 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనుంచి టిడిపిలోకి చేరిన ఎం.వెంకటరమణ తిరుపతి నుంచి టిడిపి టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచారు. కొంతకాలంలోనే అనారోగ్యంతో ఆయన డిసెంబర్‌లో హఠాత్తుగా మరణించడంతో 2015లో సానుభూతి పరంగా ఆయన కుటుంబంనుంచే సతీమణి ఎం.సుగుణమ్మ పోటీచేసి టిడిపి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ నాలుగేళ్లలో అధికారపార్టీ కావడంతో తిరుపతి అభివృద్ధికి తిరుగు లేని నాయకురాలుగా మారారు. పార్టీ నేతలు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వచ్చారు. 2019 ఎన్నికల్లో తిరుపతిలో టిడిపి తరపున మళ్లీ సుగుణమ్మ పోటీచేశారు. వైఎస్సార్సీ అభ్యర్థి భూమన కరుణాకర్‌రెడ్డి పోటీ చేయడంతో స్వల్ప మెజార్టీతో సుగుణమ్మ (708 ఓట్లుతేడాతో) ఓడిపోయారు. గత నాలుగేళ్లుగా తిరుపతిలో టిడిపి శ్రేణులతో కలసి పనిచేస్తూ, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలతో కలసి పోరాటం చేస్తున్నారు. అయితే తిరుపతి

### టిడిపితో పొత్తులేకుంటే పోటీ పరిస్థితి ఏంటో!?

స్థానాన్ని చేజేతులా కోల్పోయిన టిడిపి నేతలు క్షేత్రస్థాయిలో కలసి గట్టిగా పనిచేయకుండా ఆధిపత్యపోరుతో పరస్పరం అధినేత చంద్రబాబుకు ఫిర్యాదు చేసుకుంటున్నారనేది టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఎన్నికలకు మరో 14నెలలు ఉండటంతో ప్రస్తుతం యువనేత, జాతీయ కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్ర ఐదురోజుల్లో తిరుపతికి రానుంది. ఇక్కడ నాయకుల్లో ఐక్యత లేదని, కలసి పనిచయడంలేదనే అపవాదు చంద్రబాబు వద్దకు పార్టీ పరిశీలకులు తీసుకెళ్లారు. ఇదే సమయంలో చంద్రబాబు కూడా తిరుపతి సీటుపై ప్రత్యేక దృష్టి సారించి ఈ సారి ఖచ్చితంగా గెలవాలనే సంకేతాలు కూడా పార్టీ శ్రేణులకు ఇచ్చారు.

తిరుపతిలో తొలినుంచి టిడిపికి నమ్మకమైన ఓటు బ్యాంకు ఉంది. అంతేగాక బలిజ సామాజికవర్గానికి చెందిన ఓటర్లు అధికంగావుండటంతో రెడ్డి వర్గీయుల ఓట్లను టిడిపికి అనుకూలంగా మలచుకుంటే గెలుపు సునాయసమనేది పార్టీ నేతల సమాచారం. అయితే రాష్ట్రంలో రాజకీయంగా ప్రస్తుతం టిడిపి, జనసేన పొత్తు ఉంటుందని కూడా చర్చజరుగుతోంది. ఈ నేపథ్యంలో తిరుపతిలో పవన్‌కల్యాణ్ పోటీచేస్తారనేది జనసేన పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే టిడిపి నేతలు కూడా తమ అభ్యర్థి రానున్న ఎన్నికల్లో పోటీచేస్తారని,టిడిపిజెండా తిరుపతిలో ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే తిరుపతిలో ప్రస్తుత పరిస్థితుల్లో జనసేన టిడిపితో పొత్తుకుదుర్చుకుంటే తప్ప ఇక్కడ గెలుపు సునాయాసం కాదనేది కూడా రాజకీయంగా విశ్లేషకులు చెబుతున్నారు. తిరుపతి టిక్కెట్‌పై జనసేన నేతలు ఒకరిద్దరు గట్టిగానే వాదనలు వినిపిస్తుండటంతో పొత్తులపై క్లారిటీ రానిదే చేసేదేమీలేదని టిడిపి శ్రేణులు కూడా పెదవి విరుస్తున్నాయి.ఇదిలా ఉండగా గతంలో ప్రజారాజ్యంపార్టీ స్థాపించిన తొలి రోజుల్లో సినీనటుడు, ఆ పార్టీ అధినేత చిరంజీవి 2009లో తిరుపతినుంచి పోటీ చేసి గెలిచారు. గెలిచిన తరువాత తిరుపతిపై ఆదరణ చూపక పోవడం, పార్టీని కాంగ్రెస్‌లో విలీనంతో 2012లో మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మళ్ళీ కాంగ్రెస్ నుంచి భూమన కరుణాకర్‌రెడ్డి పోటీచేసి గెలిచారు. అప్పటికే చిరంజీవి తిరుపతి ఎమ్మెల్యేగా ప్రజాదరణ చూరగొనలేకపోయారనే విమర్శలు వెల్లువెత్తాయి.

# శ్రీవారి సేవాభాగ్యం అదృష్టం

### టిటిడి ఎక్స్అఫిషియోసభ్యుడు హరిజవహర్‌లాల్

**తిరుమల, ఫిబ్రవరి 16ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి సేవకుడిగా భక్తులకు సేవచేసేభాగ్యం కల గడం అదృష్టంగా భావిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ దేవాదాయశాఖ ప్రిన్సిపల్‌కార్యదర్శి డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ తెలిపారు. టిటిడి పాలకమండలితో కలసి, అధికారుల సహకారంతో భక్తులకు మెరుగైన సేవలందేలా కృషి చేస్తానన్నారు. ఇటీవల హరి జవహర్‌లాల్ దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్య దర్శిగా బాధ్యతలు చేపట్టడంతో టిటిడి పాలక మండలి ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా కూడా అవకాశం కలిగింది. గురువారం ఉదయం కుటుం బంతో కలసి తిరుమలకు చేరుకున్న ఆయన తొలుత ఆలయంలోనికి చేరుకున్నారు. రంగనాయ కుల మండపంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండ పంలో వేదాశీర్వచనం అందుకున్నారు. జెఇఒ వీరబ్రహ్మం స్వామివారి తీర్థప్రసాదాలు, 2023 క్యాలండర్, డ్రైఫ్లవర్‌తో తయరుచేసిన శ్రీవారి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సెల్ డిప్యూటీ ఇఒ కస్తూరిబాయి, విజిఒ బాలిరెడ్డి, అర్చకులు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పోలీసు శాఖ
ఇ-వేలం ప్రకటన
BR వాహనముల డి-బుల్లెట్ ప్రూఫింగ్ మరియు తుక్కు అమ్మకం కోసం 06.03.2023 తేదీన ఇ-వేలం పోర్టల్ https://konugolu.ap.gov.in పై బిడ్లు ఆహ్వానించబడుచున్నవి.
సం/-.సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, పోలీసు రవాణా విభాగం, ఎ.పి., మంగళగిరి.
DIPR.No.7940/CL/Advt/1/1/2022-23
తేదీ: 16.02.2023

వార్త

కోకిలమ్మ చేసుకున్న పుణ్యమేమి, కాకి చేసుకున్న ఖర్మమేమి? మధురభాష వల్లనే మర్యాద వస్తుంది.

–కరుణ శ్రీ

# ఇకనైనా ధరణి కష్టాలు తొలిగేనా?

భూ హక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడంతోపాటు భూమిబదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇచ్చి, భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్తరెవెన్యూ చట్టం ఇన్నాళ్లయినా ఇంకా బాలారిష్టాల నుంచి బయట పడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు పరిష్కరిస్తారో? తెలియని మీమాంసలోకొట్టుమిట్టాడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరి కొందరు అవినీతి అధికారులు లంచాలకు అలవాటుపడుతున్నారు. వాస్తవంగా రెవెన్యూ శాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకతతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారిపోతున్నది. ఈవిషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినా అవి ఇప్పటికీ అమలు కాలేదనే చెప్పొచ్చు. తాజాగా భూపరిపాలన ప్రధాన కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నవీన్ మిత్తల్ దృష్టిసారించడంతో భూయజమానుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో కమిషనర్ పర్యటించి సమస్యలను గుర్తించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం యాదాద్రిజిల్లాలో పర్యటించి కొంతమేరకు సమాచారం సేకరించారు. ఇప్పుడే కాదు ఇంతకుముందు కూడా సమ స్యల గుర్తింపునకు ప్రయత్నం జరిగినా పూర్తిగా పరిష్కా రంవైపు అడుగులు పడలేదని చెప్పొచ్చు. మెదక్‌జిల్లా ములుగు గ్రామంలో ఆర్థికమంత్రి అప్పటిప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు పలువురు ఉన్నతాధికారులు రైతులతో సమావేశమై సమస్యలను సమగ్రంగా చర్చించి దరఖాస్తులు తీసుకున్నారు. ఆ ఒక్కగ్రామం నుండి దాదాపు 270కి పైగా దరఖాస్తులు వచ్చాయి. పరిశీలించి, పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. కానీ నేటికీ అవన్నీ పూర్తిగా పరిష్కారానికి నోచుకోలేదు. సంస్కరణలు, చట్టాలు, ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసిఆచరణకు సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ మేరకు నైపుణ్యం ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా? అయితే ఎవరు పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు లేదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు.

ఇప్పుడే కాదు గత పాలకులు కూడా ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం (ధరణిపోర్టల్) రికార్డుపరంగా ఎంతో ప్రయోజనకరంగా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు భూయజమానులు నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవడమే కాదు. ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో జరిగిన పొరపాట్లకు ఇప్పటికీ కొందరు రైతులు ప్రభుత్వం నుంచిపొందాల్సిన రైతుబంధు లాంటి పథకాల ప్రయోజనాలు కూడా పొందలేకపోతున్నారు. వాస్తవంగా భూముల విషయంలో నిజం కాలం నుండి పటిష్టమైన చట్టంలేదనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నిజాం పరిపాలనలో హక్కుల రికార్డు నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డుచట్టం, 1346ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358 ఫస్లీ పేరుతో మరో చట్టాన్ని తీసుకువచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి హక్కుల పట్టాదారు పాసుపుస్తకాలను చేశారు. ఇన్ని చేసినా ఖచ్చితమైన రికార్డులు తయారు చేయలేకపోయారనేచెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు అన్యాక్రాంతమైనా ఏమి చేయలేని నిస్సహాయకస్థితి. శాసనసభలో కూడా ఈ విషయం ఎన్నోసార్లు చర్చకు వచ్చింది. భూముల విషయంలో రాజుల మధ్య కొంత కాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆ తర్వాత భూకమాంధుల మధ్య చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనం కూడా ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటనేది నిర్వివాదం. రాజకీయ అవసరాల కోసం పేదల జీవితాలతో భూమిని చూపి ఆటలాడుకుంటున్నారనే విమర్శలు ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి. మొత్తానికి అస్తవ్యస్తంగా ఉన్న భూరికార్డుల హక్కులను పటిష్టం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త రెవెన్యూ చట్టం ఆహ్వానించదగినదే. భూరికార్డుల నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాన్ని వినియోగించి పట్టాదారు పాసుపుస్తకాల జారీలో జాప్యాన్నినివారించడం, అవినీతి నిర్మూలించే లక్ష్యంగా చట్టాన్ని తీసుకువచ్చిన మాట వాస్తవమే కావచ్చు. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్నరైతులకు అంత అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకొచ్చారు. రకరకాల సమస్యలు సృష్టిస్తున్నారు. పాలకులు శ్రద్ధ తీసుకొని క్షేత్ర స్థాయిలో జరుగుతున్న వాస్తవాలను సేకరించి పరిష్కారం వైపు అడుగులు వేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.

మనలోని ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి రాణింపునకు తీసుకురావడానికి ప్రయత్నించేవారే మంచి మిత్రులు.



హెన్రీఫోర్డ్

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సదుపాయం కల్పనలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాది రాష్ట్రాల్లో రెండోస్థానం పొందడం అభినందనీయం. కేరళ 94 శాతంతో మొదటిస్థానంలో ఉండగా, 45 శాతంతో రాష్ట్రం రెండోస్థానంలోఉంది. మిగతా దక్షిణాది రాష్ట్రాలు మరీ తక్కువ శాతాలతో కొనసాగుతున్నాయి. ప్రత్యేక శ్రద్ధతో శరవేగంగా అభివృద్ధిపరుస్తున్న కారణంగా ఆంధ్రప్రదేశ్ కొద్ది మాసాలలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి తెచ్చి మొదటిస్థానంలో నిలిచే అవకాశం ఉంది. ఈ ఘనత సాధించిన రాష్ట్రాలు ఢిల్లీ, పాండిచ్చేరిలసరసననిలిచేలా రాష్ట్రప్రభుత్వం చేస్తున్నకృషి అభినందనీయం. విద్యలో నాణ్యతకు ప్రపంచస్థాయిలో విద్యార్థులు నైపుణ్యాలను అందుకునేందుకు ఇంటర్నెట్ సదుపాయం, ట్యాబ్‌లు అందుబాటులోకి రావడం అన్నది ప్రాథమిక అవసరం.

–డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఊసరవెల్లులా?

విశాఖ ఒక్కటే రాజధాని అని బుగ్గన ఏ సందర్భంలో అన్నారో తెలియదని సలహాదారు సజ్జల గారి వివరణ? అంటే న్యాయస్థానం పరిధిలో ఉన్నఅంశాలు కూడా సందర్భాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టిమార్పులు చేర్పులతో ప్రకటనలు చేస్తారా? న్యాయస్థానాల్లో ఒకమాట, చట్టసభలలో వేరేమాట, బహిరంగవేదికలపైమరోమాట? ముఖ్యమంత్రి, మంత్రి సలహాదారులది తలోమాట? మరలా మమ్మల్నే నమ్మమంటారు? అసలు వీళ్లదిఒక రాజకీయ పార్టీయేనా? లేక మరేదైనా?

–గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వ్యవసాయ బోర్లకు మీటర్ల బిగింపు

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే ప్రయత్నం పట్ల రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నా ఈ ప్రక్రియలో ముందుకు వెళ్తానే ఉంది. తాజాగా అమృత్ జల్ పేరుతో మున్సిపల్ సంస్కరణల్లో భాగంగా విజయవాడ పట్టణంలో పలు ప్రాంతాలలో ఇంటి కుళాయిలకు మీటర్లు బిగించడం ప్రారంభమైంది. ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయితే, వచ్చే రెండేళ్లలో రాష్ట్రమంతటా ఈ మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తి చేస్తామనిపురపాలక శాఖామాత్యులు ఇటీవలే ప్రకటించారు. నీటి మీటర్ల బిగింపు ప్రక్రియ పట్ల తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతున్నా ప్రభుత్వం వెనుకడుగు వేయకపోవడం బాధాకరం.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### స్వార్థ రాజకీయాలు విడనాడాలి

భారతదేశంలో స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది భారతీయులు నిస్వార్థంగా స్వాతంత్ర్య పోరాటం చేసి అమరులయ్యారు. వారు బ్రిటిష్ కొలువులో ఉద్యోగాలు చేసి ఉండి ఉంటే లక్షలు సంపాదించేవారేమో కానీ వారు అలాచేయలేదు. కాని నేడు మనదేశంలో రాజకీయ నాయకులు పదవులు అడ్డం పెట్టుకొని రాబందుల్లా ప్రజల సొమ్ము తింటున్నారు. బాబా సాహెబ్‌అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఆయన పొందుపరిచిన రాజ్యాంగ సూత్రాలు తుంగలో తొక్కిస్వార్థ పూరితంగా కోట్లు సంపాదిస్తున్నారు. ఇదే ఇలాగేపోతే ప్రజాస్వామ్యం అంతరించిపోయే అవకాశం ఉంది. కావునా రాజకీయ నాయకులు, పార్టీలు తమ పద్ధతులు మార్చుకోవాలి.

–సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### చేజేతులా జీవితం నాశనం

మానవ జీవితంలో వైవాహిక, దాంపత్యజీవితం ఎంతో మధురమైంది. అది పెద్దలు కుదిర్చిన పెళ్లా, ప్రేమ వివాహమా అనేది పక్కన పెడితే, అన్నింట్లో ఆలుమగలు సర్దుకుపోతేనే సంసారం సంతోషంగా సాగుతుంది. అయితే ఈ మధ్యకాలంలో చాలా జంటలు పెళ్లయిన ఏడాదిలోపే మనస్పర్థలతో దూరంగా ఉండటం, విడిపోతున్నవి సమాజంలో చాలా కన్పిస్తున్నాయి. ఇందులోఇరువురి తప్పొప్పులు ఉంటున్నాయి. అయినా పంతాలకు పోయి వాటిని ఒప్పుకోకుండా తన మాట, చేత గెలవాలని పట్టుపడుతున్నారు. ఇందులోఎక్కువగా భర్తపైభార్యకు, భార్యపై భర్తకు అనుమానం. ఇతరులతో ఫోన్‌లో సన్నిహితంగా మాట్లాడుతున్నారని, పలుసంబంధాలున్నాయనే అనుమానంతో భార్యలు ఈ సమస్యను మరింత తీవ్రం చేస్తున్నారు. నిజనిజాలు తెలుసుకోకుండానే వారిజీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అక్కడక్కడ పురుషుల తప్పులూ కన్పిస్తున్నాయి. ఇలాంటి సమస్యలను ఎవరికి వారు సామరస్యంగా పరిష్కరించుకోవాలి.

–తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### కేసుల పరిష్కారం సాధ్యమేనా?

ప్రజాప్రతినిధుల అవినీతి బాగోతాలు, వారిపై కేంద్ర దర్యాప్తు, నిఘాసంస్థల అభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడం లేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలా అవినీతికిపాల్పడినవారు, బాహాటంగానసవాళ్లు విసురుతున్నారు. నిజానికి ఇది మనప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రమాదకర హెచ్చరిక. ఈదురదృష్టకర పరిణామానికి మేధావులుపరిష్కారం చూపాలి.

–జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆకలి కేకలే దేశాభివృద్ధా!

*మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె' అన్న చందంగా ఉంది ప్రభుత్వ శైలి. దీనితో ఏదో ఒక రూపంలో ప్రజలపై భారం పడుతూనే ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ప్రతిపక్షాలు నిలదీసినా సరైన జవాబు లేదు. కుంటిసాకులు చెప్పడమే సరిపోతుంది. వాస్తును నమ్మి జ్యోతిష్యానికి మంగళహారతులు పట్టి, ఆధ్యాత్మికత పేరుతో ప్రజల సెంటిమెంటును ఆసరా తీసుకొని దేవాలయాలకు కోట్లు కుమ్మరించి సుంద రీకరణ చేయడం అవసరమా? ఎంకి పెళ్లి సుబ్బి చావుకువచ్చినట్లు ఉంది నేటి రాజకీయ చదరంగం. ప్రజల స్థితిగతులకు స్కానింగ్ చేసితగిన చికిత్స చేయాలి. అప్పుడే ప్రభుత్వం ప్రజలచే బేష్ అనిపించుకుంటుంది. మానవీయ విలువలు చిగురులు తొడిగి మనిషి మనిషిగా బతుకుతాడు. ఆ దిశగాపాలకులు పరుగులు పెడతారని ఆశిద్దాం.*



పూసాల సత్యనారాయణ

ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు ప్రాథమికంగా అందించాల్సింది ఇల్లు, తిండి, గుడ్డ ఆ తర్వాతనే అన్ని హైటెక్ సదుపాయాలు. దేశ స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా అవేమీ మచ్చుకైనా కానరావు. సాంకేతికత, నవ నాగరికత పెరిగిన దేశంలో ఆకలికి అలమటించేవారి సంఖ్యగణనీయంగా పెరుగుతుంది అనిసోషల్ మీడియా కోడై కూస్తుంది. ఇది ఆందోళన కలిగించే విషయమే మరి! ప్రపంచ ఆకలి సూచిక 2022లో పరిశీలిస్తే 121 దేశాల్లో మనదేశం 107 ర్యాంక్‌లో ఉన్నది. నేపాల్ 81, శ్రీలంక 64, పాకిస్థాన్ 99, బంగ్లాదేశ్ 84. చిన్న దేశాలతో పోలిస్తే మనదేశంలో ఆకలికేకలు మిన్నంటుతున్నాయని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. చిన్న పిల్లల్లో పోషకాహార లోపాలు, వయసు తగినట్లుగా ఎత్తు బరువు లేకపోవడం దారిద్ర్య దిగువరేఖలో ఉన్నవారికి ప్రభుత్వ సంక్షేమఫలాలు అందకపోవడం కూడా ఒక కారణమే. భేటీ బచావో నినాదం చిరునామా లేకుండాపోయింది. అజమాయిషీ అంతకన్నా లేదు. మతానికి ముడివేసుకున్న ఏ పార్టీ అయినా దేశాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేయలేకపోతుంది. మూఢనమ్మకాలకు పుట్టినిల్లు అయిన భారతదేశంలో దేవుని పేర బాబాలు, జ్యోతిష్యులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. ప్రజలను మోసం చేసి విలాసవంతమైన జీవనం సాగిస్తున్నారు. ఆధ్యాత్మిక ముసుగులో స్త్రీలపై లైంగిక వేధింపులే కాకుండా రేప్‌లు చేసి హత్యలు చేస్తున్నారు. పాలకులు వారి అడుగులకు మడుగులొత్తి నేరస్తులను పెంచి పోషించుతున్నారు. ఇది చదువుకున్న మూర్ఖత్వం కాక మరేమిటి? మానవత్వం మంటగలుపుతున్నారు. రాజకీయాల్లో పెరుగుతున్న నేర చరితులు కారణంగా ప్రజాస్వామ్య ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. 'గొర్రెల మందలో తోడేలు పడ్డట్టు ఉంది' శాస్త్రీయ దృక్పథం లేకుండా సాగించే పరిపాలన. చైనాతో పోటీపడేనా ! అగ్రరాజ్యాలకు ధీటుగా సవాలు విసిరే సత్తా ఉందా! సంశయమే మరి! ప్రపంచ యుద్ధం వల్ల కలిగే నష్టం కంటే అవినీతి వల్ల జరుగుతున్న నష్టమే ఎక్కువగా ఉంటుందనిన్యాయస్థానాలు నొక్కి వక్కాణించినా ఫలితం లేకుండాపోయింది. ఇంకెప్పుడు మారేది ప్రభుత్వ వైఖరి. అవినీతికి పాల్పడే వారిపై కఠిన శిక్షలు ఎక్కడా? అవినీతి నిరోధక అధికారులు కేసులు నమోదు చేసి కోర్టులో దాఖలు చేసినప్పటికిని సాక్ష్యాలను ఎందుకు ప్రవేశపెట్టలేకపోతున్నారు? ప్రభుత్వం నుండి ఒత్తిడికి గురి అవుతున్నారా? ఏసిబి సిబ్బంది అభియోగం మోపిన అధికారితో ఎందుకు కుమ్మక్కు కావాలి? కోర్టులో కూడా ఎక్కువ కేసులు పరిష్కారంకాకుండా ఎందుకు ఉంటాయి?కోర్టులో సిబ్బంది కొరతను తీర్చే ప్రభుత్వం ఎందుకు జాప్యం చేయాలి? ఉన్నత న్యాయస్థానాలు తమ పని దినాలను పని గంటలు ఎందుకు




పెంచడం లేదు? సంక్రాంతి, దసరా సెలవులు కోర్టు వారికెందుకు? న్యాయవ్యవస్థలో మార్పులు అత్యంత అవసరం. బూజు పట్టిన చట్టాలు ప్రక్షాళన చేసేదెప్పుడు? కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టి ఎందుకు పెట్టడం లేదు. 'ఉట్టి కెగరనమ్మ స్వర్గానికి ఎగిరినట్టు' ఉంది. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ తీరు. పంచభూతాలు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంట్ను దాఖలాలు ఎక్కడ? అడవులు మాయం కాకుండా తీసుకున్న చర్యలేవి? పారిశ్రామీకరణ వల్ల పొంగి పొరలే కర్బన్ ఉద్గారాలపై కళ్లెంవేసేది ఇంకెప్పుడు? నదులు సముద్రాలు కలుషితం అయి జలచరాలు అదృశ్యమైపోతున్నాయి. కాలుష్యం సృష్టించే శిలాజ ఇంధనాన్ని కరిగించడం మానుకున్నారా? యూస్ అండ్ త్రో ప్లాస్టిక్ వస్తువుల వలన భూమి జీర్ణించుకోలేకపోతుంది. ప్లాస్టిక్ ఉత్పత్తి నిషేధిస్తే గాని కొలిక్కిరాదు. లేని యెడల మానవాళి మూల్యం చెల్లించుకోక తప్పదు. మరో దిక్కు భూమి అధికంగా వేడెక్కితే మంచు పర్వతాలు కరిగిపోవడమే కాకుండా సముద్ర జలాలు వేడెక్కి ఎల్‌నినో సంభవిస్తుందని దాని వలన అతివృష్టి, అనావృష్టి ఏర్పడవచ్చని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరించిన పరిశోధనలు ఎక్కడ? వారికి నిధులు సమకూర్చుతున్నారా? ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం గమనించదగిన విషయం. దేశం ఎటువైపు ప్రయాణం చేస్తుంది? సాంకేతికతతో మేధస్సు ఉపయోగించకుండా సోమరిగా తయారై కొత్త ఆలోచనలకు సృజనాత్మకతకు మెరుగులు పెట్టడం లేదని తెలుస్తుంది. నూతన శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలని ఆరాటం అంతకన్నా లేదు. యువత సోమరితనం మాని ఆరోగ్య జీవనశైలితో పరిశోధనలు చేసి కొత్త ఆవిష్కరణలకు పిలుపు నివ్వాలి. దానికి ప్రభుత్వం కీలకపాత్ర వహించాలి. ఆర్థికమాంద్యంతో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉద్యోగులను బలవంతంగా బయటకు పంపివేస్తున్నారు. ప్రభుత్వాలు దుబారా ఖర్చులకు పెద్దపీట వేస్తున్నాయి. ఆర్థికపరమైన క్రమశిక్షణ లేకుంటే సగటు మనిషిపై అధిక భారంపడి బతికి బట్టకట్టలేడు. తెలంగాణ ప్రభుత్వ విషయానికి వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఉద్యమాలు హోరెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులు బ్యాంక్‌లలో తాకట్టుపెట్టి లక్షల కోట్ల అప్పులు తెచ్చి బహుబలి ప్రాజెక్టులు కట్టి దశాబ్దాలు గడిచినా కూడా అప్పులు తిరిగి చెల్లించే పరిస్థితి లేదు. మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె' అన్న చందంగా ఉంది ప్రభుత్వ శైలి. దీనితో ఏదో ఒక రూపంలో ప్రజలపై భారం పడుతూనే ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ప్రతిపక్షాలు నిలదీసినా సరైన జవాబు లేదు. కుంటిసాకులు చెప్పడమే సరిపోతుంది. వాస్తును నమ్మి జ్యోతిష్యానికి మంగళహారతులు పట్టి, ఆధ్యాత్మికత పేరుతో ప్రజల సెంటిమెం టును ఆసరా తీసుకొని దేవాలయాలకు కోట్లు కుమ్మరించి సుంద రీకరణ చేయడం అవసరమా? ఎంకి పెళ్లి సుబ్బి చావుకువచ్చినట్లు ఉంది నేటి రాజకీయ చదరంగం. ప్రజల స్థితిగతులకు స్కానింగ్ చేసితగిన చికిత్స చేయాలి. అప్పుడే ప్రభుత్వం ప్రజలచే బేష్ అనిపించుకుంటుంది. మానవీయ విలువలు చిగురులు తొడిగి మనిషి మనిషిగా బతుకుతాడు. ఆ దిశగాపాలకులు పరుగులు పెడతారని ఆశిద్దాం. ●

# ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి!

ఆళవందార్ వేణు మాధవ్

ఇరవై మూడు సంవత్సరాల క్రితం అప్పటి వాజ్‌పేయి ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా ప్రభుత్వ యాజమాన్యంలోని మోడరన్ ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ (ఎమ్‌ఎఫ్‌ఐఎల్)ని హిందుస్తాన్ లీవర్ అనే ప్రైవేట్ బహుళజాతి కంపెనీకి విక్రయించాలని నిర్ణయించింది. పార్లమెంటు ముందు నిరసన ప్రదర్శనలు, పార్లమెంటు సభ్యులకు, ఢిల్లీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం, కోర్టుకు వెళ్లడం వంటి వివిధరకాల పోరాటాలను ఉపయోగించి కార్మికులు సుదీర్ఘమైన, కష్టతరమైన ఏడు సంవత్సరాలు పాటు కొనసాగారు. దాదాపు రెండేళ్లపాటు ఫ్యాక్టరీ గేటు వద్ద ధర్నాకూడా చేశారు. అయినప్పటికీ వారి ప్రయత్నాలన్నీ ఫలించలేదు. చివరికి మోడరన్ ఫుడ్స్ బహుళజాతి సంస్థకు విక్రయించబడ్డాయి. ఈ పోరాటం విజయంతో ముగియనప్పటికీ, కార్మికుల ఉద్యమంలో ఇది ఒక పెద్ద మార్గనిర్దేశకం, మరొకలక్ష్య సంస్థ అయిన బాల్కో (భారత్ అల్యూమినియం కంపెనీ) కార్మికులతోపాటు వివిధ విద్యుత్ బోర్డు కార్మికుల కార్మిక సంఘాలకు స్ఫూర్తినిచ్చింది. ప్రైవేటీకరణ కార్యక్రమానికి వ్యతిరేకంగా రాష్ట్రాలు ఉద్యమంలో పాల్గొనాలి. ఈ వ్యతిరేకత నేపథ్యంలో వాజ్‌పేయి ప్రభుత్వం అక్టోబర్ 2002లో ప్రైవేటీకరణ పరిణామాలను పరిశోధించడానికి ప్రధాన మంత్రి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. సెప్టెంబరు 2004లో ప్రత్యేకకమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించే సమయానికి ఎన్డీయే ప్రభుత్వంపోయి యూపిఏ అధికారంలోకి వచ్చింది. నివేదికను పార్లమెంటు ముందు ఉంచి చర్చించాలని యూనియన్ డిమాండ్ చేసింది. అయితే ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పట్టించుకోలేదు. మోడరన్ ఫుడ్స్‌ను అమ్మకానికి పెట్టినప్పుడు, రొట్టెలు తయారు చేయడం ప్రభుత్వ వ్యాపారం కాదు అని ప్రభుత్వం పేర్కొంది. నేడు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టింది. వ్యాపారంలో ఉండటం ప్రభుత్వ వ్యాపారం కాదు అని ప్రకటించింది. మోడరన్ ఫుడ్స్ లాస్ మేకింగ్ అని పేర్కొంటూ పెట్టుబడిదారీ మీడియా అమ్మకాన్ని సమర్థించడానికి ప్రయత్నించింది. ఈ సమర్థన నేడు కూడా ఉపయోగించబడుతోంది. ఉదాహరణకు ఎయిర్ ఇండియా ఇటీవలి విక్రయంలో ఈ రెండు అంశాలలో మనం పాలక వర్గాన్ని, దాని ప్రభుత్వాలను సవాలు చేయాలి. ముందుగా ఏదైనా పెట్టుబడిదారులు నష్టానికి దేనినైనా కొనుగోలు చేస్తారా?



ఏ పెట్టుబడిదారుడి ఏకైక లక్ష్యం తన లాభాలను పెంచుకోవడమే. అమ్మకాలను సమర్థించడం కోసం సంస్థ ఉద్దేశ్యపూర్వకంగా నష్టపోయేలా మార్చబడింది. (ఉదాహరణకు ఎయిర్ ఇండియా) పెట్టుబడిదారీ నిజమైన ఆసక్తి ఏమిటంటే అన్ని ఆస్తులను తక్కువ ధరకు సంపాదించడం. కంపెనీ మొత్తం ఆస్తులు, దీని విలువ రూ.2000కోట్లు. బహుళజాతి హిందూస్థాన్ లీవర్‌కు కేవలం రూ. 124 కోట్లకు అమ్మకం జరిగింది. ప్రభుత్వం పన్నులు వసూలు చేసే అధికారం కలిగి ఉంది. ప్రజల శ్రేయస్సు, భద్రతను నిర్ధారించే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీలతో సహా వివిధ పార్టీలు ఏర్పాటు చేసిన సర్కార్‌ల రికార్డు ఏమిటి? నేటి భారత దేశంలో మనకు రాజులకు బదులుగా ఈ ప్రభుత్వాలు ఉన్నాయి. ప్రజల నుండి పెరుగుతున్న పన్నులను వసూలు చేయడంలో ప్రభుత్వాలు చాలా వేగంగా, శక్తివంతంగా ఉండటం మనం చూస్తున్నాం. కానీ ప్రజల సుఖం, సురక్ష బాధ్యత విషయానికి వస్తే నిజజీవితంలో ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. మరోవైపు వారు బడా కార్పొరేట్‌లకు అనుకూ లంగా పోటీపడుతున్నారు. వారికి లెక్కలేనన్ని పన్ను ప్రయోజనాలను ఇస్తారు. వారి రుణాలను మాఫీ చేస్తారు. ముందుకు సాగడానికి ఉద్దేశించిన చట్టాలు, విధానాలను ఆమో దించారు. 1947 దశాబ్దాల తర్వాత భారతదేశం ప్రపంచంలోని అత్యంత పేద దేశాలలో ఒకటిగా గుర్తించబడింది. భారతదేశం అంటే మీరు బిలియనీర్ పెట్టుబడిదారుల కంటే దాని ప్రజలను ఉద్దేశించినట్లయితే, ఈ రోజు దృశ్యం నిజంగా భిన్నంగా లేదు. మానవాభివృద్ధికి సంబంధించిన ప్రతి గణనలో భారతదేశం ప్రపంచంలోని దేశాలలో అట్టడుగున ఉంది. మనం పేదరికం, ఆకలి, పోషకాహార లోపం, శిశుమరణాలను తీసుకున్నా, జాబితా అంతులేనిది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న మనం ప్రభుత్వ సేవలు లాభదాయకంగా ఉండాలని అంగీకరించే సమయం ఇది. ప్రజల కనీస అవసరాలైన ఆహారం, నీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, విద్యుత్, రవాణా మొదలైన వాటిని నెరవేర్చడం ప్రభుత్వ కర్తవ్యం. మోడరన్ ఫుడ్స్, ప్రైవేటీకరణకు సంబంధించిన ఇతర ఉదాహరణలతో అనుభవం మనకు బోధిస్తుంది. ఏదైనా సంస్థను ప్రైవేటీకరించడం కోసం నష్టాన్ని కలిగించడాన్ని అంగీకరించలేం. మొదటిగా అమ్మకాలను సమర్థించడం, అమ్మకం ధరను తగ్గించడం కోసం ఇటువంటి అనేక సంస్థలు ప్రభుత్వంచే నష్టదాయకంగా మారాయి. లాభదాయకంగా లేదా లాభదాయకంగాలేని ప్రభుత్వ సంస్థను స్వాధీనం చేసుకోవాలని ఏ పెట్టుబడిదారుడు కోరుకోడు. ప్రజల అవసరాలు అతి ముఖ్యమైనవి. ఆ అవసరాలను తీర్చడం ప్రభుత్వ బాధ్యత. లాభాల పరిగణనలు ఉండకూడదు. ●

# దేశంలో ఎటు చూసినా హత్యలే!



మునిగంటి శతృఘ్నచారి

ఏ దినపత్రిక చదివినా దేశంలో ఎక్కడో ఓ చోట ప్రతి రోజూ జరుగుతున్న హత్యల సమాచారాలు తప్పనిసరిగా ఉంటున్నాయి. రాజకీయ హత్యలు, భూమి కోసం, ఆస్తిపాస్తుల కోసం అయిన వారినే చంపుకుంటున్నారు. ప్రేమికుల హత్యలు, మద్యం మత్తులో క్షణికావేశంతో హత్యలు, సర్వసాధారణమైనాయి. ఇవేకాకుండా కొత్తగా అక్రమసంబంధాల హత్యలు, అనగా భర్తను ప్రియుడిచేత, భార్య చంపించడం, తనకు అడ్డు తగులుతుందని భార్యను భర్త చంపడం ఈ మధ్య బాగా ఎక్కువైపోయాయి. ఈ సృష్టిలో 84 లక్షల రకాల కోటాను కోట్ల జీవరాశులు ఉన్నాయి. ఇందులో ఏ జీవి కూడా తమ సజీవులను చంపుకోవు. క్రూరమృగాలైన సింహాలు, పులులు కూడా తమ వాటిని చంపుకోవు. ఈజీవరాసులలో మానవజాతి కూడా ఒకటి. మాట్లాడే గుణం, నవ్వే అదృష్టం, అపురూపమైన అందమైన రూపం, అమితమైన తెలివితేటలు ఈ మానవ జాతికే ఉన్నాయి. కానీ దురదృష్టం ఏమిటంటే మనిషి మరో మనిషిని చంపుకునే నీచమైన, నికృష్టమైన గుణం మనిషికే ఉంది. రోజురోజుకు మనిషి తెలివితేటలు ఎంత అభివృద్ధి చెందుతున్నాయో ఒకరినొకరు చంపుకునే రాక్షసగుణం కూడా అంతే అభివృద్ధి చెందుతుందనే చెప్పొచ్చు. ప్రతిరోజూ దినపత్రికలలో వచ్చే హత్యల విషయాలను పరిశీలిస్తే అయిదు రకాలుగా విభజించవచ్చు. రాజకీయ హత్యల గురించి చర్చిస్తే ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఈ రాజకీయ హత్యలు మనదేశంలో రుజువు కావు. నేరస్తులకు శిక్షలు పడవు. ఉదాహరణకు 70 ఏళ్లు దాటినా సుభాష్‌చంద్రబోస్‌ది తేలలేదు. 1966లో రష్యాలో తాష్కంట ఒప్పందం అనంతరం మరణించిన శాస్త్రిది కూడా మిస్టరీ హత్యనే అంటారు. మెడచుట్టూ నల్లబడిందని భార్యను కూడా దగ్గరకు అనుమతించలేదు. ఇలా రాజకీయ హత్యలు పకడ్బందీగా జరుగుతుంటాయి. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి నేరస్తులు తప్పించుకుంటారు. మరొక రకం హత్యలు ఆస్తిపాస్తుల కోసం జరుగుతున్న హత్యలు. యాభై, అరవై ఏళ్ల క్రితం ఎకరం భూమి విలువ వేలలోపే ఉండేది. కానీ నగరాలకు సమీపంలో ఉండే భూముల విలువ, రహదారులు, పక్కన ఉండే భూముల విలువ ఎకరం కోట్లలోకి వచ్చింది. అందుకే గజం భూమికోసం ఒకరికొకరు హత్య చేసుకుంటున్నారు. ఇక ఆస్తులు పంచుకునే విషయంలో గొడవపడి సొంత అన్నదమ్ములు కూడా చంపుకుంటున్నారు. ఆస్తుల కోసమే సొంత తల్లిదండ్రులను చంపుకుంటున్నారు. అలాగే మద్యం మత్తులో విచక్షణాజ్ఞానాన్ని కోల్పోయి క్షణికావేశంలో హత్యలు చేసుకుంటున్నారు. తాగడానికి డబ్బులివ్వడం లేదనో, భార్యను భర్త చంపిన సంఘటనలు, తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వడం లేదని కొడుకు చంపిన సంఘటనలు సర్వసాధారణమైపోయాయి. స్నేహితులతో కలిసి షాప్‌లపక్కనే ఓపెన్‌బార్‌లలో



తాగుతారు. తాగిన మద్యం మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతుంది. మద్యంమత్తులో మహిళలను వేధించడం, హత్యలు చేయడం వంటివి చేస్తుంటారు. ఇక ప్రేమ హత్యల గురించి ప్రస్తావిస్తే ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా దేశాలలో యుక్త వయసు రాగానే తల్లిదండ్రులకు చెప్పకుండానే తమకు ఇష్టమైనవారితో సహజీవనం చేస్తారు. ఒకవేళ మనస్పర్థలు వస్తే విడిపోతారు. మనదేశంలో ప్రియుడు ప్రేమిస్తున్నాని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి వశపరుచుకుంటాడు. కొన్ని రోజుల తర్వాత కట్నకానుకల కోసం తల్లిదండ్రులు వేరే సంబంధం చూస్తారు. పెళ్లికి సిద్ధపడుతాడు ప్రియుడు. ఇది తెలిసి ప్రియురాలు నిలదీస్తే తప్పించుకోవడానికి హత్య చేసి, కాల్చడమో, పూడ్చడమో చేస్తున్నారు. 'దిశ' సంఘటన తర్వాత వారం రోజులకే హన్మకొండలో ఇలాంటి సంఘటన ఒకటి జరిగింది. ఒక అబ్బాయి దళిత అమ్మాయి ప్రేమించుకున్నారు. కానీ అబ్బాయి వేరే పెళ్లి ప్రయత్నంలో ఉండగా అమ్మాయి నిలదీసింది. మాయమాటలు చెప్పి అమ్మాయిని రేప్ చేసి గొంతుకోసి, చంపి హన్మకొండ పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. మూడు సంవత్సరాల క్రితం ఓ దళిత అబ్బాయి ఓ అమ్మాయి ప్రేమించుకొని పెళ్లి చేసుకున్నారు. వారికి ఓ కొడుకు కూడా జన్మించాడు. అమ్మాయి తండ్రి కిరాయి గుండాల చేత అల్లుడిని చంపించాడు. అప్పట్లో ఈ సంఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. శిక్ష తప్పదనుకొని తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలాంటి ప్రేమికుల హత్యలు ప్రతిరోజూ దేశంలో ఎక్కడో ఓ చోట జరుగుతూనే ఉన్నాయి. అక్రమ సంబంధాల హత్యలు ఇప్పుడివి జోరుమీదున్నాయి. ప్రతిరోజు దిన పత్రికలలో వస్తున్నాయి. ఇతర స్త్రీతో కొనసాగిస్తున్న అక్రమ సంబంధానికి భార్య అడ్డువస్తుందో అని, లేక విషయం తెలిసి నిలదీస్తే భర్త భార్యను హత్య చేస్తున్నాడు. ఇంకోరకం వారు భర్త ఉన్నా భార్య మరొకరితో అక్రమ సంబంధం కొనసాగిస్తుంది. భర్త అడ్డు ఉన్నాడని ఆ ప్రియుడి సహాయం తీసుకొని భర్తను హత్య చేయిస్తుంది. ఇటువంటివి నిత్యకృత్యమైపోయయి. మన హిందూ వివాహ వ్యవస్థ ఎంతో ఉన్నతమైంది. పవిత్రమైంది. ప్రపంచ దేశాల వాళ్లు కూడా ఎంతో గౌరవిస్తారు. పూర్వకాలంలో భార్య ముప్పైఏళ్ల వయసులో భర్త ప్రమాదవశాత్తు మరణిస్తే పిల్లల కోసం తన జీవితాన్ని అంకితం చేసేది. భర్త కూడా నలభై ఏళ్ల వయసులో భార్యపోతే పిల్లల కోసం మరో పెళ్లి చేసుకునేవాడు కాదు. మరిప్పుడు అక్రమ సంబంధాలకు ఎగబడుతున్నారు. మరి ఈ హత్యలు అంతం కావాలంటే, కనీసం తగ్గాలంటే రెండు మార్పులు జరగాలి. విచారణ త్వరగా అయి నేరస్తులకు శిక్షలుపడడం, మొబైల్ ద్వారా గంటల వ్యవధిలోనే నేరస్తులు దొరుకుతున్నారు. మరి విచారణ సంవత్సరాల కాలం ఎందుకు అవుతుంది. మూడు నెలల క్రితం అత్త కొడలితల నరికి తలతో పోలీసు స్టేషన్‌లో లొంగిపోయింది. ఇంకా ఈ సంఘటనకు సాక్ష్యాలు రుజువులు ఎందుకు? గంటల వ్యవధిలోనే శిక్షలు విధించవచ్చు కదా!అలాగే శిక్షలు కఠినతరం చేయాలి. ముస్లిం దేశాల్లో అక్రమ సంబంధాలకు పాల్పడి దొరికితే తలనరికేస్తారు. అంతటి క్రూరమైన శిక్షకాకపోయినా శిక్షలు కఠినంచేయాలి. 70 ఏళ్ల క్రితం మన న్యాయవ్యవస్థ రూపొందించుకున్నాం. అప్పట్లో పోలీసు స్టేషన్లు, జైళ్లు అంటే భయపడేవారు. మరి ఇప్పుడు జైలు శిక్ష అనుభవించి విడుదలై కాలర్లు ఎగరేసుకుంటూ తిరుగుతున్నారు. అదేదో గొప్ప అనుభవంగా భావిస్తున్నారు. అందుకే ఈ హత్యల విచారణ రెండు, మూడు వారాలలోనే పూర్తికావాలి. నేరస్తులకు శిక్షలు మరింత కఠినం చేయాలి. అప్పుడే ఈ హత్యలు కొంతలో కొంతైనా తగ్గుతాయి. ●

## ప్రొబేషన్ 4 నెలల నుండి మార్పు చేయాల్సిందిగా వినతిపత్రం

**విజయవాడ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ ప్రతినిధులు రాష్ట్ర సచివాలయంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సాయిప్రసాద్‌ను కలసి రాష్ట్రంలో 111 జీవో ద్వారా కారుణ్య నియామకాల్లో నియామకమైన వారికి సర్వే ట్రైనింగ్ 4 నెలల నుండి 42 రోజులకు మాత్రమే ప్రొబెషన్ డిక్లేర్ మార్పు చేస్తూ చర్యలు తీసుకోవాల్సినదిగా వినతి పత్రములో కోరారు. అలాగే 417 జీవో ప్రకారం గ్రేడ్-2 వారికి ఇస్తున్న ట్రైనింగ్ కాల పరిమితి 4 నెలలు పూర్తయితే గాని ప్రొబేషన్ డిక్లేర్ అవదని నిబంధన ఉన్నందున, ప్రస్తుత పరిస్థితుల్లో నాలుగు నెలల సర్వే ట్రైనింగ్ సాధ్యతరం కానందున, 111 మరియు 417 జీవోల ప్రకారం కారుణ్య నియామకాల క్రింద జాయినైన విఆర్వోలందరికి 15 రోజులు లేక 42 రోజులు సర్వే ట్రైనింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు వినతిపత్రం అందచేశారు.

## ఐఎఫ్‌టియు 5వ మహాసభలను జయప్రదం చేయండి

**విజయవాడ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



19న బాలోత్సవ భవనంలో నిర్వహిస్తున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) విజయవాడ నగర 5వ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఐఎఫ్‌టియు ఉపాధ్యక్షుడు ఎం.రామకృష్ణ శ్రామిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్‌లో 5వ మహాసభ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను కార్పొరేట్, బహుళజాతి సంస్థల యాజమాన్యాలకు అనుకూలంగా మార్చడం కార్మికుల శ్రమ దోపిడి చేయడమేనన్నారు. గూగుల్, ఫేస్‌బుక్, వాట్సప్ ట్విట్టర్, సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో వేల సంఖలో ఉద్యోగాలు తీసేస్తున్నారని, రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, మిడ్ డే మీల్స్ తదితర రంగాల్లో ఉద్యోగాలు తీసేస్తున్నందుకు నిరసనగా ఐఎఫ్‌టియు 5వ మహాసభలను జయప్రదం చేయవలసినదిగా తెలిపారు.

## నత్త నడకగా సాగుతున్న కెటిరోడ్డు పనులు..

**విజయవాడ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పనుల్లో భాగంగా కెటిరోడ్డును సిమెంట్ రోడ్డుగా ఆధునీకరిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, పనులు నత్తనడకన సాగుతున్నందుకు ఎన్నికల వ్యూహకర్త తాతా సుబ్రహ్మణ్యం విచారం వ్యక్తం చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు పనుల ఆలస్యంతో ప్రజలు, అధిక సంఖ్యలో స్థానిక విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ, చిన్నచిన్న ప్రమాదాలు సైతం ఎదుర్కొంటున్నారని, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళితే, ఇది సిమెంటు రోడ్డు ఎన్ని సంవత్సరాలైనా అవుతుంది.. భరించాలి అంటూ అవమానకరంగా మాట్లాడారని విచారం వ్యక్తం చేశారు. డివిజన్ కార్పోరేటర్లు మరియు స్థానిక ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ కాంట్రాక్టర్ల నిర్లక్షయం చాలా ఎక్కువగా కనిపిస్తోందని, గడపగడపకు కార్యక్రమంలో నాయకులను ప్రజలు నిలువరింప చేస్తున్నారని, దీనిని గమనించి ముఖ్యమంత్రి దృష్టి సారించాలని ఆయన కోరారు.

## మస్జిదులు దైవచింతన ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాలి

### పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ షా తాజ్ ఖాద్రీ, సాబ్రీ వెల్లడి

**ఎ కొండూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో ముస్లీంలు నూతనంగా నిర్మిస్తున్న గౌసియా జామియా మస్జిద్‌కు మత గురువులతో పాటు ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్, బాబె ఎ బాగ్దాద్ షరీఫ్ నఖీబుల్ ఔలియా హజరత్, ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా ఖాద్రీ బొగ్దాది బాబా (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో రెండో పీఠాధిపతి, సజ్జాద నషీన్ పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాద్రీ, సాబ్రీ గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని భక్తి శ్రద్దలతో ఖురాన్ పఠనంతో పవిత్ర శంకుస్థాపన



కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ ముస్లీం సోదరులు మస్జిద్‌లలో నమాజ్ నిర్వహిస్తూ, దైవచింతనలో గడుపుతూ ఆధ్యాత్మిక శోభను తీసుకొనిరావాలని కోరారు. మస్జిద్‌లలో ఎటువంటి రాజకీయ సమావేశాలు, ఇతర వాటికి వినియోగించకూడదని కేవలం 5 పూటల నమాజ్, ఖురాన్ పఠనం, మత గురువులు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు మాత్రమే పరిగణలోకి తీసుకొని ప్రశాంత వాతావరనం, శాంతి, పరమత సహనం, ప్రేమతత్వంతో మెలుగుతూ మానసిక ప్రశాంతత పొంది ఇహపరలోకాల్లో ముక్తి పొందాలని వీరు ముస్లీం సమాజాన్ని, ముఖ్యంగా యువతకు ఉద్బోదించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జుజ్జూరు, చీమలపాడు గ్రామాలకు చెందిన బాబా వారి భక్తులు తౌసిఫ్‌రజా, ఎండి బషీర్, యాసీన్, పుల్లన్న కుల, మతాలకతీతంగా పాల్గొని పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ దీవెనలు పొందారు. నందిగామ గవర్నమెంట్ ఖాజీ అహ్మద్ ఖలీల్ రజ్వీ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

## విశాఖలో గ్లోబల్‌టెక్ సమ్మిట్ ప్రారంభం

**చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**



విశాఖపట్టణంలో గురువారం ఉదయం రాష్ట్ర ప్రభుత వ్ంం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్‌టెక్ సమ్మిట్‌ను విశాఖజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. ఈ సమ్మిట్‌లో వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**బాపట్ల,ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** ప్రతి పౌరుడు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి విజయకృష్ణన్ తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ.జిల్లా సంయుక్త కలెక్టర్ లతో గురువారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసే ధనం,మద్యం,ఇతర బహుమతులు పంపిణిని అధికారులు అరికట్టాలన్నారు.ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోనే విధంగా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజాస్వామ్య బధ ంగా శాసన మండలి ఎన్నికలు జరగాలన్నారు. దీనికోసం ఎన్నికల మార్గదర్శకాలను అధికారులు అనుసరించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎట్టి పరిస్థితులలో ఓటర్లను ప్రభావితం చేయకుండా అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు.బాపట్ల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించడానికి సిఎమ్‌సిఆర్ ను కూడా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు.ఈ నెల 17వ తేది నుంచి టోల్‌ఫ్రీ నెం 9505046500 అందుబాటులో ఉంటుందన్నారు.ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారిగా చీరాల ఆర్డీఓ సరోజిని వ్యవహరిస్తారన్నారు.ఈ నెల 23వ తేదితో నామినేషన్‌ల స్వీకరణ తేది ముగుస్తుందన్నారు. శాసనమండలి ఎన్నికలకు 200 మంది పోలింగ్ సిబ్బ ందిని తక్షణమే నియమించాలన్నారు. ఎన్నికల పర్యవేక్షణ కోస ం 13 ఫ్లయింగ్ స్వాడ్‌లను నియమించామన్నారు.ఈ నెల 17వ తేది నుంచి అ బృందాలు విదులు నిర్వహిస్తాయన్నారు.ముఖ్యంగా 13 మండలాల్లోని చెక్‌పోస్టుల వద్ద స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీమ్‌లు ఏర్పాటు చేయాలని ఎస్పీ వకుల్ జిందాల్‌ను అదేశించారు.శాంతిభద్రత పరిరక్షణ కోసం మండలాలవారిగా ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే ఎక్సైజ్ స్పెషల్ ఎన్‌ఫోర్ స్మెంట్ బ్యూరో టీమ్‌లు మూడు,ఆడిట్ టీమ్‌లను నియమించటం జరిగిందన్నారు.ఎన్నికలు జరిగే 13 మండలాలలకు నియమించిన నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్ధవంతంగా అమలు చేయడానికి అధికారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల కోసం బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పత్రాలను అదికారులు సిద్దం చేయాలన్నారు.పోలింగ్ బూత్‌లలో కనీస సౌకర్యాలు ఏర్పాటుపై సంబందిత అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపద్యంలో అధికారులు అప్రమత ్తంగా ఉండాలన్నారు. శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కల్గకుండా పోలీస్ అధికారులతో ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు.పంచాయితీలలో కమీటలను ఏర్పాటు చేసుకునే బాధ్యత ఎమ్‌పిడిఓలదే నన్నారు.మున్సిపాలిటీలకు ప్రత్యేక కమీటీలను ఆయ కమీషనర్లు నియమించుకోవాలన్నారు. ఎన్నికలు సజావుగా సాగడానికి ప్రణాళికలు రూపొందించుకుని నిరంతర పర్యవేక్షించాలని అమె తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,జిల్లా సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ చాంబర్‌లో అత్యవసర సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

## నవరస భరితంగా గోదా కళ్యాణం కూచిపూడి నృత్యరూపకం



**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్ స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికగా కళావిపంచి ఆధ్వర్యంలో విశ్రాంత తెలంగాణా రాష్ట్రప్రభుత్వ సంచాలకులు 71వ జన్మదిన సందర్భంగా డాక్టర్ సజనీ వల్లభనేని,నాట్యరత్న రమణి సిద్ధి శిష్యబృందం గోదా కళ్యాణం (అముక్తమాల్యద) కూచిపూడి నృత్యరూపకం నవరస భరితంగా ప్రదర్శించి కళాభిమానుల మన్ననలను పొందారు.తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య అతిథులు,సంస్థ వారు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు వల్లూరి జయప్రకాష్ నారాయణ,సభాధ్యక్షులుగా కళాపోషకులు నూతలపాటి తిరుపతయ్య,గౌరవాతిధి చైర్మన్ జి.వి.ఆర్.ఫౌండేషన్ గుదిబండి వెంకటరెడ్డి,విశిష్ట అతిథులుగా రామరాజు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు,కేంద్ర సెన్సార్‌బోర్డు సభ్యులు కథక్ అంజుబాబు,అధ్యక్షులు,తార ఆర్ట్స్ అకాడమీ సంకె రాజేష్ తదితరులు పాల్గొని వి శ్రాంత డాక్టర్ కె.వి.రమణ ఐఎఎస్ 71వ జన్మదిన పురస్కారాలను చైర్మన్ జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ గుదిబండి వెంకటరెడ్డి మరియు ఏండి శర్మ గ్రూప్ ఎర్రమల్లి పవన్‌కుమార్‌లకు అందించి ఘనంగా సత్కరించారు.ముఖ్యఅతిథి మాట్లాడుతూ పురస్కార గ్రహీతలు చేస్తున్న అనేక సామాజిక,కళారంగ సేవలు అత్యంత అభినందనీయమన్నారు.అలాగే ఇటువంటి అద్భుతమైన కూచిపూడి నృత్య కార్యక్రమాన్ని అందించిన విపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావును అభినందించారు.అతిథులు కళాకారులను,టెక్నిషియన్లును ఘనంగా సత్కరించారు.కార్యక్రమాలను డి.తిరుమలేశ్వరరావు,జి.మల్లికార్జునరావు,జివిజి శంకర్ తదితరులు పర్యవేక్షించారు.

## 19న బి.ఆర్.స్టేడియంలో టెన్నిస్ పోటీలు

**గుంటూరు స్పోర్ట్స్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :**

గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అండ్ గ్లోబల్ స్పోర్ట్స్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదిన బి.ఆర్.స్టేడియం టెన్నిస్ కోర్టు,గుంటూరులో బోయ్స్ అండర్-12,16 సింగిల్స్ మరియు అండర్-16బాలుర డబుల్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ స్పోర్ట్ స్ ఫౌండేషన్ కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఈనెల 18వ తేదీ సాయంత్రం 5గంటలో ్లపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.ఎంట్రీలు వాట్సాప్ ద్వారా 8143783299,9553335375 పంపాలని కోరారు.

## మలబార్ ఉద్యోగుల రక్తదానం

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** మలబార్ 9వ వార్షికోత్సవం సందర ్భంగా గురువారం స్థానిక లక్ష్మీపురంలోని మలబార్ షోరూమ్‌లో ఉదయం 11నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు రక్తదాన శిబిరాన్ని ప్రజ్వల కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ అండ్ రెడ్‌క్రాస్ సంస్థతో కలసి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ నిర్వహించింది.రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ షోరూమ్ ఉద్యోగులు రక్తదాన కార్యక్రమం చేయడం జరిగింది.ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇతివృత్తం రక్తదానం చేయడం ఐకమత్యానికి చిహ్నం ఈ ఉద్యమంలో చేరండి మరియు ప్రాణాలను రక్షించండి,అనే అంశానికి బలం చేకూర్చేలా రక్తదాతల సంఖ్యను పెంచే ఆవశ్యకతపై దృష్టి సారించింది.బాధ్యతాయుతమైన వ్యాపార సంస్థ గా మలబార్,సామాజిక సేవా కార్యక్రమాలకు తమ లాభాల్లో 5శాతం స్వచ్ఛంద,దాతృత్వ కార్యకలాపాలకు కేటాయిస్తుందని పేర్కొన్నారు.వైద్యం,పర్యావరణ పరిరక్షణ,గృహ నిర్మాణం,విద్య ,మహిళా సాధికారత వంటి ముఖ్యమైన రంగాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంపై మలబార్ గ్రూపు దృష్టి సారిస్తుందన్నారు.కార్యక్రమంలో స్టోర్ డైరెక్టర్ నదీర్,మార్కెటింగ్ మేనేజర్ గోపికిరణ్,మరియు గౌరు శిరీష ప్రజ్వల కమిటీ రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.


భారత ప్రభుత్వము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
ఫోన్ నెం. 0891-2957045, ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

**ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు**

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

R.P. No. 457/2018 in O.A. No. 341/2017

(1) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విశాఖపట్నం వర్సెస్ మెస్సర్స్ అగ్రి గోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ మరియు ఇతరులు మధ్యనున్న ఒ.ఎ.నెం.341/2017 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19 (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ వారిచే రికవరీ సర్టిఫికెట్ 04.06.2018 తేదీన జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన (i) లోన్ అకౌంట్ నెం.106702000002244 క్రింద రూ. 12,85,55,031/- + 16.25% చొప్పున తదుపరి వడ్డీ, (ii) లోన్ అకౌంట్ నెం.106703281400001 క్రింద రూ. 32,29,25,974/- + 16.65% చొప్పున తదుపరి వడ్డీ, (iii) లోన్ అకౌంట్ నెం.106703281400002 క్రింద రూ. 2,27,61,091/- + 16.65% చొప్పున తదుపరి వడ్డీ, (iv) లోన్ అకౌంట్ నెం.106703281400003 క్రింద రూ.4,95,96,374/- + 16.65% చొప్పున తదుపరి వడ్డీ కలిపి మొత్తం రూ.52,38,38,470/- (అక్షరాల యాభై రెండు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై రూపాయలు) మరియు తేది. 10.06.2022న జరిగిన వేలంలో ఐటమ్ నెం. 1 నుండి 109 వరకు రూ. 5,70,13,586/- అమ్మగా వచ్చిన సొమ్ము మినహాయించగా మిగిలిన మొత్తంతో పాటు భవిష్య వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.457/2018 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) మెస్సర్స్ అగ్రి గోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ ఎ ఉదయ భాస్కర రావు, ఫ్లాట్ నెం.6, #40-6-3, పాత రెవెన్యూ కాలనీ, నిమ్మగడ్డ, సోమశంకర రావు వీధి, లబ్బీపేట, విజయవాడ-520010 లేదా #40-1-21/21, 4వ అంతస్తు, కేథలిక్ కాంప్లెక్స్, ఎమ్.జి. రోడ్డు, విజయవాడ-520010 లేదా డి. నెం. 40-6-3, ఫ్లాట్ నెం.6, బోయపాటి బిల్డింగ్, ఫార్చ్యూన్ మురళి పార్క్ రోడ్డు, లబ్బీపేట, విజయవాడ-520008.

(CD-2) మెస్సర్స్ అగ్రి గోల్డ్ ఫుడ్స్ అండ్ ఫార్మ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, మునుపు మెస్సర్స్. అగ్రి గోల్డ్ ఫార్మ్స్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్: ఎమ్ భానోజి రావు, # 40-1-21/21, 4వ అంతస్తు, కేథలిక్ కాంప్లెక్స్, ఎమ్.జి. రోడ్డు, విజయవాడ-520010 లేదా ఫ్లాట్ నెం.107, మెరిడియన్ సీ పెర్ల్ అపార్ట్‌మెంట్స్, వాల్తేరు క్లబ్ దగ్గర, విశాఖపట్నం-530002.

(CD-3) మెస్సర్స్ అగ్రి గోల్డ్ ఫార్మ్ ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత సంతకందారు/ఛైర్మన్, ఎ.వి.ఆర్ రావు, 40-1-21/3, సూర్య టవర్స్, 1వ అంతస్తు, ఎమ్.జి. రోడ్డు, విజయవాడ-520010.

(CD-4) ఎ.వి. రామారావు, తండ్రి: ఎ.వి. అప్పారావు, హెచ్.నెం.23-53-39, ఎ.ఎస్. రావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520011.

(CD-5) శ్రీమతి. ఎ. అలివేలు మంగతాయి, భర్త: ఎ.వి. రామారావు, హెచ్.నెం. 23-53-39, ఎ.ఎస్. రావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520011.

(CD-6) ఎ.వి.ఎస్.ఎన్. రావు, తండ్రి: ఎ.వి. అప్పారావు, వ్యాపారి, హెచ్.నెం. 23-53-39, ఎ.ఎస్. రావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520011.

(CD-7) ఎ. ఉదయ భాస్కర రావు, తండ్రి: ఎ.వి. అప్పారావు, హెచ్.నెం. 23-53-39, ఎ.ఎస్. రావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520011.

(CD-8) ఎ.వి. శివరామ్, తండ్రి: ఎ.వి. అప్పారావు, 408, తాజ్ ఎన్‌క్లేవ్, రోడ్డు నెం.1, లకిడీకాపూల్, హైదరాబాద్, తెలంగాణ

(CD-9) ఎ సీత రామారావు, తండ్రి: ఎ.వి. అప్పారావు, వ్యాపారి, 408, తాజ్ ఎన్‌క్లేవ్, రోడ్డు నెం.1, లకిడీకాపూల్, హైదరాబాద్, తెలంగాణ.

(CD-10) ఎ.హెచ్.ఎస్.వి ప్రసాద్, తండ్రి. ఎ.వి. అప్పారావు, ఫస్ట్ లేను, రామలింగేశ్వర నగర్, విజయవాడ.

(3) 31.01.2023 తేదీ నాటికి మొత్తం బకాయి రూ. 104,39,38,690/- (తేదీ 31.01.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు కలిపి మొత్తమును పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించబడినది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించబడినది. వేలం తేదీ, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొదలైనవి దిగువ సూచించబడినవి.

**వేలం తేది: 27-03-2023 ఆన్‌లైన్ బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 23-03-2023, సా॥ 4 గం.ల వరకు**

| షెడ్యూలు | ఆస్తి విస్తీర్ణం | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము | బిడ్‌పెంపుదల | వేలం సమయం* |
|---|---|---|---|---|---|
| షెడ్యూలు యొక్క ఐటెం నెం. 110 | 611 చ॥గ॥ లోని సెల్లార్, గ్రౌండ్ మెజనీన్, 1వ అంతస్తు, 2వ అంతస్తులు గల ఆర్‌సిసి బిల్డింగ్ | రూ. 6,50,00,000 | రూ.65,00,000 | రూ. 1,00,000 | ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు |

* వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించబడినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించబడినది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఎఆర్ఎమ్‌బి ఇ-ఆక్షన్ కలక్షన్ అకౌంట్ నెం.257902000002579, IFSC Code:IOBA0002579, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విశాఖపట్నం వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ఫ్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 24-03-2023 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ గాటి కృష్ణ పాణిగ్రాహి, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8328966063/9652255115), బ్రాంచ్ ల్యాండ్‌లైన్: 0891-2502641, బ్రాంచ్ ఇ-మెయిల్ ఐడి: iob2579@iob.in వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెందిన పిదప వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

**షెడ్యూలు ఆస్తి వివరములు**

విశాఖపట్నం, అల్లిపురం వార్డు, వార్డు నెం. 13, బ్లాక్ నెం. 47, టి.ఎస్. నెం. 16778, ఫ్లాట్ నెం. 27, అసెస్‌మెంట్ నెం.18208, డి. నెం. 28-10-31 కలిగిన 630 చ॥గ॥లు లేదా 567.07 చ॥మీ॥ల స్థలంతో అందులోని సెల్లార్, గ్రౌండ్ మెజనీన్ ఫ్లోర్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్స్ కలిగిన ఆర్‌సిసి బిల్డింగ్ యావత్తు. (సేల్ డీడ్ తేది: 11-06-2001, డాక్యుమెంట్ నెం.2228/2001). హద్దులు: తూర్పు: చిత్రాలయ థియేటర్‌కు చెందిన ఆస్తి. దక్షిణం: 60 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ ప్లాజా, ఉత్తరం: వెంకటేశ్వర సినిమా థియేటర్‌కు చెందిన ఫ్లాట్ నెం.26. * వాస్తవిక విస్తీర్ణం 611 చ॥గ॥.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.14-02-2023 న జారీచేయడమైనది)

సం/- బి.ఎస్.ఎస్.వి.ఎన్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం


## ఘనంగా ఏకాదశి పర్వదినం

- త్రికోటేశ్వరుని చెంతకు తరలివచ్చిన భక్తజనం
- సందడి చేసిన బాల ప్రభలు
- స్వామివారికి కలెక్టర్,ఎమ్మెల్యే, మాజీమంత్రులపూజలు
- గిరి ప్రదక్షిణ, మెట్లపూజ, పొంగుళ్లు, కుంకుమ పూజలు.


**నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో ఏకాదశి పర్వదినం భక్తజన రంజకంగా గురువారంసాగింది. త్రికోటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారి వద్దకు వచ్చారు. అదే విధంగా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుండి యాత్రికులు కోటప్పకొండకు తరలివచ్చారు. ఏకాదశి పర్వదినం రోజున పెద్ద సంఖ్యలో కుటుంబ సమేతంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మహా శివరాత్రి పర్వదినానికి రెండు రోజులు ముందుగా వచ్చే పవిత్రమైన ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తే దైవ ఆశీస్సులు అందుతాయనే నమ్మకంతో వేల సంఖ్యలో భక్తులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదే విధంగా కొండ పై భాగంలో ఉన్న పర్యాటక కేంద్రంలో పిల్లల రాజ్యం, కాలిందిమడుగు, జింకల పార్కులు, నెమళ్ళ పార్కులు, అక్వేరియం, కుందేళ్ళ పార్కు, బ్రహ్మ విష్ణు,ముగ్గురు అమ్మల విగ్రహాల వద్ద, గణనాథుని విగ్రహం వద్ద భక్తుల సందడి అధికంగా కనిపించింది. ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ వాహనాలు పెద్ద సంఖ్యలోప్రయాణికులను కోటప్పకొండకు తరలించాయి.

**త్రికోటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు...**

త్రికోటేశ్వరునికి తెల్లవారుజాము నుండే ఆలయ అర్చకులు ప్రత్యేక అలంకరణలను, అభిషేకాలను, పూజలను ప్రారంభించారు. సాధారణ భక్త జనంతో పాటు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎస్‌సి వై రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డిఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు, ఆలయ ఇవో ప్రత్యేక పూజలకు హాజరయ్యారు. దీంతో పాటు అభిషేక మండపంలోనూ ప్రత్యేక కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. క్యూలైన్లలో భక్తులు అధిక సంఖ్యలో కనిపించారు. స్వామివారి ఉచిత దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. అదే విధంగా లడ్డు, అరిసె ప్రసాదాల కొరకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుండి ప్రారంభమైన పూజలు, అభిషేకాలు రోజు మొత్తం కొనసాగుతూనే ఉన్నాయి. అదే విధంగా మెట్ల మార్గంలో పూజా కార్యక్రమాలనుస్వామిచెంత వరకు భక్తులు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు నాగేంద్రస్వామి పుట్ట వద్ద, చెట్టు వద్ద దీపారాధనలు చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అదే విధంగా పొంగళ్ళు పొంగించి ప్రసాద వితరణ చశారు. దీంతో పాటు గొల్లభామ గుడి వద్ద, పాత కోటయ్యస్వామి గుడి వద్ద, సాలంకయ్య గుడి వద్ద ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. తొలుత భక్తులు పుణ్యస్నానాలను సాగర్ కాలువలో ఆచరించారు.





**అలరించిన బాల ప్రభలు, మొక్కుబడి ప్రభలు .....**

ఏకాదశి సందర్భంగా బాల ప్రభలు, మొక్కుబడి ప్రభలు పెద్ద సంఖ్యలో కోటప్పకొండకు ఆదివారం తరలివచ్చాయి. ప్రభల నిర్వాహకులు స్వామివారికి మొక్కు సందర్భంగా బాల ప్రభలతో పాటు మొక్కుబడి ప్రభలను పాదయాత్రతో, వాహనాలపై కొండకు తరలించారు. పట్టణ, పరిసర గ్రామాల నుండి ప్రభలు తరలివచ్చాయి. బాల, మొక్కుబడి ప్రభలతో పాటు తడిక ప్రభలను కమిటీలు కొండకు తీసుకువచ్చాయి. అదే విధంగా ప్రభలను రంగురంగుల పుష్పాలతో అలంకరించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రైతులు ఎద్దులు, పశువులు, గొర్రెలను స్వామివారి ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మెట్ల మార్గం వద్ద ఉన్న వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# వైకాపా నాయకుడు మురళికి మాతృ వియోగం

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ చింతలపూడి మురళీకృష్ణ మాతృమూర్తి చింతలపూడి పద్మావతి(70)అనారోగ్యంతో మృతి చెందారు. పద్మావతి మృతి వార్త తెలుసుకొన్న వైకాపా నాయకులు మామిళ్ళపల్లి వెళ్ళి పద్మావతి మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ చింతలపూడి మురళీకృష్ణకు ఫోన్ చేసి పద్మావతి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం వ్యక్తం చేసినవారిలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ షేక్ సుఫియా, మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు, వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి డక్కుమళ్ళ రవి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా, షేక్ సుల్తాన్, కొండిబోయిన బ్రహ్మయ్య, మర్రెడ్డి సురేందర్‌రెడ్డి, బీసీసెల్ మండలాధ్యక్షుడు దొంతిబోయిన నాగేశ్వరరావు తదితరులున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# మూడు రాజధానులే మా నినాదం

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** మూడు ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా తమ పార్టీ ముందుకు సాగుతుందని, ప్రజలంతా మూడు ప్రాంతాల అభివృద్ధిని కోరుకొంటున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజలను మోసం చేసేందుకు, రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు పదే పదే రాజధాని విషయంలో రచ్చ చేస్తున్నాయన్నారు. ప్రతిపక్ష పార్టీలు రాజధానిలో భూములు కొనుగోలు చేసిన బడా బాబులు, సంపన్న వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాయన్నారు. తమ ముఖ్యమంత్రి జగన్ మాత్రం రాష్ట్రంలో అత్యధిక శాతం వున్న పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. మూడు రాజధానుల నినాదంతోనే 2024లో ఎన్నికలు వెళ్తామన్నారు. వాస్తవాలను ప్రలజకు తెలియజేయలేని ప్రతిపక్షాల వల్లే రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. రాష్ట్ర విభజన చట్టం, శివరమకృష్ణన్ కమిషన్ ప్రకారం మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలని, ఒకే ప్రాంతం అభివృద్ధి జరిగితే ఎప్పటికైనా మిగిలిన ప్రాంతాల నుంచి తిరుగుబాటు వస్తుందని తెలియజేయడం జరిగిందన్నారు. అయితే నాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శివరామకృష్ణన్ కమిషన్‌ను తొక్కిపెట్టి మునిసిపల్ మంత్రి నారాయణ నేతృత్వంలో ఒక కమిటీని వేసి అమరావతిని రాధానిగా ప్రకటించి, పెద్ద ఎత్తున భూమలు కొనుగోలు చేశారన్నారు. ఇప్పటికే విశాఖ అభివృద్ధి చెందుతుందని, చాలా తక్కువ నిధులతో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. సుమారు 10వేల కోట్ల లోపు ఖర్చు చేస్తే విశాఖ తక్కువ కాలంలో ఎక్కువ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇలాంటి విషయాలను ప్రజలకు వివరించకుండా ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ప్రతిపక్షానికి హితవు పలికారు. ఉమ్మడి మద్రాసు రాజధానిగా ఉన్నప్పుడు, ఆ తర్వాత హైదరాబాదు రాజధానిగా ఉన్నప్పుడు అక్కడ చేసి అభివృద్ధి, ఆ తర్వాత పరిణామాలను గమనిస్తే నూతన ఏపికి మూడు ప్రాంతాల అభివృద్ధి జరగాల్సి ఉందన్నారు. అందుకనే వైకాపా పరిపాలనా రాజధానిగా విశాఖ, న్యాయ రాజధానిగా కర్నూలు, శాసన రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు కృతనిశ్చయంతో, శక్తివంచన లేకుండా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మూడు ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను ముందుకు తీసుకెళ్ళడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సమావేశంలో నాగసూరి ప్రతాప్‌బాబు, వట్టిప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ సైపుల్లా, షేక్ మహమ్మద్(మాము) తదితరులున్నారు.




# సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్ళించిన వైకాపా

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సబ్‌ప్లాన్‌ను తీసుకొచ్చి అమలు చేస్తే, ప్రస్తుతం సీఎం జగన్మోహనరెడ్డి మాత్రం వారికి సంబంధించిన నిధులను దారిమళ్ళించి ఆయా వర్గాలకు తీరని అన్యాయం చేశారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. నిడుబ్రోలులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు ఎక్కువ ఏ ప్రాంతంలో ఉంటే ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పోస్టు గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను తీసివేసిన ఘనత కూడా జగన్మోహనరెడ్డిదేనన్నారు. జగన్మోహనరెడ్డి అనాలోచిత నిర్ణయం వల్ల చాలా మంది ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు చదువును కోల్పోయారన్నారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు ఆయా సామాజిక వర్గాల అభ్యున్నతికి స్వయం ఉపాధి రుణాలు ఇవ్వడం, వ్యవసాయ యంత్రాలు, యంత్ర పరికరాలు, ఇతర పనిముట్లను 75శాతం సబ్సిడీపై అందించామన్నారు. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల కోసం అంబేద్కర్ విద్యాదీవెన ఉంటే ఆ పథకాన్ని పేరు తీసేసి జగనన్న విద్యాదీవెన అని పెరు పెట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల కోసం పోరాడుతున్నవారిపై జగన్ ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. అనేక పాఠశాలలను ఇతర పాఠశాల ల్లో కలపడం ద్వారా దళితవాడల్లో ఉన్నటువంటి స్కూల్స్ కొన్ని మూతపడ్డాయన్నారు. దీంతో ఆయా వర్గాలకు చదువు దూరమైందన్నారు. అందరూ చదువుకోవాలన్న అంబేద్కర్ ఆశయానికి జగన్మోహనరెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. గృహనిర్మాణ పథకం కింద ఇళ్ళు కట్టుకొన్నవారికి రూ.2.50లక్షలు చెల్లించి రూ.3.50లక్షలు చెల్లించినట్లు బోర్డులు పెట్టి ప్రజలను మోసంచేస్తున్నారన్నారు. ఇలాంటి కుటిలమైన వాటికి పాల్పడుతున్న జగన్మోహనరెడ్డి పాలనకు చరమగీతం పాడాలని అందుకోసమే ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. ప్రజలంతా ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపికి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. సమావేశంలో నన్నపనేని ప్రభాకరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, సుఖవాసి సుధీర్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.



# మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్ళాలి

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధిలో ముందకు తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి భవనం పద్మలీల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రధాన్యతా క్రమంలో ముందుకు తీసుకెళ్ళాలన్నారు. రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా జ్వరాలు వ్యాప్తి చెందకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు నిధులు ప్రభుత్వం కేటాయించిందని, కొన్ని గ్రామాల్లో ఇప్పటికే చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఎస్టిమేట్లు వేయడం జరిగిందన్నారు. త్వరలో పనులన్నీ ప్రారంబించి పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో అవసరమైన ప్రాంతాల్లో చేతి పంపులు వేయాలన్నారు. ఇంటి నివేశనస్థలం పొందిన ప్రతి లబ్దిదారుడు ఇంటి నిర్మాణం చేసుకొనే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు వారిలో చైతన్యం తేవాలన్నారు. పట్టా పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం చేపట్టినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అధ్యక్షత వహించిన ఎంపిపి భవనం పద్మలీల మాట్లాడుతూ ప్రతి శాఖ అంకితభావంతో, చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. సచివాలయాల పనితీరు మెరుగుపడాలన్నారు. అధికారులు సచివాలయాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ పనితీరును గాడిలో పెట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకొనే విధంగా ఆయాశాఖల అధికారులు శ్రద్ధపెట్టాలన్నారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను వివరించారు. సమావేశంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ భీమవరపు విజయలక్ష్మి, సర్పంచులు, ఎంపిటిసిలు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# సైన్సు ప్రయోగాలపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలి

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** విద్యార్థులు సైన్సు ప్రయోగాలపట్ల అవగాహన పెంచుకోవడంతోపాటు మక్కువతో ప్రయోగాలని నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. ఈ నెల 14,15తేదీల్లో గుంటూరులోని సెయింట్ ఇగ్నిషియస్ బాలికల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పఠాన్ అమ్రీన్ తయారు చేసిన నమూనా రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాజకుమారి విద్యార్థిని అభినందించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాఠశాలల బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో పాఠశాలల్లో అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకొని విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రస్థాయిలో ఎంపికై విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుద్రపాటి వసుంధరాదేవి, గణిత ఉపాధ్యాయుడు, గైడ్ టీచర్ టి.సాంబశివరావు, టి.శ్రీనివాసరావు, తాటి నరేష్‌లు అభినందించారు.



# విజ్ఞాన్ మహోత్సవ్‌లో హీరో కార్తికేయ సందడి

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:**

చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్-2023లో భాగంగా రెండో రోజు ప్రముఖ సినీ హీరో కార్తికేయ గురువారం తన బెదురులంక 2012 సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సందడి చేశారు. కార్యక్రమంలో హీరో కార్తికేయతో పాటు హీరోయిన్ నేహాశెట్టి పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ హీరో కార్తికేయ మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా కొత్తగా ప్రయత్నించాలంటే గ్రాడ్యుయేషన్ సమయమే సరైందన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి ఉన్నత స్థానాలను అధిరోహిస్తే ఇదే మహోత్సవ్ కార్యక్రమానికి మీరు ముఖ్య అతిథులుగా రావొచ్చన్నారు. ఆ దిశలో విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఆ తర్వాత విద్యార్థులందరూ బెదురులంక-2012 సినిమాను ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఈ సినిమా తన మనసుకు బాగ దగ్గరైన సినిమాయని తెలియజేశారు. ఆర్‌ఎక్స్100 సినిమాను మించిన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరోహిన్ నేహాశెట్టి మాట్లాడుతూ ఈ సినిమాలో కామెడీ, యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషన్స్, డ్రామా ప్రేక్షకులందరికీ నచ్చుతాయన్నారు. ఈ సినిమాలో తన పాత్ర ఇప్పటి వరకు చేసిన పాత్రల కంటే వైవిధ్యభరితమైందన్నారు. ఈ సినిమా తర్వాత నన్ను అందరూ డీజే టిల్లు సినిమాలో రాధిక పాత్రను మరిచి బెదురులంక చిత్ర అని పిలుస్తారని వెల్లడించారు. అనంతరం బెదురులంక-2012సినిమా హీరో కార్తికేయ, హీరోహిన్ నేహాశెట్టి విద్యార్థులతో సెల్ఫీలు దిగారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

### -జనసేన పార్టీ వ్యవహారాల కమిటి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:**

కార్యకర్తలకు అండగా ఉంటే పార్టీ ఒక్క జనసేన పార్టీ మాత్రమేనని ఆ పార్టీ వ్యవహారాల కమిటి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. పట్టణంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త వల్లంశెట్టి భరత్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. భరత్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకొని పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. పార్టీకి అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు ఎప్పుడూ మంచి స్థానం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో కూడా వల్లంశెట్టి భరత్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొంటామన్నారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో జనసేన అధికారాన్ని చేపట్టబోతుందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించే సత్తా ఒక్క జనసేనకు మాత్రమే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. వల్లంశెట్టి భరత్ కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు బోని పార్వతీనాయుడు, దేశంశెట్టి సూర్య, అప్పారావు, నాగభూషణరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎండుతెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి

### - హార్టికల్చర్ అధికారి ఉష

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** గత వారం రోజుల నుంచి ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతుండడంతో తమలపాకు తోటల్లో ఎండు తెగులు పెరగడాన్ని గుర్తించినట్లు ఉద్యాన అధికారి ఉష తెలిపారు. మండలంలో మొత్తం 360ఎకరాలలో తమలపాకు సాగు జరుగుతుందన్నారు. వేసవి కాలంలో(మార్చి,ఏప్రిల్,మే) నెలల్లో మూడు, నాలుగు రోజులకొకసారి తడి ఇవ్వాలన్నారు. నీరు పెట్టే కాలువలు, మురుగు నీరు పోయే కాలువలను చూసుకోవాలన్నారు. సాలు పొడవు ప్రతి 8నుంచి 10మీటర్లలో ఒక పులక కాలువ ఉండేలా చూసుకోవాలన్నారు. ఆకులపై గుండ్రటి గోధుమ రంగు మచ్చలుగానీ, గాఢ మరియు లే గోధుమ రంగు వలయాలతో మచ్చలు వచ్చి నల్లగా మారుతాయన్నారు. మచ్చలు వున్న ఆకుల నుంచి శిలీంద్రము భూమిలో చేరి వృద్ధి చెందుతుందన్నారు. తీగమీద తెగులు లక్షణాలు కనిపించే నాటికి చాలా ముందుగానే శిలీంద్రం ఆశిస్తుందన్నారు. తెగులుతీగ మొదట్లో ఆశించినప్పుడు వేర్లు గోధుమ రంగు నుండి నల్లగా మారి కుళ్ళుతాయన్నారు. దీని నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా తెగులు ఆశించకుండా నివారించుకోవాలన్నారు. నివారణకు తెగులు సోకిన ఆకులను, తీగలను ఏరి కాల్చి వేయాలన్నారు. మొదటి సంవత్సరం తోటల్లో తెగులు లక్షణాలు కనిపించినప్పటి నుంచి నవంబరు నుండి ఫిబ్రవరి వరకు తప్పని సరిగా నెలకొకసారి బోర్డో మిశ్రమాన్ని ఎకరాకు 40కిలోల మైలతుత్తం, 40కిలోల సున్నం చొప్పున నాలుగువేల లీటర్ల నీటిలో కలిపి పాదుల్లో పోసుకొని, బోర్డు మిశ్రమాన్ని 15రోజులకు ఒకసారి ఎకరాకు 200లీటర్లు ఆకులపై పిచికారి చేయాలన్నారు. 2వ సంవత్సరం తోటల్లో కూడా బోర్డో మిశ్రమాన్ని ఆగస్టు నుండి సెప్టెంబరు వరకు వాడాలన్నారు. విత్తనశుద్ధి చేసుకన్నట్లయితే తెగులు ఆశించకుండా కాపాడుకోవచ్చన్నారు.



**బోర్డో మిశ్రమమం తయారు చేసే విధానం:**

ముందుగా రెండు మట్టి/ప్లాస్టిక్/సిమెంట్ పాత్రలలో ఒక్కొక్కదానిలో 100లీటర్లు చొప్పున నీటిని తీసుకోవాలి. ఒకదానిలో మెత్తగా పొడిచేసిన ఒక కిలో మైలతుత్తును వేసి పూర్తిగా నీటిలో కరిగేలా కర్రతో కలపాలి. రెండవ దానిలో 100లీటర్లు నీటిలో ఒక కిలో పొడి సున్నం వేసి అదే విధంగా కలపాలి. రెండూ పూర్తిగా కరిగిన తర్వాత మైలతుత్తు ద్రావణంను నెమ్మదిగా సున్నం ద్రావణంలో కర్రతో కలుపుతూ పోయాలి. సున్నం ద్రావణాన్ని మైలతుత్తం ద్రావణంలో పోయరాదన్నారు. ఈ విధంగా తయారు చేసిన మిశ్రమాన్ని ఇనుప బేలడును గానీ, కొడవలిని కానీ రెండు నిముషాలు ముంచి పరీక్ష చేయాలన్నారు. ఇనుప బ్లేడు మీద రాగి రంగు మచ్చలు ఏర్పడినట్లయితే మిశ్రమములో మైలతుత్తం ఎక్కువ ఉన్నదని తెలుస్తుందన్నారు. కాబట్టి మరికొంచెం పొడి సున్నం కలిపి కలియబెట్టి మరలా పరీక్ష చేయాలన్నారు. మిశ్రమములో మైలతుత్తం ఎక్కువగా లేదని నిర్ధారణ చేసుకొన్న తరువాత ఆ మిశ్రమాన్ని తీగచుట్టులపై పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ అభివృద్ధి

**కర్లపాలెం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :** రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ అభివృద్ధి అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికేదక్కుతుందని మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి అన్నారు. మండల పరిదిలోని గణపవరం గ్రామంలో గురువారం నిర్వహించిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో కోనా ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పూర్తి స్థాయిలో కృషి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా రాష్ట్ర ప్రజలకు వైఎస్ జగన్ అందించారన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిపొందినవారేనన్నారు. అనంతరం గత మూడు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు కరపత్రాల రూరంలో అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తాజ్‌ఎంపిటీసి అసీఫ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# తెదేపాలోకి పలువురు చేరిక

**పిట్టలవానిపాలెం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :**

బాపట్ల నియోజకవర్గం లో పిట్టలవాని పాలెం మండలంలో వైసిపి నాయకులు టిడిపిలోకి చేరారు. మండల పరిదిలోని సంగుపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ పార్టీ నాయకులు బుద్దం సుబ్బారావు గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరే ంద్ర వర్మ అధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అ పార్టీలో జరుగుతున్న అన్యాయాలను సహించలేక తాను తెలుగుదేశం పార్టీ విధివిధానాలు నచ్చి టిడిపిలో చేరుతున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మకు మద్దతు గా తాను పనిచేస్తానని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన సుబ్బారావును నరేంద్రరవ్మ పార్టీ కండువా కప్పిసాదరంగా అహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం, సంగుపాలెం నాయకులు, పాల్గొన్నారు.



# దివ్యాంగురాలు రాణి హత్యకేసులో ముద్దాయిని కఠినంగా శిక్షించాలి

**బాపట్ల, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :**

దివ్యాంగురాలు రాణి హత్యకేసులో ముద్దాయిని కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు అధిశేషు అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గొగిన అదిశేషు మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి జగన్ ఇంటి సమీపంలో దివా ్యంగురాలిని హత్య చేస్తే ముఖ్యమంత్రి కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. జగన్ ప్రభుత్వంలో దివ్యాంగుల పై దాడులు పెరిగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ దివా ్యంగుల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన సచివాలయం ప్రారంభం

**కర్లపాలెం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :**

కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో పంచాయితీ వార్డు మెంబర్ పులుగు నాగరాజు రెడ్డి స్వచ్ఛ అంధ్ర నిధులతో నిరి ్మంచిన స్వచ్ఛాయం ను గురువారం కోనా రఘుపతి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఏఈ దిలీప్‌కుమార్, ఎంపిటీసి అధిలక్ష్మి, మాజి ఎంపిటీసి అమోస్,, మందపాటి పరమానందకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నారైలోని శ్రీధన్వంతరీ స్వామి దేవస్థానం 18వ వార్షికోత్సవ మహోత్సవం

**మంగళగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లోని శ్రీ ధన్వంతరి స్వామి దేవస్థానం 18వ వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా జరిగింది. స్వామివారికి 108కలశాలతో పూజా కార్యక్రమం, వేద మంత్రాల మధ్యన అభిషేకం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ఫెస్టివల్ కమిటీ కో-ఆర్డినేటర్స్ డాక్టర్ శివప్రసాద్ ,డాక్టర్ స్వప్న, ఇతర విభాగాధిపతులు వైద్యవిద్యార్థులు, సిబ్బంది పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.



# 9వ రోజుకు చేరిన కాంగ్రెస్ పాదయాత్ర

**తాడేపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల మండలంలోని కొండూరు మంచికలపూడి తుమ్మపూడి, చిలువూరు కంఠంరాజు తదితర గ్రామాల్లో కా ంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో 9వ రోజు కాం గ్రెస్ పాదయాత్ర నిర ్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీచేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. మన రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేకహోదా విశాఖ రైల్వేజోన్ ఇవ్వకుండా మోసం చేశారన్నారు. దేశంలో రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎస్‌కె సలీమ్, కాంగ్రెస్ పార్టీ దుగ్గిరాల మండల అధ్యక్షుడు కుప్పాల శ్రీరామ్మూర్తి, తాడేపల్లి రూరల్ అధ్యక్షులు పి.సుభాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి సాంబశివరావు, గుడిపోటి అర్జున్‌రావు, ఎస్‌కె జల్సా, పసుపులేటి నాగయ్య, ఎస్‌కె జాన్, నాగేశ్వరరావు, షేక్ సీలార్బీ, కృష్ణచౌదరి, అల్లం శెట్టి శివనాగేశ్వరరావు, యాచావరపు గోపి, నరేంద్ర, నల్లమేకల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** ప్రశాంతత కోసం దేవాలయాలకు వచ్చే భక్తులకు అవసరమైన అన్ని వసతులను కల్పించి, దేవాలయాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఏసి గదుల నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలను అభివృద్ధి చేసి, భక్తులకు అనవరమైన సకల ఏర్పాట్లను చేస్తున్నట్లు చెప్పారు. సామాన్య, మధ్యతరగతి భక్తులను దృష్టిలో ఉంచుకొని దేవాలయాల అభివృద్ధికి పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంతో పాటు దాతలు కూడా ముందుకు వస్తే దేవాలయాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళవచ్చని చెప్పారు. అర్చకులు కృష్ణప్రసాద్, నరసింమమూర్తిలు పూజాదికార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌బాబు, యరసాని శ్రీరామమూర్తి, ఆకుల వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోల రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వైకాపా రాక్షసపాలన కొనసాగుతుంది

**- జగనాసుర రక్తచరిత్ర పుస్తకం విడుదల చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగనాసుర రాక్షసపాలన కొనసాగుతుందని ఇది ప్రజలు గమనించాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడుప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం టిడిపి రూపొందించిన జగనాసుర రక్తచరిత్ర పుస్తకాని న్ప్రతి_పాటి తన స్వగృహంలో పార్టీ నాయకులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సొంత చిన్నాన్నను చంపుకున్నారని, గుండెపోటుతో చనిపోయాడని ముందుగా జగన్నాటకం ఆడి, ఆ తరువాత హత్య జరిగిందని తేలిందని అన్నారని విమర్శించారు.



జగన్మోహన్‌రెడ్డి కుటుంబం అధికారంలో ఉన్నా లేకపోయినా సిబిఐ చూట్టూ తిరుగుతున్నారని, ఇటువంటి వారు మన పాలకులు కావటం రాష్ట్రానికి పట్టిన ఖర్మగా ఆయన అభివర్ణించారు. సొంతచెల్లిని ప్రక్క రాష్ట్రానికి తరిమివేశాడని, తల్లినికూడా సాగనంపారని విమర్శించారు. సొంతకుటుంబ సభ్యులకే దిక్కులేకపోతే ప్రజలను ఏలా పాలిస్తారని ప్రశ్నించారు. సొంత ఎజెండాతో పరిపాలిస్తున్నారే తప్ప, రాష్ట్రాన్ని గురించి కాదన్నారు. జగన్ నిజస్వరూపాన్ని గుర్తించిన ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారని, ఇదేజగన్ విశ్వరూపం అని ప్రతి_పాటి తెలిపారు. ప్రజలు సైతం గుర్తించి మన రాష్ట్రాన్ని కాపాడేందుకు అనుభవం ఉన్న చంద్రబాబునాయుడుకు పట్టం కట్టాలన్నారు. లేని పక్షంలో మరో శ్రీలంక, మరో పాకిస్తన్‌గా రాష్ట్రం మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తేళ్లసుబ్బారావు, నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, పఠాన్ సమద్‌ఖాన్, షేక్ అజారుద్దిన్, తుపాకుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# తిరునాళ్లకు వచ్చే భక్తులు తప్పనిసరిగా ఈ నిభందనలు పాటించాలి

**చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** మహ శివరాత్రి పర్వదినం ఈ నెల 18వతేదిన కోటప్పకొండకు వచ్చే భక్తులు పోలీస్‌శాఖ అమలుచేస్తున్న ట్రాఫిక్ నిభందనలు పాటించి తిరునాళ్ల విజయవంతానికి సహకరించాలని నరసరావుపేట డిఎస్‌పి విజయభాస్కరరావు గురువారం సూచించారు. తిరునాళ్ల సందర్బంగా స్వామి వారి దర్శనానికి వెళ్లే భక్తులను ఘాట్‌రోడ్‌లో అనుమతించమని తెలిపారు. ఉదయం 9గంటలనుంచి మద్యాహ్నం 3 గంటలవరకు ఈ నిభందనలు అమలుచేస్తామన్నారు. తద్వారా ఘాట్‌రోడ్‌లో వాహనాలు నియంత్రించేందుకు ఇది దోహదపడుతుందన్నారు. అదేవిధంగా విఐపి పాస్‌లు ఉన్నవారు నరసరావుపేట వైపునుంచి వచ్చేవారు పెట్లూరివారిపాలెం మీదుగా ఘాట్‌రోడ్ సమీపంలో వాహనాలు పార్కింగ్ స్ధలంలో తమ వాహనాలు నిలిపి ఆర్‌టిసి బస్సులద్వారా పైకి వెళ్లాలన్నారు. అదేవిధంగా చిలకలూరిపేట నుంచి విఐపి పాస్‌దారులు యూటి కూడలినుంచి క్రషర్ల మార్గంమీదుగా విఐపి పార్కింగ్‌స్ధలానికి చేరుకోవాలన్నారు. విఐపి పాస్‌లు కొండపైకి వెళ్లేందుకు మాత్రమేనని, దైవదర్శనానికి కాదని పేర్కొన్నారు. చిలకలూరిపేటనుంచి ప్రభలవద్దకు వచ్చే ట్రాఫిక్ యడవల్లినుంచి అట్టలప్యాక్టరి ఎదురుగా గల దారినుంచి కట్టుబడివారిపాలెం మీదుగా రావాలన్నారు. కోటప్పకొండనుంచి తిరిగి చిలకలూరిపేట వెళ్లేవారు యూటి జంక్షన్ నుంచి కట్టుబడివారిపాలెం, కమ్మవారిపాలెం మీదుగా చెరువురోడ్‌లోనుంచి చిలకలూరిపేట వెళ్లాలని సూచించారు.



# అధికారభాషా సంఘం సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన కత్తి వెంకటేశ్వర్లు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** రాష్ట్ర అధికార భాషా సంఘం సభ్యుడిగా నియమితుడైన కత్తి వెంకటేశ్వర్లు గురువారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్ధపరిధిలోని అదికార భాషా సంఘ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలుగు సాంస్క్రత అకాడమి అధ్యక్షురాలు నందమూరి లక్ష్మిపార్వతి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అధికార భాషా సంఘం మరియు తెలుగు సంస్కృత అకాడమిలు సమన్వయంతో, సమిష్టి కృషితో పనిచేసినప్పుడే తెలుగుభాష అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార బాష సంఘం ఛైర్మన్ పి విజయబాబు, నవ్యా ంధ్ర రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమిశ్రీ, ఎన్‌టిఆర్‌జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరక్టర కె వేణుగోపాలరావు, మిగతా అధికార బాష సంఘం సభ్యులు జి రామచంద్రారెడ్డి, మస్తానమ్మ, తవ్వా వెంకటయ్యలు పాల్గొన్నారు.



# జూనియర్ సైన్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో చైతన్యలిటిల్స్ విద్యార్థులు ప్రతిభ

**చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** జూనియర్ సైన్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పట్టణానికి చెందిన చైతన్యలిటిల్స్ విద్యార్డులు విశేష ప్రతిభను చూపారు. వీరిలో ఎన్ జ్ఞానశ్రీ గ్రేడ్4, డి ఆధ్యా గ్రేడ్4, కె నాగలక్ష్మి, గ్రేడ్5లను సాధించారు. వీరందరిని గురువారం పాఠశాలలో ఎర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో చైతన్యలిటిల్స్ డైరక్టర్ ఈదర వెంకటగిరిష్‌బాబు, ప్రిన్సిపల్ డివి లక్ష్మిలు అభినందించారు.



# అర్కిటెక్ట్ షేక్ జబ్బార్‌కు అల్ట్రాటెక్ సిమెంట్‌వారిచే అల్ట్రాటెక్ అవార్డు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** ఇండియన్ కాం క్రిట్ ఇనిస్టిట్యూట్ విజయవాడ కేంద్రం, మరియు అల్ట్రాటెక్ సిమెంట్‌వారు సంయుక్తంగా నిర్వహించిన ఐసిఐ అల్ట్రాటెక్ అవార్డ్స్ 2022వ సంవత్సరానికి గారు అవుట్‌స్టాండింగ్ కాంక్రిట్‌స్ట్రక్చర్ కమిర్షియల్ విభాగంలో స్పారోకాన్ ప్రిన్సిపల్ ఆర్కటెక్ట్ జబ్బార్‌చే రూపొదించబడి ప్రదర్శించబడిన రివర్‌బీచ్ రిసార్ట్ రామాపురం, చీరాల అవుట్‌స్టాండింగ్ కాంక్రిట్ స్ట్రక్చర్ కమర్షియల్ విభాగంలో ఎంపిక చేయబడింది, దీనికిగాను ఆర్కిటెక్ట్ జబ్బార్‌ను విజయవాడ నోవాటెల్ హోటల్‌లో ఘనంగా సత్కరించి అవార్డును అందచేశారు. కాగా అవార్డు అందుకున్న జబ్బార్‌ను లోక్‌సత్తా నాయకులు మాదాసు భానుప్రసాద్, చిలకలూరిపేట లైసెన్స్‌డ్ సర్వీసెస్ అండ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ అద్యక్షులు డేవిడ్, సభ్యులు శ్యామ్, శ్రీనివాసరావు, చిలకలూరిపేట రోటరిక్లబ్ అద్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి తదితరులు అభినందించారు.



# చుక్కా విన్సెంట్‌పాల్‌కు ఘనసత్కారం

**చిలకలూరిపేట, ఫిబ్రవరి16,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ప్రముఖ సంఘసేవకులు చుక్కా** విన్సెంట్‌పాల్ ఇటీవల హర్యానా రాష్ట్రానికి చెందిన మ్యూజిక్‌బుక్ ఆఫ్ రికార్డ్‌వారు గౌరవ డాక్టరేట్ అందచేశారు. దీనిని పురస్కరించుకొని గురువారం కమీషనర్ ఛాంబర్‌లో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్, సిహెచ్ గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, టిపిఎస్ కె సునీత, ఎఇ కోటేశ్వరరావు, పారిశుధ్య అధికారి షేక్ ఇస్మాయిల్ తదితరులు సత్కరించారు.



# మోడరన్ హైస్కూల్‌లో అల్లూరి జయహే 97వ కార్యక్రమం

**చిలకలూరిపేటటౌన్, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** పట్టణంలోని మోడరన్ హైస్కూల్‌లో గురువారం చిలకలూరిపేట రోటరిక్లబ్ మాజీ అధ్యక్షుడు, సిఆర్ కళాశాల విశ్రాంతి ప్రిన్సిపల్ తోటకూర వెంకటనారాయణ అల్లూరి జయహే 97వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర, పోరాటపటిమ గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. అయనను ఆదర్శం గా తీసుకోవాలని విద్యార్డులకు సూచించారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# కోటప్పకొండపై అభివృద్ధి పనులను ప్రారంభం

**నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై రూ.47 లక్షలకు పైగా వ్యయంతో నిర్మించిన రేకుల షెడ్డును, డార్మిటరీని, నిత్య అన్నదాన మండపాలను గురువారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహదూర్, ఆలయ ఈఓ వేమూరి గోపి కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది తిరునాళ్ళకు 20 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. విశాలంగా రోడ్లు, ప్రభల రాకపోకలకు సౌకర్యాలు, భక్తుల కోసం 2 లక్షలకు పైగా వాటర్ ప్యాకెట్లు, బిస్కెట్లు, పాలు, మజ్జిగ ప్యాకెట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. భక్తులు తిరునాళ్ళకు క్షేమంగా వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని, అధికారులకు సహకరించాలని కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు విజ్ఞప్తి చేశారు.



# టిడిపి హయాంలోనే అన్నివర్గాలకు సంక్షేమం అందింది

**నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** టిడిపి హయాంలోనే అన్నివర్గాలకు సంక్షేమం అందిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలోని 31వ వార్డు పరిధిలోని బరంపేట, బైపాస్, పెద్ద మసీదు ప్రాంతాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అరవింద్‌బాబు ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా టిడిపి హయాంలో నరసరావుపేట అభివృద్ధి చెందిందని, గత మూడున్నర ఏళ్ళుగా నియోజకవర్గంలో జరుగుతుంది శూన్యమన్నారు. ప్రజలపై భారాలు పెరిగాయన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని ఓడించాలని, సంక్షేమం, అభివృద్ధిని అందించే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని డాక్టర్ అరవింద్‌బాబు కోరారు.



# కోటప్పకొండ వద్ద లక్ష్మి విజయం కళావేదిక ప్రారంభం

**నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కోటప్పకొండ వద్ద ఉన్న జలవిహార్ ఆవరణలో రాష్ట్ర గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్మించిన లక్ష్మివిజయం కళావేదికను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ విజయ్‌కుమార్‌ను అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇటువంటి వేదికలు దోహదపడతాయన్నారు. యువతకు, విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాలు, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు అవకాశం ఏర్పడుతుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# మాజీమంత్రి కాసును కలిసిన పూడా చైర్మన్ మిట్టపల్లి రమేష్

**నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డిని గురువారం పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ మిట్టపల్లి రమేష్ కలిశారు. తమ కుటుంబానికి ఎంతో అనుబంధంతో పాటు రాజకీయ గురువుగాను కాసు వెంకట కృష్ణారెడ్డిని భావిస్తామని ఈ సందర్భంగా మిట్టపల్లి రమేష్ తెలిపారు. ఆయనను సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మాజీమంత్రి కాసు కృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మిట్టపల్లి కుటుంబంతో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రమేష్‌కు పూడా ఛైర్మన్‌గా అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లాలో పట్టణాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తాయని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు ఇస్తున్నట్లు కాసు వెంకట కృష్ణారెడ్డి తెలియజేశారు.



# కోటప్పకొండకు తరలిన విద్యుత్ ప్రభలు

**- గ్రామ గ్రామాలలో ప్రత్యేక పూజలు- స్వామివారి ప్రభలకు వారుపోసి హారతులు పట్టిన మహిళలు**

**నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ వద్ద జరిగే తిరునాళ్ళ మహోత్సవానికి భారీ సంఖ్యలో విద్యుత్ ప్రభలు గురువారం గ్రామాల నుండి బయల్దేరాయి. సాంప్రదాయంగా ఎన్నో ఏళ్ళుగా ప్రభలను తరలిస్తున్న ఉప్పలపాడు, కాకాని, యల్లమంద, గురవాయపాలెం, అవిశాయపాలెం, కమ్మవారిపాలెం, మద్దిరాల, పురుషోత్తమపట్నం, అప్పాపురం తదితర గ్రామాల ప్రభల నిర్మాణ కమిటీల ఆధ్వర్యంలో ఈ ఏడాది అదే రీతిలో వెళ్తున్నాయి. ఆయా గ్రామాల నుండి ప్రభలను తరలించేందుకు ఏర్పాట్లు చేసుకున్న కమిటీ సభ్యులు ట్రాక్టర్లపై, రథాలపై, ప్రత్యేకంగా తయారు చేసిన వాహనాలపై ప్రభలను కొండకు తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు. లక్షలాది రూపాయల వ్యయంతో శ్రీ త్రికోటేశ్వరస్వామిపై ఉన్న భక్తితో ప్రభలను నిర్మించి ఎన్నో వ్యయ ప్రయాసలతో కమిటీ సభ్యులు వాటిని తరలిస్తున్నారు. ప్రత్యేకంగా కుల, మత, రాజకీయాల కతీతంగా గ్రామం మొత్తం ఒకటిగా నిలిచి ప్రభలకు వారుపోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేమంగా వెళ్ళి రావాలని త్రికోటేశ్వరస్వామి ఆశీస్సులను అందుకొని తమ గ్రామాలకు మంచి జరగాలని ఆకాంక్షిస్తూ పిల్లాపాపలు, పెద్దలు ప్రభల వెంట నడుస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురవాయపాలెం, కాకాని తదితర గ్రామాలలో ప్రభలను తరలించే కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉత్సాహ పరిచారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పలపాడు గ్రామంలో కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన విద్యుత్ ప్రభ వద్ద మహిళలు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేదుకో కోటయ్య చేదుకో అంటూ స్వామివారి స్మరణ చేస్తూ కొండకు పయనమయ్యారు. ప్రభ వద్ద మహిళలు, పురుషులు, చిన్న పెద్ద అన్న తేడా లేకుండా అందరూ పాల్గొని కొండకు తరలివెళ్ళారు.





# అమ్మవారి తిరునాళ్లకు సీల్డ్ టెండర్లు

**దుర్గి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ప్రసిద్ధి గాంచిన నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల వచ్చే 12వ తేదీన నిర్వహించనున్న దృష్ట్యా గురువారం ఆలయ ముఖ మండపంలో ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు సమక్షంలో సీల్డ్ టెండర్లు సేకరించారు. రంగులకు దిద్దేందుకు రూ. 1.40 లక్షలకు, క్యూలైన్ల ఏర్పాటుకు రూ. 1.30 లక్షలు, లైటింగ్‌కు రూ. 1.30 లక్షలకు షీల్డ్ టెండర్లు వేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి ఈవో కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



# లిడ్‌క్యాప్ శిక్షణా కేంద్రం పరిశీలన

**దుర్గి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మండలంలోని అడిగొప్పుల వద్ద ఉన్న లిడ్ క్యాంపు శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర లిడ్ క్యాప్ కార్పోరేషన్ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్, డైరెక్టర్లు బూదాల మరియమ్మ, నిర్మలా కుమారి గురువారం పరిశీలించారు. 34 ఎకరాలకు పైగా ఉన్న లిడ్ క్యాప్ శిక్షణా కేంద్రం ప్రాంతం ప్రస్తుతం 17 ఎకరాలకు చేరిందన్నారు. ఈ కేంద్రం ప్రారంభం కొరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలవనున్నట్లు చెప్పారు. పది వేల మంది దళితులకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయన్నారు. చర్మకారులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందించడమే కాకుండా రుణాలు మంజూరయ్యేలా చూస్తామన్నారు. లిడ్ క్యాప్‌నకు పూర్వ వైభవం వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.



# గడపగడపకు మన ప్రభుత్వంపై సమావేశం

**మాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మాచర్ల మండలం జమ్మలమడకలో నిర్వహించనున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంపై గురువారం గ్రామంలోని సచివాలయంలో వాలంటీర్లు, సిబ్బందితో సమావేశమయ్యారు. అనంతరం రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బూడిద శ్రీనివాసరావు, జడ్పీటీసీ మల్లుస్వామి, ఎంపీడీవో కోటేశ్వరరావు, మాచర్ల రూరల్ సీఐ సమీవుల్లా, సర్పంచ్ చౌదయ్య తదితరులు పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్ధితిలో వివాహిత మృతి

**మాచర్ల క్రైం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలం కండ్లకుంటకు చెందిన తులసీబాయి (25) అనే వివాహిత గురువారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. గ్రామానికి చెందిన మెయిలీనాయక్, తులసీబాయిలు భార్యా భర్తలు. వీరు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. కాగా గురువారం సాయంత్రం తులసీబాయి తన గృహంలోని ఆవరణలో విగతజీవిగా పడి ఉంది. గమనించిన చుట్టు పక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీహరి తన సిబ్బందితో అక్కడకు చేరుకొని పరిశీలించారు. మృతురాలి మెడపై గాయాలుండడంతో అనుమానాస్పద మృతిగా బావిస్తున్నారు. కాగా మృతురాలి భర్త కనిపించడం లేదని సమాచారం.

# విశాలాంధ్ర గ్రంథాలయం ప్రారంభం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** విశాలాంధ్ర సంచార గ్రంథాలయాన్ని గురువారం ఎస్.ఐ. రఘుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాం ధ్ర పుస్తకాలు విజ్ఞాన సముదాయాలు అని అన్నారు. పుస్తక పఠనంతో ఎన్నో విషయాలపై అవగాహన పెంచుకోవచ్చన్నారు. పుస్తకాలతో అన్ని వర్గాల ప్రజలకు, విద్యార్థులకు మంచి జరుగుతుందన్నారు. అన్ని పుస్తకాలపై 10 శాతం తగ్గింపుతో అందిస్తున్నట్లు బుక్ హౌస్ ఇన్‌ఛార్జి కె.గురుప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్‌కుమార్, సుధాకర్, వేణుగోపాల్ పాల్గొన్నారు.



# వ్యవసాయ యార్డు ఛైర్మన్‌గా బాబురావు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా పెండెం బాబురావు నియామకం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ముప్పాళ్ళ మండలంలోని దమ్మాలపాడు గ్రామానికి చెందిన కళ్ళం శివరామిరెడ్డి వైస్ ఛైర్మన్‌గా కొనసాగనున్నారు. ఛైర్మన్ బాబురావు మాట్లాడుతూ యార్డు చరిత్రలో దళిత సామాజిక వర్గానికి చెందిన తనకు అవకాశం రావడం ఇదే మొదటిసారి అని అన్నారు. మంత్రి అంబటి రాంబాబు చొరవతో అన్నివర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఇదుకు తన నియామకం నిదర్శనమన్నారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉండి వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తానని పెండెం బాబురావు ఈ సందర్భంగా తెలియజేశారు.



# రోడ్డు ప్రమాదం...ఇరువురికి స్వల్ప గాయాలు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదం జరిగి ఇరువురికి స్వల్ప గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. సత్తెనపల్లి ఫైర్ స్టేషన్ వద్ద బైక్ – సిమెంట్ మిల్లర్ ఢీ కొన్నాయి. రోడ్డుపై రెండు సిమెంట్ మిక్సర్ మిల్లర్లు బోల్తా పడ్డాయి. ఈ సంఘటనలో ఇరువురు సిమెంట్ కార్మికులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ఎవరికీ అపాయం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రతిష్ట మూర్తులకు అభ్యంగన స్నానం చేయించిన బాలకృష్ణ చార్య బృందం

**పెదకూరపాడు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో నూతనంగా నిర్మించబడ్డ శివాలయంలోని ప్రతిష్టామూర్తులకు బాలకృష్ణాచార్యుల బృందం చే అభ్యంగన స్నానం జరిగింది. అనంతరం వేద పండితులచే హోమం చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోఛారనల నడుమ అత్యంత వైభవోపేతంగా ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని అభ్యంగన స్నానాన్ని తిలకించి వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# ఎస్సీ ఎస్టీ యువతకు స్వయం ఉపాధి రుణాలు

**పెదకూరపాడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** అమరావతిలో ఎస్సీ ఎస్టీ యువతకు స్వయం ఉపాధి రుణాలు నా బార్డ్ ద్వారా అందించడం జరుగుతుందని నాబార్డు ఏజీఎం కార్తీక్ తెలిపారు. బ్యాంక్‌లు స్కీం కింద క్షేత్రస్థాయిలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్యాంక్ లోన్ ఇచ్చే విధానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వచ్చిన ఎస్‌హెచ్‌జి గ్రూపుల రుణాలు 99 శాతం రికవరీ ఉందని తెలిపారు. నవోదయ కింద ఎస్సీ ఎస్టీ యువతకు స్వయం ఉపాధి రుణాలు ఇచ్చే విషయంలో పాజిటివ్ దృక్పథం వ్యవహరించాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పిన్నెల్లి మాధురి కార్యక్రమంలో నవోదయ నోడల్ ఆఫీసర్ సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# తలకు రంగు వేసే ముందు..



ఈ రోజుల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ జుట్టుకి రంగు వేసేవాళ్లే. కొందరు ట్రెండ్ అంటే, మరికొందరు తెల్లబడిన వెంట్రుకలు నల్లగా కనిపించేందుకు.. అయితే ఎలా వేసుకున్నా.. ఈ నియమాలు మరిచకపోవద్దు.

❖. రంగు కొనేటప్పుడే అమ్మోనియా, సల్ఫేట్ ఫ్రీ, కలర్ సేఫ్ రకాలను కొనడం వల్ల.. ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. అలానే రంగు వేసుకోవడానికి ముందే, చెవి వెనక కొద్దిగా ప్యాచ్ టెస్ట్ చేయాలి. కళ్లు మండినా, ఇతరత్రా అలర్జీలూ, తలనొప్పి వంటివి వచ్చినా నిర్లక్ష్యం చేయొద్దు. వెంటనే డాక్టరు దగ్గరకు వెళ్లండి. ఆ ఉత్పత్తిని వాడటం మానేయండి.

❖ జుట్టుకి కలరింగ్ చేయాలనుకున్నప్పుడు.. అది వేసుకోవడానికి వారం పదిరోజుల ముందు నుంచే. తలకి ఏ ఇతర రసాయనిక ఉత్పత్తులనూ వాడకపోవడమే మంచిది. మూడు రోజుల ముందు జుట్టుకి నాణ్యమైన కండిషనర్ పెట్టి తలస్నానం చేయాలి. ఆ తర్వాతే రంగు వేయాలి. ఇలా చేస్తే జుట్టుకు రంగు చక్కగా పట్టుకుని ఆరోగ్యంగా కనిపిస్తుంది. అదే పిచులా పొడిబారిన జుట్టుకు రంగు వేయడం వల్ల చూడ్డానికి ఏ మాత్రం బాగుండదు. అసహజంగానూ అనిపిస్తుంది.

❖ రంగువేసుకున్న మరుసటి రోజే తలస్నానం చేసేయకూడదు. కనీసం రెండు రోజులు ఆగి తలస్నానం చేస్తే రంగు జుట్టు కుదుళ్లకి పట్టుకుంటుంది. స్నానం చేసే నీళ్లలో ఉండే క్లోరిన్, కాల్షియం వంటి ఖనిజాలు తలపై చేరిప్పుడు అవి రంగులోని రసాయనాలతో చర్య జరిపి విచిత్రమైన రంగులోకి మారుతుంటాయి. వీలైనంత వరకూ తలస్నానాలు తగ్గించుకోవడం లేదా మంచి నీటితో స్నానం చేయడం ఇందుకు పరిష్కారం.

❖ తలకి రంగు వేసుకున్న తర్వాత మరీ వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల రంగు వేసిన ఫలితం ఉండదు. ఎందుకంటే వేడి నీళ్ల మాడులోని వెంట్రుకల కుదుళ్లని తెరుచుకునేట్టు చేస్తాయి. రంగూ త్వరగా వెలిసిపోతుంది. బదులుగా గోరువెచ్చని నీళ్లతో స్నానం చేయాలి. ❑

# రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపేలా కృషి..



**'ఎన్నో సవాళ్లతో కూడిన వృత్తిలో నిలబడగలిగానంటే భగవంతుడిపై ఉన్న నమ్మకం ప్రేమ.. అవి ప్రసాదించిన శక్తి ద్వారానే అని నా నమ్మకం. మనం నేర్చుకున్నది పది మందికి పంచగలిగితేనే మన ఉనికి సార్థకమవుతుందని విశ్వసిస్తా. నా మూడు దశాబ్దాలకు పైగా అనుభవాన్ని అందరికీ పంచుతూ..**

తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తా. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపేలా కృషి చేస్తా' అంటున్నారు శాంతి. 'మహిళలు తమ గుర్తింపుకోసం ప్రయత్నించడం, తమకోసం సమయం కేటాయించుకోవడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలి. భర్త కోసమో, పిల్లల కోసమో.. అవసరం ఉన్నా లేకున్నా త్యాగాలు చేయడం మహిళలకు అలవాటు. దాని మానుకోవాలి. అలా ప్రతిసారీ చేస్తూ పోతుంటే., కుటుంబంలో వారి స్థానం వెనకే' అన్న సలహాను ఇస్తున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. రాష్ట్రంలోనే అత్యున్నత కార్యనిర్వాహక పదవి! దేశంలోని 28 రాష్ట్రాల్లో అయిదింటిలోనే మహిళలు ఈ హోదాలో ఉన్నారు. తెలంగాణ తొలి మహిళా సిఎస్‌గా వారి సరసన శాంతికుమారి కూడా చేరారు.
మెరైన్ బయాలజీలో పిజి, అమెరికాలో ఎంబిఏ పూర్తిచేసిన శాంతికుమారి ప్రజాసేవలోకి రావాలనుకున్నారు. అందుకోసం ఎంతో శ్రమించి ఐఎఎస్ సాధించారు. అప్పటికి ఆవిడ వయసు 24 ఏళ్లే! మొదటి ప్రయత్నంలోనే లక్ష్యాన్ని చేరుకున్నావిడ ఎక్కడ పనిచేసినా తన ముద్ర కనబరిచారు. సహాయ కలెక్టర్‌గా క్షేత్ర పర్యటనలతో ప్రజల జీవనాన్ని దగ్గరగా గమనించారు. సాయానికి చేయందించే ఆవిడ.. అన్యాయాన్ని సహించలేరు. మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో సంయుక్త కలెక్టర్‌గా బియ్యం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి, రేషన్ దుకాణాలు సమర్థంగా నడిచేలా చేశారు. తర్వాత మెదక్ కలెక్టర్‌గానే కాదు.. విద్య, వైద్య, ఆరోగ్య రంగాలు, నైపుణ్యాభివృద్ధి, అటవీ శాఖల్లో 34 ఏళ్లపాటు భిన్న బాధ్యతలు నిర్వర్తించి వాటిని అభివృద్ధి మార్గంలో నడిపారు శాంతి. ఆ పనితీరుకే గుర్తింపుగా ఇప్పుడీ పదవి దక్కింది. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాల్లో రెండేళ్ల పనిచేసిన ఆవిడ.. పేదరిక నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలకు కృషి చేశారు. ఆవిడ పనితీరును గమనించిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్.. సిఎం కార్యలయంలో శాంతికుమారి ఆధ్వర్యంలో పారిశ్రామిక ఛేదక విభాగం (ఛేజింగ్ సెల్)ను ఏర్పాటు చేశారు. ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ దేశ, విదేశాల పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు, ప్రభుత్వ రాయితీలు, సౌకర్యాలు, రాష్ట్ర వనరుల గురించి అవగాహన కల్పించడంలో విజయం సాధించారు. నాలుగేళ్లలో పెట్టుబడుల సమీకరణలో దేశంలోనే తెలంగాణ అగ్ర స్థానంలో నిలవడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఏ పదవిలో ఉన్నా వైద్యం, ఆరోగ్యం ఆవిడకు బాగా ఇష్టమైన సబ్జెక్టులు, అందుకే వైద్య, ఆరోగ్య శాఖలో వ్యాధుల నియంత్రణకు పాటు పడ్డారు. ఆటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రంలో అటవీ సంరక్షణకు ఎనలేని కృషి చేశారు. తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాల అంశంపై చేపట్టిన అధ్యయనంలోనూ శాంతికుమారిది కీలకపాత్రే. ❑

# ప్రేమను ఇచ్చిపుచ్చుకోవాలి!

**మొక్కకు నిత్యం నీరెంత అవసరమో.. బంధం శాశ్వతం కావాలంటే ప్రతిరోజూ భాగస్వామికి ప్రేమను అందించడం అంతే అవసరమంటారు నిపుణులు. ఒకరికొకరు ప్రేమను ఇచ్చిపుచ్చుకుంటూనే ఆ బంధం శాశ్వతమవుతుందని చెబుతున్నారు.**



◗ ప్రేమ ఉండటంవల్లే భాగస్వామి అవసరాలన్నీ తీరుస్తున్నాం కదా అనుకోకూడదు. మనసులోని ప్రేమను వారికి మాటల్లో చెప్పాలి. వారికి ఆ అను భూతిని కలిగించాలి. మృదువుగా మాట్లాడుతూ, భాగస్వామితో ఆలోచనలను పంచుకోవాలి. వారికి అన్నీ సమకూర్చడమే కాదు, ఏం కావాలో అడగాలి. వారి అవసరాలను తీరిస్తే అవతలివారి మనసులో స్థానం మరింత పదిలమవుతుంది.

**ప్రేమించి..** దంపతుల మధ్య ప్రేమను ఇచ్చిపుచ్చు కోవడం లోనే అసలైన బంధం దాగుంది. ఎదుటివారి మాలను విమర్శనాత్మ కంగా కాకుండా సానుకూలంగా చూడాలి. వారి అభిప్రాయాన్ని చులకనగా తీసుకోకుండా గౌరవించగలగాలి. అప్పుడే అవతలి వ్యక్తి మనసులో ప్రేమ మరింత పెరుగుతుంది. ఎదుటివారి ఆశయం, లక్ష్యం నెరవేర్చు కోవడంలో చేయందించాలి. అలా ఇరువురి ఆలోచనలు కలిస్తే మనసు కూడా ఒకటివుతుంది. ఇద్దరూ ఒకే మార్గంలో అడుగులు వేయగలిగితే భార్యాభర్తల మనసులూ.. ప్రేమబంధంతో పెనవేసుకుంటాయి. ❑

# నల్ల మిరియాలతో ప్రయోజనాలెన్నో..

పాలల్లో కాసిని మిరియాలు వేసుకుంటే.. జలుబు పరార్! మిరియాల చారు రుచినే కాదు..రోగనిరోధక శక్తినీ అందిస్తుంది. సుగంధ ద్రవ్యాల్లో రారాజుగా పిలుచుకునే నల్ల మిరియాల ప్రయోజనాలు మరిన్ని..

◗ వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవే మనలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి.

◗ 15 మిరియపు గింజలు, రెండు లవంగాలు, ఒక వెల్లుల్లి రెబ్బ తీసుకుని వాటిని దంచి వేణ్నీళ్లలో కాచి కొంచెం కొంచెంగా పుచ్చుకుంటే ఆయాసం, గొంతునొప్పి తగ్గుతుంది. కఫ హరంగా ఉంటుంది. 3. నాలుగు మిరియాలని కచ్చాపచ్చాగా దంచి తేనెతో కలిపి తమలపాకులో పెట్టి పుచ్చుకుంటే జ్వర తీవ్రత తగ్గుతుంది. ◗ మిరియాలు కాలేయాన్ని శుద్ధిచేసి దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫ్యాటీ లివర్‌ని అదుపులో ఉంచుతాయి.

**ఇన్‌ఫెక్షన్లపై పోరాటం....** మిరియాల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. మిరియాల్లోని పెప్పరైన్‌కి రోగాలకు కారణమయ్యే క్రిములను లార్వా దశలోనే అంతమొందించే శక్తి ఉందని తేలింది.

◗. పేగులను శుభ్రపరిచి జీర్ణసంబంధ సమస్యలను నివారిస్తాయి. పొట్ట, పేగుల్లోని అదనపు గాలిని తొలగిస్తాయి.

◗ మిరియాలు జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. ఇవి రుచి మొగ్గలను ఉత్తేజితం చేయడం వల్ల జీర్ణప్రక్రియ వేగంగా జరుగుతుంది.

◗. భోజనంలో పావుచెంచా వాము, రెండుమూడు మిరియాలు, నెయ్యి, ఉప్పుతో కలిపి మొదటిముద్ద తింటే అజీర్ణం తగ్గుతుంది.

◗ పాలల్లో మిరియాలపొడి, పసుపు, శొంఠి వేసుకుని నిద్రపోయే ముందు తాగితే ఊపిరితిత్తుల సమస్యలు ఉండవు.



**మిరియాల టీ..కావాల్సినవి:** నీళ్లు-రెండు కప్పులు, మిరియాల పొడి-టీస్పూన్, తేనె-టుబుల్ స్పూన్, నిమ్మరసం-టీస్పూన్ సన్నగా తురిమిన అల్లం-టీస్పూన్, పసుపు-కొద్దిగా.

**తయారీ :** గిన్నెలో నీళ్లు పోసి బాగా మరిగించాలి. వీటిలోమిరియాల పొడి, అల్లం తురుము, తేనె, పసుపు, నిమ్మరసం అన్నీ వేసి అయిదు నిమిషాల పాటు మూత పెట్టి అలాగే ఉంచాలి. తర్వాత వడపోసి వేడివేడిగా తాగాలి. ❑



# ఇవి ఎక్కువ కాలం మన్నాలంటే..

● వివిధ పదార్థాల్ని కట్ చేయడానికి ఉపయోగించిన కత్తుల్ని ఊరికే అలా పైపైన నీటితో కడిగేస్తుంటారు చాలామంది. కానీ దీనివల్ల ఆయా పదార్థాల అవశేషాలు పూర్తిగా తొలగిపోక.. క్రమంగా దానిపై తుప్పు వచ్చే అవకాశాలున్నాయి. అంతేకాదు.. వాటిపై బ్యాక్టీరియా పెరిగిపోయి.. అది ఇతర పదార్థాలకూ వ్యాపించే ప్రమాదం ఎక్కువని ఓ అధ్యయనంలో కూడా తేలింది. అందుకే ఉపయోగించిన ప్రతిసారీ కత్తుల్ని డిష్‌వాష్ సోప్‌తో శుభ్రం చేసి, పొడిగా తుడిచి, విడిగా భద్రపరచాలి. ● ఈ మధ్య డిష్‌వాషర్ల వాడకం పెరిగిపోయింది. అయితే ఈ క్రమంలో కొంతమంది కత్తుల్ని కూడా ఇందులోనే వేస్తుంటారు. ఇలా చేయడం వల్ల కత్తులు పదును కోల్పోవడంతో పాటు డ్యామేజ్ కూడా కావచ్చు. అందుకే వాటిని చేత్తోనే శుభ్రం చేయడం మంచిది.



● కత్తులు బాగా శుభ్రపడతాయన్న ఉద్దేశంతో కొందరు బ్లీచ్, నిమ్మకాయతో రుద్దుతుంటారు. అయితే అవి శుభ్రపడడం మాట అటుంచితే ఈ పదార్థాలు కత్తుల్ని త్వరగా తుప్పు పట్టేలా చేస్తాయట. ● అలాగే ఈ క్రమంలో స్క్రబ్బర్‌ని ఉపయోగించకూడదు. ఎందుకంటే ఆ గరుకుదనం వల్ల కత్తుల బ్లేడ్స్ పదును కోల్పోయే అవకాశాలున్నాయి. అంతేకాదు. కత్తుల్ని శుభ్రం చేసే క్రమంలో చేతులు, వేళ్లకు గాయాలు కాకుండా ఉండాలంటే 'కట్ రెసిస్టెంట్ కిచెన్ గ్లోవ్స్' ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి.

●రోజువారీ హడావిడిలో కత్తుల్ని గిన్నెల మధ్యలో, ఏదో ఒక పాత్రలోనో పడేసే వారూ లేకపోలేదు. అయితే అలా చేస్తే దానికుండే పదునైన ఎడ్జ్ వల్ల ఇతర పాత్రలపై గీతలు పడడంతో పాటు కత్తుల షార్ప్‌నెస్ కూడా తగ్గుతుందట. అందుకే కిచెన్ కత్తుల్ని ప్రత్యేకమైన స్టాండ్‌లో మాత్రమే భద్రపరచాలి. ● కిచెన్ కతుల్ని ఎప్పటికప్పుడు పదునెక్కించడం కూడా మర్చిపోవద్దు. ఇందుకోసం మార్కెట్లో విభిన్న రకాల నైఫ్ షార్ప్‌నర్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. వాటిలో మీకు నచ్చింది ఇంటికి తెచ్చుకుంటే బయటికి వెళ్లే అవసరం లేకుండా ఎప్పుడంటే అప్పుడు కత్తుల్ని సాన పెట్టుకోవచ్చు.

● కాయగూరలు, పండ్లు, వంటివి కట్ చేసే క్రమంలో చాలామంది ప్లాస్టిక్ చాపింగ్ బోర్డులు ఉపయోగిస్తుంటారు. కానీ వీటికి బదులుగా చెక్కతో చేసిన చాపింగ్ బోర్డుల్ని వాడితే ఇటు ఆరోగ్యానికి నష్టం జరగదు. అటు కత్తి పదును కోల్పోకుండా ఎక్కువ కాలం మన్నుతుంది. ఎందుకంటే చెక్క కంటే ప్లాస్టిక్ మరింత గట్టి ఉపరితలాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి కత్తి పదును తగ్గే అవకాశాలు ఎక్కువ.

●కత్తుల్ని నీటిలో ఎక్కువసేపు ఉంచినా తుప్పు పట్టే అవకాశం ఉంది. కాబట్టి కడిగిన వెంటనే పొడి క్లాత్‌తో తుడిచి నైఫ్ స్టాండ్‌లో అమర్చాలి. అలాగే అప్పుడప్పుడూ కాస్త వంట నూనెను కత్తి బ్లేడ్స్‌పై పూస్తే అవి తుప్పు పట్టకుండా జాగ్రత్త పడచ్చు. ● మాంసం కట్ చేయడానికి చెక్కతో చేసిన చాపింగ్ బోర్డులు ఉపయోగించడం వల్ల వాటిని శుభ్రపరచడం సులువవుతుంది. అలాగే హానికారక బ్యాక్టీరియా కూడా ఇతర పదార్థాలకు విస్తరించకుండా జాగ్రత్త పడచ్చు. ❑

## చెలిచిట్కా



**వాడిన కాఫీ పొడిని ఎండబెట్టి దానికిపాత్రలు శుభ్రపరిచే పొడిని కలిపి తోమితే గిన్నెల జిడ్డు త్వరగా వదులుతుంది.** ❑

# పెరుగు బాగా తోడుకోవాలంటే..

**కొవ్వు తీయని పాలను** తోడుపెట్టుకుంటే పెరుగు చిక్కగా, రుచిగా వస్తుంది. తోడు పెట్టేటప్పుడు పాలు మరీ చల్లగా, మరీ వేడిగా కాకుండా గోరువెచ్చగా ఉండేట్టు జాగ్రత్తపడాలి. పాలల్లో పెరుగుని కలిపి అలాగే వదిలేయూడదు. ఒక గిన్నెలో ంచి మరో గిన్నెలోకి తోడు పూర్తిగా కలిసేటట్లు తప్పనిసరిగా నురుగు వచ్చేవరకూ అటూఇటూ నాలుగైదు సార్లు అనాలి. ఇలా అయితేనే గట్టి తోడుకుంటుంది. తోడుకోసం పుల్లని పెరుగుని వాడొద్దు. స్టీలు గిన్నెల్లో కన్నా మట్టి పాత్రల్లో అయితే పెరుగు కమ్మగా రుచిగా వస్తుంది. మాడిపోయిన పాలని వాడితే పెరుగు వాసన వస్తుంది. తినలేం. అలాగే తోడు పెట్టాక ఒక ఎండుమిర్చి వేసినా పెరుగు గట్టిగా వస్తుంది. ❑



# అభిప్రాయాలను తప్పక చెప్పాలి!

**మిగతా సమయాల్లో ఎంత స్నేహంగా ఉన్నా.. ఆఫీసుల్లో మీటింగ్ సమయంలో మాత్రం సభ్యుల మధ్య విభేదాలు వస్తుంటాయి. ఒకరి ఆలోచనను మరొకరు వ్యతిరేకించడమే ఇందుకు కారణం. అలాగని అభిప్రాయాలను చెప్పకుండా ఉంటే మనకే నష్టం. మరెలాగంటారా?**



● ఎవరైనా సానుకూల దృక్పథంతోనే ఆలోచన పంచుకుంటారు. అవునా! అంటే వాళ్లూ మీలాగే ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతోనే ఉంటారు. కాకపోతే మీ కోణం వాళ్లకి తట్టుండదు. కాబట్టి, నిందించినట్లుగా, ఆ మాత్రం తెలియదా అన్న ధోరణిలో మాట్లాడకూడదు. కచ్చితంగా బెడిసి కొడుతుందన్నట్లుగా చెబితే అవతలివాళ్లకే అవమానంగా అనిపిస్తుంది. దీంతో గొడవ ప్రారంభమవుతుంది. లోపాలను సానుకూలంగానే ఎలా చెప్పొచ్చో చూడండి. వాళ్లూ అర్థం చేసుకుంటారు.

● ఇలాంటిచోట అనుభవం మొదట ప్రస్తావనకి వస్తుంది. 'నీ అనుభవం ఎంత నాకు చెప్పడానికి' అని అవతలివారన్నా.. 'ఇన్నెళ్ల అనుభవం ఉంది నాకు తెలియదా' అని మీరన్నా పొరపాటే. మీ అభిప్రాయాన్ని మీరెలా నమ్ముతున్నారో.. అవతలి వారూ అంతేనని గుర్తుంచుకోవాలి. వారు కోపగించుకుంటే మీరూ అదే దారిలోకి వెళ్లొద్దు. మీ ఆలోచన సబబే.. కానీ.. ఫలానా విషయంలో ఇంకాస్త ఆలోచించాలి అనిపించింది. తప్పనిపిస్తే వదిలేయండి' అని ముగించడం మేలు. దృష్టి మీ పాయింట్ చెప్పడంపైనే ఉండాలి.

● ఆఫీసులో అందరూ అందరికీ నచ్చాలని లేదు. నిజంగానే భిన్నాభిప్రాయాలు ఏర్పడితే సరే! వ్యక్తి నచ్చక వాళ్ల ఆలోచనని వ్యతిరేకించొద్దు. ముందు వాళ్లు చెప్పేది సానుకూలంగా వినండి నిజంగానే వ్యతిరేకించాలా అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. సొంత ఫీలింగ్ ప్రభావం చూపట్లేదు అన్నాకే మాట్లాడండి. అలాగే కొద్దిపాటి మార్పులతో ఆలోచనను ముందుకు తీసుకోవచ్చా. సూచించండి. అవతలి వ్యక్తిని ప్రత్యర్థిగా.. మీకన్నా ముందుకెళ్లిపోతున్నాడని భావించనక్కర్లేదు. వ్యక్తిగతానికి,పనికీ తేడా చూపించేవాళ్లే దూసుకెళ్లగలుగుతారు. ❑

## ఆధ్యాత్మికం

# పరమ పవిత్రం

**మాఘమాసం** బహుళ చతుర్దశినాడు మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. శివునికి చతుర్థి తిథి పూజలు అత్యంత ప్రీతికరం. శ్రీ మహావిష్ణువు. బ్రహ్మదేవుడు మధ్య సంభవించిన కలహాన్ని అంతం చేయడానికి పరమేశ్వరుడు మెట్టమొదట లింగరూపం ధరించింది శివరాత్రినాడేనని మన పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజు త్రినేత్రుని దివ్యరూపం కోటి కాంతులై ప్రజ్వరిల్లుతుంది. లింగోద్భవం సమయంలో శివారాధనకు అత్యంత ప్రాధాన్యత నివ్వడం జరిగింది. శివరాత్రి అంటే మంగళకరమైన రాత్రి. ఈ శుభకరమైన శివరాత్రి రోజున శివపార్వతులు కైలాసంలో ఆనంద తాండవం చేసే శుభ సమయాన కోరిన కోరికలు నెరవేరి సుఖసంతోషాలు కలుగుతాయని నమ్ముతారు. ఈ రోజున పవిత్ర స్నానాలు, అభిషేకాలు, ఉపవాసం ఉంటూ జాగారం చేస్తే పరమేశ్వరుని అనుగ్రహం కలుగుతుందని భక్తులనమ్మకం. త్రిపురాసుర సంహారార్థమై శివుడు చేసిన ఘోర తపస్సు కరణంగా ఆయన కంటి నుండి ఉద్భవించిన నీరు భూమిపై పడి రుద్రాక్షాలుగా అవతరించాయని చెబుతారు. వీటిని ధరించడం వల్ల అనేక శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

పార్వతీదేవి స్వేదం నుండి వుద్భవించిన బిల్వ వృక్షాలు కూడా శివునికి ఎంతో ప్రీతికరమైనవి. అనుగ్రహప్రదాత, మంగళ స్వరూపుడయిన పరమేశ్వరుడులో పురుషుడి శక్తి సగం, ఆయన సతీమణి పార్వతీ దేవి శక్తి సగం సమ్మేళతంగా ఉంటుంది. సమస్త చరాచర ప్రపంచం శక్తిరూపంతోనే ఏర్పడింది కాబట్టి శక్తి రూపం లేకుండా శివుడు ఏమీ చేయలేడు. అందుకే స్త్రీ, పురుషుడు కలిసి ఒకే రూపంగా ఏర్పడితేనే ఎదైనా సాధ్యమవుతుంది. ఈ విషయాన్ని మనకు తెలియచేయడానికి శివుడు అర్ధనారీశ్వర రూపాన్ని ధరించాడు.ఒకరు ఎక్కువ,మరొకరు తక్కువ కాదని స్త్రీ, పురుషులిద్దరూ సమానమేనని తెలియజెప్పాడు. 'ఓం నమశ్శివాయ' ఈ పంచాక్షరీ మంత్రం పరబ్రహ్మమయం. ఈ మంత్ర మహిమ గురించి ఈశ్వరుడే స్వయంగా చెప్పాడని మన పురాణాలు చెబుతున్నాయి. ఈ మంత్రం పలికినవారికి ఎంత ఫలం కలుగుతుందో, విన్న వారికి కూడా అంతే ఫలితం కలుగుతుందని, తెలిసీతెలియక చేసిన పాపాలు, దోషాలు తొలగిపోయి సుఖాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అనుక్షణం 'ఓం నమశ్శివాయ' అనే శివపంచాక్షరి మంత్రాన్ని పఠిస్తూ, మనసును పవిత్రంగా ప్రశాంతంగా ఉంచుకోవాలి. ఈ పర్వదినాన శివాలయాల్లో లోకకల్యాణార్థం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం వేడుకగా నిర్వహిస్తారు. కన్నుల పండుగగా సాగే శివపార్వతుల కళ్యాణోత్సవం సర్వ మంగళకరమని భావిస్తారు. శివార్చన, ఉపవాసం, జాగారం శివరాత్రినాడు చేయాల్సిన ముఖ్య మైన మూడు విధులు. భక్తి శ్రద్ధలతో నిర్మలమైన మనస్సుతో శివతత్వాన్ని అర్థం చేసుకొంటే మనిషిలో మానవత్వం పరిమళిస్తుంది. ఈ శివరాత్రి పర్వ దినాన ప్రజలందరికి పరమేశ్వరుడు అనుగ్రహం లభించాలని కోరుకుందాం.

**- కాయల నాగేంద్ర**

# ఉక్రెయిన్‌పై క్షిపణులతో విరుచుకుపడ్డ రష్యా

## 32లో 16 క్షిపణుల్ని కూల్చివేశామన్న ఉక్రెయిన్

## కీవ్‌పై రష్యా నిఘా బెలూన్లు?

కీవ్, ఫిబ్రవరి 16: ఉక్రెయిన్‌పై రష్యా దాడుల్ని మరోసారి ఉధృతం చేసింది. గురువారం భారీ సంఖ్యలో ఉక్రెయిన్‌లోని కీలక



లక్ష్యాలపైకి క్షిపణుల్ని వదిలింది. దాదాపు 32 క్షిపణుల్ని వదిలినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. వాటిలో 16 క్షిపణుల్ని కూల్చివేశామని తెలిపారు. కొన్ని క్షిపణులు లక్ష్యాల్ని చేరుకొని తమ దేశ మౌలిక వసతుల్ని ధ్వంసం చేశాయని ఎర్కొన్నారు. నల్ల సముద్రంలోని యుద్ధనౌక నుంచి రష్యా క్షిపణి దాడులకు పాల్పడుతున్నదని ఉక్రెయిన్ తెలిపింది. తమ దేశ తూర్పు ప్రాంతంలోకి శత్రు సేనలు చొచ్చుకువస్తున్నాయని ఉక్రెయిన్ తెలిపింది. అయితే, తమ సైన్యం వీరోచితంగా పోరాడుతోందని, శత్రు సైన్యానికి భారీ నష్టం కలిగిస్తోందని ఉక్రెయిన్ రక్షణశాఖ ఉపమంత్రి హన్నామల్యార్ తెలిపారు. లుహాన్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ సేనల్ని తరిమికొట్టామని రష్యా రక్షణశాఖ కూడా పేర్కొంది. ఉక్రెయిన్ సేనలు 3 కిలోమీటర్లమేర వెనక్కి పారిపోయాయని తెలిపింది. బుధవారం రష్యా జరిపిన దాడుల్లో డోనెట్స్క్ ప్రాంతంలోని పోక్రోవ్స్క్ పట్టణంలో నాలుగు బహుళ అంతస్తుల భవనాలు, ఓ పాఠశాల ధ్వంసమైందని ఉక్రెయిన్ అధికారి ఒకరు తెలిపారు. ఈ ఘటనల్లో ముగ్గురు మృతి చెందగా, 11మంది గాయపడ్డారు. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించి ఫిబ్రవరి 24కు యేడాది కానున్న సందర్భంగా రష్యా దాడుల్ని ఉధృతం చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. మరోవైపు ఉక్రెయిన్ సైన్యానికి ఆయుధాలు అందిస్తామని పాశ్చాత్య దేశాలు ప్రకటిస్తున్న నేపథ్యంలో ఈ దాడులు జరగడం గమనార్హం. తమ దేశంపైకి రష్యా నిఘా బెలూన్లను పంపిస్తోందని ఉక్రెయిన్ చెబుతోంది. కీవ్‌పైకి బెలూన్లను పంపగా, వాటిని కూల్చేశామని అంటోంది.




# ఢిల్లీలో లడక్ ప్రజల నిరసన వాణి

## లడక్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాల్సిందే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: వివాదాస్పద అధికరణం రద్దుచేసి జమ్ముకాశ్మీర్‌ను అసెంబ్లీతోకూడిన కేంద్ర పాలితప్రాంతంగాప్రకటించిన కేంద్రప్రభుత్వం లడక్‌ను కేంద్రపాలిత ప్రాంతంగామాత్రమే ప్రకటిం చింది. చవెంటనే తమకు రాష్ట్ర హోదా కల్పించాలని లడక్‌వాసులు నిరసన ప్రదర్శనలు నిర్వహించడం ప్రారంభించారు. న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరనిగాయి. లేహ్ ప్రాంతానికి చెందిన కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఆధ్వర్యంలో ఈనిరసన కొనసాగింది. లడక్‌తోపాటు సామాన్య లడక్‌ప్రజలు కూడా వందలాదిగా ఈప్రదర్శనలో పాల్గొన్నారు. తమ నిరసన వాణి ప్రభుత్వానికి చేరుతుందన్న విశ్వాసం ప్రకటించారు. లడక్‌లో ప్రజాస్వామ్యం పునరుద్ధరణకావాలని, రాష్ట్రహోదా ఇవ్వడం ద్వారానే అది సాధ్యం అవుతుందని, అంతేకాకుండా లడక్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని మాజీ బిజెపి ఎంపి తుప్‌స్టాన్ ఛెవాంగ్ డిమాండ్ చేసారు. లడక్‌ప్రజలకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వం విస్మరించిందని ఆయన 2018లోనే పార్టీకి రాజీనామాచేసారు. స్థానికులను సంప్రదించకుండా అభివృద్ధి అంటూ పనులుచేపట్టడంప్రమాదకరమని ఆయన అన్నారు. అతిపెద్ద సోలార్‌విద్యుత్‌ప్రాజెక్టుకు ప్రతిపాదించారని, అయితే ఈ ప్రాజెక్టు చేపట్టేస్థలం సంచారజాతులకు కేటాయించిన స్థలమని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈప్రాజెక్టువల్ల అక్కడ పర్యావరణం కూడా దెబ్బతింటుందని చెపుతున్నారు. స్థానికులను సంప్రదించకుండా ఏకపక్షంగా ప్రాజెక్టులుచేపట్టడం ఇక్కడిప్రజల స్వేఛ్ఛకు ఆటంకమేనని అది ఎంతోప్రమాదకరమన్నారు. పర్యావరణ కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తనహామీలను విస్మరించిందని ఆరోపించారు. 2020లో కొండప్రాంత మండలళ్ల ఎన్నికలకునిర్వహించారని, బిజెపి ఆరోషెడ్యూలులో చేరుస్తామనిన రాష్ట్ర హోదా ఇస్తామని హామీ ఇచ్చిందని అయితే కేవలం అసెంబ్లీలేని కేంద్రపాలిత హోదా మాత్రం ఇచ్చిందని అన్నారు. హిల్‌కౌన్సిల్‌లో వారు గెలిచేందుకు కృషిచేసామని, అయితే రాష్ట్రహోదాకు బదులు కేంద్ర పాలితప్రాంతం ఇచ్చారని, ఇపుడు మౌనం వహిస్తున్నారని వాంగ్‌చుక్ ఆరోపించారు. అంతేకాకుండా నిరసన ప్రదర్శనకు లడక్‌ఎంపి జామ్యాంగ్ త్సేరింగ్ నాంగ్యాల్ రాకపోవడం కూడా పలువురు ఆగ్రహం వ్యక్తంచేసారు. లడక్ స్వయంప్రతిపత్తి కొండప్రాంత మండలి విపక్ష నేత త్సేరింగ్ నాంగైయిల్‌మాట్లాడుతూ లడక్‌ఎంపి ప్రజల డిమాండ్లను పార్లమెంటులో చెప్పాలని, దిగ్విజయ్‌సింగ్‌జీ ఆరోషెడ్యూలు హోదాను ప్రస్తావించారని, వాస్తవానికి మా ఎంపి లేవనెత్తాలని పేర్కొన్నారు. లడక్ సమస్యపైనే రాహుల్‌గాంధీ వాయిదా తీర్మానం తీసుకువచ్చే ప్రయత్నంచేసారని, అయితే ప్రధానబాధ్యత మా ఎంపిదేనన్నారు. కార్గిల్ మాజీ ఎమ్మెల్యేఅస్గర్ ఆలీ కర్బాలాయ్ మాట్లాడుతూ రాష్ట్రహోదా అనేది ముఖ్యమని ఇది అత్యంత సున్నితమైన ప్రాంతమని, పాకిస్థాన్, చైనాలతో సరిహద్దు కూడా ఉందనిఆయన గుర్తుచేసారు. సరిహద్దులను భారతీయ రక్తం నిండి ఉన్న తాము నిరంతరం పరిరక్షిస్తున్నట్లు తెలిపారు. అందువల్లనే మాకు రక్షణ, భద్రత కూడా కల్పించాలని డిమాండ్‌చేసారు. సిక్కింకు రాష్ట్రహోదా ఇవ్వగాలేనిది లడక్‌కు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. 370, 35ఎ అధికరణాలను రద్దుచేసిన సమయంలో జమ్ముకాశ్మీర్‌ను రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించారు. లడక్‌ను అసెంబ్లీలేని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. గడచిన రెండేళ్లుగా లేహ్, కార్గిల్‌వాసులు లడక్‌ప్రజల డిమాండ్లను పరిష్కరించాలనికోరుతూ నిరసన తెలుపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన నియమించిన ఉన్నతస్థాయి కమిటీని కూడా లడక్‌ప్రాంత ప్రజలు, లేహ్, కార్గిల్ మండళ్లు తిరస్కరించాయి. అంతేకాకుండా కమిటీ సమావేశాలకు కడూఆ హాజరుకాలేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 126, మృతి ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,84,5020

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి16: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 126 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,502 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,910మంది కోలుకోగా 1835 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,757కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,327కి చేరగా,79,88,819 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,186కి చేరింది. అందులో 67,57,359మంది కోలుకున్నారు. 71,580 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,275 చేరింది. అందులో 40,32,834మంది కోలుకున్నారు. 40, 310 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,744కి చేరింది.అందులో 35,56,650 మంది కోలుకున్నారు. 38,049 మంది మం`ణించారు.



## రాజులకు అరిష్టం.. రాణులకు కోహినూర్ అదృష్టం!

లండన్, ఫిబ్రవరి 16: వలస పాలనకు గుర్తుగా బ్రిటన్ రాచకుటుంబం చేతిలో ఇప్పటికీ కోహినూర్ వజ్రం ఉంది. గతేడాది రాణి ఎలిజబెత్ 2 కన్నుమూశారు. మరణించేవరకు ఆమె కిరీటలంలోనే కోహినూర్ వజ్రం ఉండేది. ప్రత్యేక సందర్భాల్లో ఆమె దాన్ని ధరిస్తూ వచ్చారు. రాణి మరణం తరువాత ఆమె కుమారుడు కింగ్ ఛార్లెస్ 3 పట్టాభిషిక్తుడు కానున్నాడు. విక్టోరియా మహారాణి కోహినూర్ గురించి రాసిన వీలునామా ప్రకారం ఛార్లెస్ భార్య, బ్రిటన్ రాణి కెమిల్లాదానిని ధరించాల్సి ఉంటుంది. కానీ కెమిల్లా తన కిరీటంలో కోహినూర్‌ను పోలిన మరో వజ్రం ధరిస్తారని ఇటీవల బకింగ్‌హాం ప్యాలెస్ వర్గాలు తెలిపాయి. చరిత్రలో కోహినూర్ ధరించిన రాజులందరూ చరిత్రలో కలిసిపోయారు. అందుకే ఛార్లెస్ 3, కెమిల్లా కోహినూర్‌ను దూరం పెదుతున్నారా? అనే సందేహాలు మొదలయ్యాయి. భారత్‌కు చెందిన కోహినూర్ వజ్రం కాకతీయుల ఆధీనంలో ఉండేది. ఢిల్లీ సుల్తాను పంపిన మాలిక్ కాపుర్‌తో సంధిచేసుకుని అపారమైన సంపద, కోహినూర్ వజ్రం సమర్పించుకున్నాడని అంటారు. అలా కోహినూర్ వజ్రం లాహర్‌లోని బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీకి చేరింది. అటునుండి బ్రిటన్‌లో ఉన్న క్వీన్ విక్టోరియా వద్దకు డైమండ్ చేరింది. కోహినూర్ చరిత్రలో దానిని ధరించిన రాజులందరూ కాలగర్భంలో కలిసిపోయారు. దాంతో విక్టోరియా జాగ్రత్త పడింది. అరుదైన సందర్భాల్లో మాత్రమే దానిని ధరిస్తూవచ్చింది. మహారాణులు మాత్రమే ఈ వజ్రాన్ని ధరించాలంటూ ఆమె వీలునామా కూడా రాసింది. ఈ వజ్రాన్ని స్వాధీనం చేసుకున్న ఢిల్లీ రాజు అల్లావుద్దీన్ cల్జి దాన్ని సమర్‌ఖండ్‌కు పంపించాడు. ఆ తరువాత మొఘల్‌రాజు బాబర్ చేతికి వచ్చింది. ఆయన బాబర్ నామాలో ఈ వజ్రం గురించి ప్రత్యేకంగా రాశాడు. దానిని సుల్తాన్ ఇబ్రహీం లోకి తనకు బహుమతిగా ఇచ్చినట్లు పేర్కొన్నాడు. ప్రపంచంలో ఒక రోజు ఉత్పత్తి అయ్యే సంపదలో సగం ధరకు సమానమైనది కోహినూర్ అని బాబర్‌నామాలో వ్యాఖ్యానించాడు. బాబర్ నుంచి ఔరంగజేబు వరకు ఈ వజ్రం మొఘల్ వారసుల చేతులు మారుతూ వచ్చింది. ఔరంగజేబు మనవడైన సుల్తాన్ మహ్మద్ కాలంలో ఇది పరాయివారి సొంతమైంది. ప్రస్తుతం కోహినూర్ వజ్రం టవర్ ఆఫ్ లండన్ వద్దనున్న జువెల్ హౌస్‌లో ఉంది.



## మహిళా అధికారి పట్ల దురుసుగా ప్రవర్తించారని ఒడిశా బిజెపి ఎమ్మెల్యేపై కేసు నమోదు

భువనేశ్వర్, ఫిబ్రవరి 16: ఒడిశా బిజెపి ఎమ్మెల్యే జయనారాయణ్‌మిశ్రా సంబల్‌పూర్‌లో ఓ మహిళా పోలీస్ అధికారి పట్ల దురుసుగా ప్రవర్తించారు. బిజెపి నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన ఆమెను నెట్టేశారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఆయనపై విమర్శలు వస్తున్నాయి. విధి నిర్వహణలో ఉన్న అధికారిపై దాడికి పాల్పడ్డారంటూ మిశ్రాపై కేసు నమోదైంది. సంబల్‌పూర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బిజెపి బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆ పార్టీ కార్యకర్తలు కార్యాలయంలోకి చొచ్చుకువెళ్లేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో ధనుపాలీ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ అనిత ప్రధాన్‌తో మిశ్రాకు వాగ్వాదం జరిగింది. ఆ సందర్భంగా తనను లంచగొండి, బందిపోటు అని ఆరోపించగా..ఎందుకు అలా అంటున్నారని ప్రశ్నించానని అనిత తెలిపారు. ప్రశ్నించినందుకే తన చెంప పగులగొడ్తానని దూషిస్తూ ఎమ్మెల్యే మిశ్రా తనను నెట్టేశారని ఆమె ఆరోపిస్తున్నారు. కాగా, తననే ఆమె నెట్టేశారని మిశ్రా అంటున్నారు. మహిళా కార్యకర్తలను చిత్రహింసలు పెడుతున్నారని తెలిసి తాను అక్కడికి వెళ్లానని, అప్పుడు అనిత తనను ఉద్దేశిస్తూ నువ్వు పోలీసులపై బాగా వాగుతున్నావ్ అంటూ నెట్టేశారని మిశ్రా ఆరోపిస్తున్నారు. తాను ఆమెను నెట్టలేదని ఆయన అన్నారు. ఈ అంశంలో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. ఘటనా స్థలంలో ఏంజరిగిందనేదానిపై నివేదిక కోరామని, సమాచారం అందాక చర్యలు తీసుకుంటామని సంబల్‌పూర్ ఎస్‌పి తెలిపారు.

# ప్రజల శ్రేయస్సుకోసమే ఎన్నికలసంఘం సిఫారసులను వెల్లడించలేదు

## జార్ఖండ్ గవర్నర్ రమేష్ బైస్

రాంచి, ఫిబ్రవరి 16: జార్ఖండ్‌ప్రభుత్వాన్ని నిస్తేజపరచడం ఇష్టం లేకనే తాను ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌పై వచ్చిన లాభాపేక్షతో వ్యవహరించారన్న కేసుపై ఎన్నికల సంఘం అభిప్రాయం తీసుకోలేదని బదలీపై వెళుతున్న గవర్నర్ రమేష్‌బైస్ తెలిపారు. రాజ్‌భవన్‌లో ఆయన కొందరు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అలాంటి వివాదమే గవర్నర్‌వద్దకు వస్తే తాను కొంత సమయం తీసుకుని కూలంకషంగా చర్చించి సంప్రదింపులు జరిపిన తర్వాతనే ఆదేశాలు జారీచేస్తానని, అయితే తనకు ఇలాంటి వ్యవహారాల్లో నిర్దిష్టమైన కాలపరిమితి అంటూ ఏమీ ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మంచి నాయకుడని ప్రశంసిస్తూనే అధికారులు, మంత్రుల్లో పనివిధానం అత్యంత అధ్వాన్నంగా ఉందని, వారికి కొంత దూరదృష్టి లోపించిందని అన్నారు. ముఖ్యమంత్రి సోరెన్‌తోపాటు, ఆయనపార్టీ నాయకులు ఇతర విపక్షాల నాయకులు కూడా ఉత్తర్వులు జారీచేయాలని డిమాండ్‌చేసినా ఎన్నికల సంఘం అభిప్రాయానికి వెళ్లాలనే భావించారు. గతంలో కూడా జార్ఖండ్‌ప్రభుత్వాలు పదేపదే నిర్వీర్యం అయ్యాయని, అందువల్లనే మరోసారి జార్ఖండ్‌లో అనిశ్చితి రాకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అందువల్లనే తాను ఎన్నికలసంఘం అభిప్రాయాన్ని బహిరంగపరచలేదన్నారు. సోరెన్ తనవద్దకు వచ్చి ఎన్నికల సంఘం నిర్ణయాన్ని బహిరంగపరచాలనికూడా కోరారని, అయితే తాను అందుకు బదులుగా ముందు ప్రభుత్వ విధులపై దృష్టిపెట్టాలని చెప్పానన్నారు. సమయం వచ్చినపుడు తాను నిర్ణయం తీసుకుంటానని చెప్పానని రమేష్‌బైస్ చెప్పారు. ఎన్నికల సంఘం అభిప్రాయం వచ్చినప్పటికీ ప్రజాప్రయోజనాలదృష్ట్యా గవర్నర్ కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం బంతి తన తర్వాత వచ్చే గవర్నర్ చేతిలో ఉంటుందని ఆయన చెప్పారు. జార్ఖండ్‌ప్రభుత్వాన్ని నిస్తేజపరచాలన్న నిర్ణయమే ఉంటే ఎన్నికల సంఘం సిఫారసులమేరకు ఆనాడే ఆదేశాలు జారీచేసేవాడినన్నారు. విమర్శలుచేసినా తాను రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలమేరకు మాత్రమే చర్యలుచేపడతానని అన్నారు. జార్ఖండ్‌లో ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌పై వచ్చిన లాభాపేక్ష చర్యలు ఉత్తర్వులు జారీచేయడం వంటి వాటిపై తలెత్తిన రాజకీయ సంక్షోభంపై ఆయన మాట్లాడుతూ ఒకరు తన నీడను చూసి తానే భయపడితే నేనుచేసేదేముందని చమత్కరించారు. 1932 తర్వాత ఏర్పడిన జిల్లాలపట్ల తనకు ఆందోళనగా ఉందని ఈ జిల్లాలకు భవిష్యత్తు ఎలా ఉంటుందన్నదే తన కలవరమన్నారు.



## బేషరతుగా పెండింగ్‌జీతాలు చెల్లించాలి

## కాశ్మీర్‌లోయలోని పిఎం ప్యాకేజి పండిట్ల నిరసన

శ్రీనగర్, ఫిబ్రవరి 16: జమ్ముకాశ్మీర్‌లోపునరావాసం పొందిన కాశ్మీరీపండిట్ కుటుంబాలు ఉద్యోగులు తమకు పెండింగ్‌లో ఉంచిన జీతాలను వెంటనే విడుదలచేయాలని, మహాశివరాత్రి పండుగ సందర్భంగా జీతాలు వెంటనే విడుదలచేసి తమ ఆర్థిక ఇబ్బందులు తొలగించాలంటూ పిఎం ప్యాకేజి పండిట్ ఉద్యోగులు నిరసన ప్రదర్శనలకు దిగారు. గడచిన కొన్ని నెలలుగా తమ జీతాలు పెండింగ్‌లో ఉంచారని, వెంటనే విడుదలచేయాలని అఃల కాశ్మీర్ వలస,నిరాశ్రయ ఉద్యోగుల సంఘం అద్యక్షురాలు రూబాన్ సప్రూ డిమాండ్‌చేసారు. ఈనెల 18వ తేదీ మహాశివరాత్రి పర్వదినం ఉన్నందున జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పాలనా యంత్రాంగం ఇటీవలే పిఎం ప్యాకేజి పండిట్ ఉద్యోగుల జీతాలు వెంటనే విడుదలచేయాలని, వారి లోయలో విధులకు హాజరవుతున్నవారి జీతాలు చెల్లించాలనిఆదేశించింది. అయితే సప్రూ మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి షరతులను జతచేయకుండా ముందు పెండింగ్ జీతాలు విడుదలచేయాలన్నారు. సుమారు ఐదువేల మందివరకూ పిఎం ప్యాకేజి పండిట్ ఉద్యోగులు గత ఏడాది మే 12వ తేదీనుంచి సమ్మెలోకి వెళ్లారు. రాహుల్‌భట్ అనే పండిట్ ఉద్యోగిని మిలిటెంట్లు కార్యాలయంలోనే కాల్చిచంపినప్పటినుంచి వారు విధులకు రావడంలేదు. ఎక్కువమంది పండిట్లు లోయను వదిలి వచ్చేసారు. అంతేకాకుండా జమ్ములో రోజూ నిరసనప్రదర్శనలు కూడానిర్వహిస్తున్నారు. అయితే వారిలో ఎక్కువమంది లోయలో విధులకు హాజరవుతున్నట్లు తేలింది. జమ్ములోని ప్రెస్‌క్లబ్, అక్కడే ఉన్న బిజెపి కార్యాలయం వద్ద కూడా పండిట్లు నిరసనప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం తమ పెండింగ్‌జీతాలు విడుదలచేయాలని, తమను విధులకు హాజరు కావాలని ఒత్తిడిచేయకూడదని వారు డిమాండ్‌చేసారు. తమకు విధినిర్వహణలో భద్రత, రక్షణ, పునరావాసం కావాలని కోరారు. భద్రతా కారణాలవల్ల తాము లోయలో విధులకు రాలేమని, రాలేకపోతున్నామని సప్రూ తెలిపారు. తాత్కాలికంగా తమనను ముందు జమ్ములో నియమించాలని కోరారు. అంతేకాకుండా తమను జమ్ములోని పునరావాసం కార్యాలయం పరిధిలో ఉంచాలని వారుకోరారు. లోయలో తమపై మిలిటెంట్లు కాల్పులకు దిగుతున్నందున తమను పూర్తిగా జమ్ములోనే నియమించాలని వారు కోరుతున్నారు.




## పాక్‌లో ఒకేసారి రూ.22 పెరిగిన పెట్రోల్ ధర

## డీజిల్, గ్యాస్, విద్యుత్ రేట్లనూ పెంచిన ప్రభుత్వం

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 16: పాకిస్థాన్‌లో ఒకేసారి లీటర్ పెట్రోల్ ధర రూ.22.20మేర పెంచడంతో ఆ దేశ పౌరులు లబోదిబోమంటున్నారు. అదేవిధంగా డీజిల్ ధరను లీటర్‌కు రూ.17.20మేర పెంచారు. బుధవారం అర్ధరాత్రి ఈ ప్రకటన వచ్చింది. పాకిస్థాన్ ఫైనాన్స్ డివిజన్ దీనిపై వివరణ ఇస్తూ..అమెరికన్ డాలర్‌తో పోలిస్తే పాక్ రూపాయి విలువ భారీగా తగ్గిపోయినందున ఈ పెంపు అనివార్యమైందని పేర్కొంది. పెరిగిన ధరలతో లీటర్ పెట్రోల్ రూ.272కు, లీటర్ డీజిల్ ధర రూ.280కి చేరింది. కిరోసిన్ ధరను కూడా రూ.12.90మేర పెంచారు. దాంతో, కిరోసిన్ లీటర్ ధర రూ.202.73కు చేరింది. పెరిగిన ధరలు ఫిబ్రవరి 16నుంచి అమలులోకి రానున్నట్లు ఆ ప్రకటన పేర్కొంది. ఉద్దీపన ప్యాకేజీ కోసం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) షరతులు విధించినందునే పాక్ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినట్లు భావిస్తున్నారు. పాక్ ప్రభుత్వం బుధవారం మినీ బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించింది.

పెట్రోల్, డీజిల్‌తోపాటు విద్యుత్, గ్యాస్ ధరలను పెంచుతూ బడ్జెట్‌లో ప్రతిపాదించింది. తద్వారా రూ.17,000 కోట్లు ఆర్జించాలని అంచనా.

# శిథిలాల్లో అద్భుతం.. 228 గంటల తర్వాత ప్రాణాలతో బయటపడిన మహిళలు



అంకరా, ఫిబ్రవరి 16: తుర్కియే, సిరియాలో సంభవించిన వరుస భూకంపాలు మాటలకందని విషాదాన్ని నింపాయి. ఘోర విపత్తు తలెత్తి 9 రోజులు అవుతున్నా, నేటికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎటుచూసినా కూలిన భవనాల శిథిలాలు, వాటి కింద చితికిన బతుకులే దర్శనమిస్తున్నాయి. భూకంప ధాటికి భవనాలు పేకమేడల్లా కూలడంతో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. వేలాది మంది విగత జీవులుగా మారారు. మరికొందరు అయిన వారిని కోల్పోయి అనాథలుగా మిగిలారు. అసలు వారు ప్రాణాలతో ఉన్నారో లేరో తెలియని పరిస్థితి. ఘోర మృత్యుకంపం ధాటికి ఇరు దేశాల్లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య 42వేలు దాటింది. మొత్తంగా భారీ భూకంపం రెండు దేశాలోలన పూడ్చుకోలేని నష్టాన్ని, తీరని శోకాన్ని మిగిల్చింది. అయితే ఇప్పటికే పలుచోట్ల చిన్నారులు, మహిళలతో సమా కొంతమంది ప్రాణాలతో బయటపడడం అద్భుతమనే చెప్పాలి. భూకంపం వచ్చిన 9 రోజుల తర్వాత కూడా ఇద్దరు మహిళలు సజీవంగా బయటపడ్డారు. తుర్కియేలోని కహ్రామన్‌మారస్‌లో శిథిలాల కింద చిక్కుకున్న 45యేళ్ల మెలికే ఇమామోగ్లు, 74 యేళ్ల సెమిలే కెకెక్ అనే ఇద్దరి మహిళలను రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా బయటకు తీశారు. మహిళను రక్షించి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యాలను దారికా మేయర్ ముజాఫర్ బియిక్ షేర్ చేశారు. మరోవైపు భూకంపాల వల్ల తీవ్రంగా ప్రభావితమైన మరో తుర్కియే నగరం అంటాక్యాలో 228 గంటల తర్వాత గురువారం శిథిలాల కింద నుంచి ఎరిల్మాజ్ అనే మహిళతో పాటు ఆమె ఇద్దరు పిల్లలను సజీవంగా బయటకు తీశారు. రక్షించిన సిబ్బందితో మొదటగా ఆమె' ఇది ఏ రోజు' అని అడగటం విశేషం. అంతేకాకుండా తుర్కియేలో ధ్వంసమైన భవనం శిథిలాల నుంచి ముస్తఫా అనే 13 యేళ్ల బాలుడిని రక్షించారు. సుమారు 74 దేశాలకు చెందిన సహాయక బృందాలు ప్రజలను ప్రాణాలతో కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తున్నట్లు తుర్కియే ప్రభుత్వం తెలిపింది.

## సరిహద్దు కంచెవద్ద మిలిటెంట్లతో పోరు - ఒక ఉగ్రవాది మృతి, మరో ఇద్దరు పరారీ

శ్రీనగర్, ఫిబ్రవరి 16: రాష్ట్రంలోని అంతర్జాతీయ సరిహద్దుల్లో ఉన్న తంగ్‌ధర్ సెక్టార్‌లోకి మిలిటెంట్లు చొరబాట్లను సైన్యం అణిచివేసింది. ఈసందర్భంగా ఒక ఉగ్రవాది కూడా సైన్యం కాల్పుల్లో హతమయ్యాడు. 16వ తేదీ తెల్లవారుఝామున జరిగిన ఈసంఘటనలో తంగ్‌ధర్ సెక్టార్‌లో మిలిటెంట్లు వాస్తవాధీనరేఖ వెంబడి చొరబాట్లకు ప్రయత్నించడం గుర్తించారు. వెంటనే హెచ్చరికలుజారీచేసినా పెడచెవినపెట్టడంతో కాల్పులకు దిగి చొరబాట్లను కట్టడిచేసారు. ఈ కాల్పుల్లోనే ఒక మిలిటెంట్ చనిపోయినట్లు భద్రతాదళ అధికారులు ప్రకటించారు. సరిహద్దు కంచెను దాటుకుని ముగ్గురు ఉగ్రవాదులు భారత్‌లో చొరబడేందుకు నిర్ణయించారని వాటి సమాచారంతోనే భారీ ఎత్తున గాలింపు చర్యలుచేపట్టాని అదికారులు తెలిపారు. చెక్‌పోస్టుకు సమీపంలోనే ఉగ్రవాదులు, దళాల మధ్య కాల్పులు జరిగాయి. దీనితో ముగ్గురిలో ఒకరు చనిపోగా మిగిలిన వారు పాక్‌వైపు పరారయ్యారని తెలిపారు.




## బిబిసి కార్యాలయాల్లో మూడోరోజూ కొనసాగిన ఐటి సర్వే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: ప్రతిష్ఠాత్మక మీడియా సంస్థ బిబిసిపై ఆదాయం పన్ను(ఐటి)శాఖ సర్వే మూరోరోజూ కొనసాగింది. ఢిల్లీ, ముంబయిల్లోని బిబిసి కార్యాలయాల్లో మంగళవారం ఉదయం 11..30కి మొదలైన సర్వే గురువారం కూడా కొనసాగింది. పన్ను ఎగవేతకు పాల్పడుతోందన్న అనుమానంతో ఆ సంస్థ కార్యాలయాల్లో ఐటి అదికారులు సర్వే నిర్వహిస్తున్నారు. దాంతో, బిబిసికి చెందిన 10మంది ఉన్నతస్థాయి సిబ్బంది తమ ఇళ్లకు కూడా వెళ్లకుండా ఆఫీసుల్లోనే ఉండి ఐటి అదికారులకు వివరాలు అందిస్తున్నారు. ఐటి అధికారులు భారత్‌లో బిబిసి కార్యకలాపాలకు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తున్నారు. బిబిసిలోని ఆర్థిక విభాగాలకు చెందిన సిబ్బందిని ఇళ్లకు కూడా వెళ్లనీయకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాత్రికేయులు, ఇతర సిబ్బందిని మాత్రం రాత్రివేళ ఇళ్లకు వెళ్లేందుకు అనుమతిస్తున్నారు.

తమ కార్యాలయాల్లో సర్వే జరుగుతున్నా..భారత్‌లో బిబిసి ప్రసారాలు ఎప్పటిలాగే కొనసాగుతాయని ఆ సంస్థ తెలిపింది. 2002 గుజరాత్ అల్లర్లపై ఇండియా..ది మోడీ క్వశ్చన్ పేరుతో బిబిసి డాక్యుమెంటరీని రూపొందించడంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. 2002లో గుజరాత్ సిఎంగా ప్రధాని మోడీ ఉన్న సమయంలో ఆ అల్లర్లు జరిగిన విషయం గమనార్హం. మోడీకీ, బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం సాగించడంలో భాగంగానే ఆ డాక్యుమెంటరీని రూపొందించారని బిజెపి నేతలు అంటున్నారు. ఆ డాక్యుమెంటరీని భారత్‌లో ప్రసారం చేయకుండా ఇప్పటికే కేంద్రం చర్యలు చేపట్టింది. యుట్యూబ్‌తోపాటు ట్విట్టర్‌లో వాటిని ప్రసారం కాకుండా నిలిపి వేయాలని ఆదేశించింది.

## ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న వైరస్ 67.81కోట్లకు పెరుగుతున్న కేసులు

### 67.86 లక్షలకు చేరుకున్న మరణాలు

జెనీవా, ఫిబ్రవరి 16: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకేసులతోనే చిక్కుసమస్యలన్నీ ఎదురవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 67.81 కోట్లమందికి కరోనాసోకి 67.86 లక్షలమంది చనిపోయారు. మరో 40,974 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.56 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.12 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.28 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.41 కోట్లకుపైగా నమోదుకాగా 16.06 లక్షలమంది చనిపోయారు. 8085 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.62 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.34 లక్షలమంది చనిపోయారు. మరో 15,600 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లకుపైగా రోగులు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79 కోట్లకేసులు నమోదుకాగా వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,212 మందిపరిస్థితి ఆందోళనకరగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,40,904 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 2,58,562 మంది చనిపోయారు. రికవరీలు 1.21కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,58,987 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,748 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నట్లు నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.

# పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు దాఖలైన రెండు నామినేషన్లు

## - రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో:** కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు రెండు నామినేషన్లు దాఖలైనాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ వారి ఉత్తర్వుల మేరకు ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలిలో కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి గురువారం రెండు నామినేషన్లు కాంగ్రెస్ పార్టీ తరుపున వెన్నపూస



నామినేషన్ దాఖలు చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లాకలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. దాఖలైన నామినేషన్లలో కడప-కర్నూలు-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్ట భద్రుల నియోజకవర్గానికిగాను వైఎస్ఆర్ రవీంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ఉపాధ్యాయుల నియోజకవర్గానికి గాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎం.వి. రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

# నైతిక విలువల సమాహారమే విద్య పరమార్థం

## - అంబేద్కర్ చెప్పి ఆచరించింది అదే
## - విసి ప్రొఫెసర్ రాజశేఖర్ వెల్లడి
## - అంబేద్కర్ భావజాలం ఎన్ఇపిపై జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** సమాజంలో నైతిక విలువలు గల మనిషిగా జీవించాలంటే దానికి విద్య ఒక్కటే దిక్సూచి అని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు.డాక్టర్ అంబేద్కర్ బావజాలం నూతన విద్యా విదానం 2020అనే అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారం భమైంది. సదస్సుకు ముఖ్య అతిధిగా పాల్గొన్న విసి రాజశేఖర్ మాటా ్లడుతూ వ్యక్తి సర్వతో ముఖాభివృద్ధికి విద్య దోహదపడుతుందని వ్యక్తిగత వృద్ధితోపాటు ఇతరుల అభ్యున్నతికి తోడ్పడాలనే భావనలు బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పి ఆచరించారని గుర్తుచేశారు.ప్రతి ఒక్కళ్ళు వారి వ్యక్తిగత అబివృద్ధితోపాటు ఇతరులకు తోడ్పాటు అందించాలని అంబేద్కర్ చెపి ్పనట్లు పేర్కొన్నారు.విద్య అనే ఆయుధం ముందు ప్రతి ఒక్కరూ సమానమే అని గుర్తుచేశారు.విద్య ద్వారా వ్యక్తి హుందా తనం హోదా నైతిక విలువలు విధానాల్లో మార్పులు అంబేద్కర్ భావజాలం నూతన విద్యావిధానం పై ఏ విధంగా ఉంటుందని చర్చ అవసరమని ఆ విధంగా సదస్సు నిర్వహించడం అభినందనీయమని సదస్సు డైరెక్టర్ అశోక్‌కుమార్ ను అభినందించారు.కీలకోపన్యాసకులుగా పాల్గొన్న మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య ఎం.వనజ మాట్లాడుతూ విద్య అనేది ఒక అస్త్రం వంటిదని మనతోపాటు ఇతరులకు పంచితేనే దానికి సార్థకత ఉంటుందని పేర్కొన్నారు.భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7దశాబ్దాలు గడుస్తున్న దాన్ని అందరికీ చేర్చడంలో మాత్రం కొంత వెనుకబాటు కనిపిస్తుందని పేర్కొన్నారు.1986లో వచ్చిన విద్యా విధానంలో మార్పులు చేర్పులు చేస్తూ 2020లో




తీసుకొచ్చిన కొత్తవిద్యా విధానం అమలు అవసరమన్నారు.సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ వై.అశోక్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన విధానానికి తగినట్లుగా సదస్సులు నిర్వహించి విలువైన సూచనలు చర్చా గోష్ఠులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.భారత ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంపై ఇటువంటి సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సదస్సులో గౌరవాతిథులుగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్ ఈ రవీంద్రబాబు,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపరాణి,వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రవిశేఖర్,సిడిసిడి ప్రొఫెసర్ కె.మధుబాబు ప్రసంగించారు.

# నందీశ్వరులకు నిలయం శ్రీకాళహస్తి

# పరమేశ్వరుని దర్శనానికి నందీశ్వరుని అనుమతి అవసరం

**(శ్రీకాళహస్తి - ప్రభాతవార్త)**

**చి నందీశ్వర నమస్తుభ్యం!**
**శాంతానంద ప్రదాయతం!!.**
**మహాదేవేశ శేవార్దం!**
**అనుజ్ఞానం మర్హశిం!!**
**వృషప్య వృషణాం దృష్ట్వా!**
**ఈశ్వరస్వావలోకనం!!**
**శృంగ మద్దె శివం దృష్ట్వా!**
**కైలాసం భవతి ధృవం!!**

ై పద్యాలల్లో ప్రమథ గణాల్లో మొట్టమొదటి వాడైన నందీశ్వరుని ప్రాధాన్య తను చక్కగా వివరించారు.ఏ శైవక్షేత్రంలో అయినా శివుని దర్శించుకోవడానికి ముందు నందీశ్వరుని అనుమతి కావాలన్నది భావ .శాంతానంద ప్రదాయమైన నందీశ్వరునికి సమస్కారం. పరమేశ్వ రుని దర్శనానికి నీ అనుమతి ఇవ్వ నందీశ్వరా! అంటూ పేర్కొన్నారు. రెండవ శ్లోకంలో తిరుగుప్రయాణంలో నందీశ్వరుని వృషణాలను తాకుతూ కొమ్ముల నుంచి దర్శిస్తే కైలాసాన్ని దర్శించినంత భాగ్యమని పేర్కొన్నారు.ఈ ఏడాదో మహాశివరాత్రి పర్వదినం' శనివారం వచ్చింది. అంతేకాకుండా అరుదైన ఈ రోజు రావటం మహాశివరాత్రి శనివారం త్రయోదశి రావటంతో నందీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించాలని పండితులు చెబుతున్నారు. 12 సంవత్సరాలకొక మారు ఇలాంటి అవకాశం వస్తుందని చెబుతున్నారు. కాబట్టి ఈ సారి శివరాత్రి నాడు శివయ్యతో పాటు ఆయన ముందు ఉండే నందీశ్వరుని దర్శనం మహాభాగ్యమని చెబుతున్నారు.

**నందీశ్వరులకు నిలయం శ్రీకాళహస్తి నిలయం:**

అలాంటి నందీశ్వరునికి శ్రీకాళహస్తి దివ్య క్షేత్ర ంలో ప్రాధాన్యత కల్పించాలంటూ పలువురు కోరుతున్నారు.సాధారణంగ శైవక్షేత్రాలల్లో ప్రముఖమైనది శ్రీశైలం కొ ండకు వెళితే ముందుగానే మల్లన్నను నందీశ్వరుని కొమ్ముల నుంచి దర్శిస్తారు.అయితే వాయులింగక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామిగర్భలాయానికి ఎదురుగా వెలసినా స్వయంభువు నంది ఉంటుంది.ధ్వజస్తభం ఎదురుగా పడమరగా ఆలయ ప్రధాన గొడల ప్రక్కన్న పెద్ద నల్లరాతిలో నందిని ఏర్పాటు చేశారు.దర్శనానికి వెళ్ళె భక్తులు మొదట నంది వృషణాలలను తాకి దండం పెడుతుంటారు. కాగా ధ్వజస్థంభం ఎదుట ఓ సూక్ష్మనందిని ఏర్పాటు చేసారు. ఇలా దక్షిణ కైలాసంలో పలుచోట్ల నింది విగ్రహాలను ఏర్పాటు చేసారు.ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఉన్న ఏక శిలా విజయస్థంభంపై నందిని ఏర్పాటు చేసారు. ఉత్సవాల్లో కూడా ముందు ఏనుగు తరువాత నంది వెళుతుంటాయి. శ్రీకాళహస్వీశ్వరాలయంలో వెలసిన నంది ప్రాధాన్యత భక్తులకు తెలియజేయటానికి ప్రయత్నించాలని కోరారు.ఎంతో ప్రాశస్త్యం ఉన్న నంది శ్రీకాళహస్తిలో పట్టించుకోవడం లేదనే అసంతృప్తి భక్తుల్లో ఉంది. అ ందుకనో భక్తులు నందీశ్వరుని వద్ద మంచి క్యూ ఏర్పాటు చేసి అక్కడ ప్రాధాన్యత తెలపాలని కోరుతున్నారు. వాయులింగేశ్వరుని సన్నిధిల్లో స్వయంభువు నంది వెనుక రాగి నందిని ఏర్పాటు చేశారు.విఐపిలు,స్థానికులు ఈ మార్గంగుండా వెళ్ళుతు నందికొమ్ముల నుంచి దర్శనం



చేసుకుంటారు.సామాన్య భక్తులకు మాత్రం ఈ ప్రాధాన్యతను గుర్తించక వాయులింగేశ్వరుని దర్శించుకుంటు వెళ్తుంటారు.ఆలయంలో నిర్వహించే పంచకాల పూజలల్లో ఎంతో ప్రాధా న్యత కల్గిన నంది స్వయంభువునందికి అత్యంత ప్రాధాన్యమైన నందీశ్వరుని ఈ దివ్యక్షేత్రంలో ఎంతో ప్రాధాన్యం ఇస్తారు.అక్కడ పిండం పెట్టడం ప్రాధాన్యత ఇచ్చారు.సాధారణంగా ఆలయంలో ఆనవాయితీ.

# కేవీబీపురం చేరిన లోకేష్ పాదయాత్ర

**కేవీబీ పురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2వ రోజు గురువారం కేవీబీ పురం మండలంలో జరిగింది. ఈ పాదయాత్రలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అడుగడుగునా మంగళహారతులు, కొబ్బరికాయలు, గజమాలతో, పూల వర్షం కురిపించారు. రోడ్డుకిరువైపులా జనసందోహంతో ఆయనకి స్వాగతం పలికారు. కేవీబీ పురం మండలం రాజులకండ్రిగ, రాగిగుంట, కొత్తూరు, మహాదేవపురం, ఎంఏ రాజులకండ్రిగల మీదుగా యువగళం పాదయాత్ర నిర్వహించారు. లోకేష్‌కు క్రేన్లతో భారీ పూల గజమాలతో భారీ ఎత్తున టపాకాయలతో పేలుస్తూ గ్రామస్థులు, యువకులు, మహిళలు పలు చోట్ల కర్పూర హారతులు ఇస్తూ దిష్టి టెంకాయలు కొడుతూ స్వాగతం పలికారు. కేవీబీ పురం మండల కేంద్రం దాటుకున్న తరువాత మధ్యలో ఓ చోట వందల మంది ఆయనను చూడటానికి పొలం గట్లపైన ఆయన వెళ్లి వారితో మాట్లాడడం రైతుల సమస్యలు తెలుసుకోవడం వారితో సెల్ఫీలు దిగారు. ఎంఏ రాజులకండ్రిగ గ్రామంలో మాజీ సర్పంచ్ లోకి నాయుడు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఆ నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఎన్నో రకాలుగా సబ్సిడీ అందించిందని, అవన్నీ తీసేశారని రైతులకు మోటార్లు పెట్టాలా బిగించాలంటున్నారని, నాలుగు ఫ్యాక్టరీలు రన్ అవుతుంటే నేడు ఒక ఫ్యాక్టరీ కూడా సక్రమంగా నడవక రైతులకు ఇంత వరకు చెరకు బకాయిలు చెల్లించలేక ఇబ్బందులను పెట్టిందని ఆయన భూసార పరిస్థితి చేస్తామని చెప్పారని తెలిపారు. భూసారం చేయడం లేదు రైతులకు బీమా పంపించారు. ఆ నాడు 35 కోట్ల సబ్సిడీ ఇచ్చామని సబ్సిడీ మాటే కరువైందని అప్పులున్న రైతు రాష్ట్రం ఏదంటే ఒక ఆంధ్రప్రదేశ్‌గా నేడు జగన్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. రైతులకు ఎన్నో రకాలుగా రాయితీలు సబ్సిడీ రూపం ఇచ్చి పాలనను అభివృద్ధి పరచాలని వ్యవసాయంలో కాని, పాడి పరిశ్రమలు కాని, సిరి కల్చర్ కాని, రైతు శ్రేయస్సుకు మంజూరు చేసిన ఘనత ఒక చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీని రాయలసీమ వ్యక్తిగా ఉన్నాడా ఆయన ఎక్కడో హైదరాబాద్‌లో పెరిగాడని రాయలసీమ రైతులు భవిష్యత్ ఏమవుతుందోనని ఆయన ఇంకా చాలా నేర్చుకోలేని సీఎం పనులు చేయడం ధరలు పెంచేశారని, ఇకనైనా రైతులు, ప్రజలు మారకపోతే ఇంకా నష్టపోతారని మీరంతా సైకో రాజ్యం పోయి సైకిల్ రాజ్యం తెచ్చుకోవాలని ఆ నాడు ప్రజలు బాగుంటారని తెలిపారు. కనీసం టేబుల్ వేసుకుంటే లాగేశారని అందుకనే నేను కుర్చీలు తెచ్చుకున్నానని నన్ను ఆపేది లేదని నాకు మనోధైర్యం ఉందని రిలయన్స్ ఫ్యాక్టరీ తెచ్చానని, నా ఇంట్లో నాకు నేర్పిన పాఠం పోరాటం అని ప్రజల కోసం నేను 400 రోజులు చేస్తున్నానని జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్ర రథోపాలు చేశాడని సమాజానికి ఏది మేలు చేయలేదని ఇంత దరిద్రపు పాలన ఏ రాష్ట్రంలో లేదని ప్రభుత్వ పాలన విధానంపై రైతులకు చేసిన అన్యాయాలపై విరుచుకుపడ్డారు. ఎన్నో కుయుక్తులు చేశారని నా మీద ఎన్నో కేసులు పెట్టారని ఎన్ని కేసులు పెట్టినా 4400 కేసులు పెట్టినా జంకేది లేదని పోరాటం మీ కోసం చేస్తున్నానని అందుకు మీరంతా కూడా సహకరించాలని తెలుగుదేశం పార్టీని విజయవంతంగా గెలిపించుకోవాలని ఆయన కోరారు.




డిక్సన్ కంపెనీ బస్సుముందు సెల్ఫీ తీసుకుంటున్న నారా లోకేష్

మార్గమధ్యంలో డిక్సన్, శ్రీసిటీ కంపెనీ బస్సులు ఆపి సుమారు వంద మంది ఆయనకు కరచాలనం చేసి ఆయన బస్సులోకి వెళ్లి నమస్కారం చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించండి మద్దతు పలికి విజయం చేకూర్చండని తెలుగుదేశం పార్టీ వస్తే మరిన్ని ఫ్యాక్టరీలు తెచ్చేందుకు అవకాశం కల్పిస్తారని ఆయన భరోసా ఇచ్చారు. బస్సులో ఉన్న ఉద్యోగులతో సెల్ఫీలు దిగారు. అనంతరం రాష్ట్ర స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, సత్యవేడు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి హెలెన్, మాజీ ఎమ్మెల్యే హేమలత, రాజశేఖర్, పనబాక లక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకుడు శివరావు, రామాంజనేయులు, మునస్వామియాదవ్, గోపినాథ్‌రెడ్డి, లోకి నాయుడు, హరి, వాసు, బాలాజీ, సర్పంచ్ కేశవనాయుడు, వెంకట్రామయ్య, తిమ్మసముద్రం సర్పంచ్ దొరబాబు, కేశవనాయుడు, గోవర్ధన్, కిరణ్‌యాదవ్, మునస్వామియాదవ్, చెంగారెడ్డి, మునికృష్ణారెడ్డి, మునికృష్ణారెడ్డి, విజయకుమాం ^నాయుడు, శ్రీహరి యాదవ్, సర్పంచ్ రాజు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై మహాశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు

# ఆర్జిత సేవగా కళ్యాణోత్సవం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 16, ప్రభాతువార్త" :** ఇంద్రకీలాద్రి, శ్రీ ఇంద్రకీలాద్రి, దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి (18న) రోజున రాత్రి 12 గంటలకు శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దివ్య లీలా కళ్యాణోత్సవము వైభవోపేతముగా నిర్వహిస్తామని, కళ్యాణోత్సవ సేవలో రూ.1,116/-లు చెల్లించి దంపతులు పాల్గొనవచ్చన్నారు. మాఘ ఏకాదశి సందర్భంగా లోక సంరక్షణార్ధం వేదపండితులు సూర్యోపాసన సేవ నిర్వహించారు. మహ శివరాత్రి సందర్భంగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు మరియు వైదిక కమిటీ సభ్యులు ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, లైటింగ్, శానిటేషన్ తదితర పనులను పరిశీలించారు. సదరు పనుల గురించి ఆలయ ఎఈ కెవిఎస్ కోటేశ్వరరావు మరియు ఇంజనీరింగ్ సిబ్బంది వీరికి వివరించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్య, నంబూరి రవి, వైదిక కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాస శాస్త్రి, ఆలయ ఏఈ ఎస్ రమేష , బి.వెంకటరెడ్డి మరియు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

**- నిత్యాన్నదాన పథకానికి విరాళం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి గుణదల, గరుడాస్ క్రెస్ట్, విజయవాడకు చెందిన జీఎస్ చక్రవర్తి మరియు కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు, పల్నాడు జిల్లా, చిలకలూరిపేటకు చెందిన జె.చంద్రమౌళి కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు విరాళాన్ని ఆలయ చైర్మన్ రాంబాబుకు అందజేశారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు.



ఆలయ చైర్మన్‌కు అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు

# గ్రూప్-2కు 5.51 లక్షల దరఖాస్తులు

## ముగిసిన దరఖాస్తు ప్రక్రియ.. పరీక్ష తేదీలు త్వరలో ఖరారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ గురువారంతో ముగిసిందని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టులకు గత ఏడాది డిసెంబర్ 22న నోటిఫికేషన్ నంబర్ 28-2022ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసిన విషయం తెలిసిందే. నోటిఫికేషన్ అనంతరం ఈ ఏడాది జనవరి 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు లను స్వీకరించడం ప్రారంభించారు. గురువారం(ఫిబ్రవరి 16) వరకు దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు గడువు ముగిసే సరికి రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేశారు. గ్రూప్-2 పరీక్షను ఎప్పుడు నిర్వహిస్తారనేది త్వరలోనే ప్రకటిస్తామని టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది.

# మూడురోజుల కింద ప్రేమజంట అదృశ్యం

## చెరువులో తేలిన మృతదేహాలు

**రామాయంపేట మున్సిపాలిటీ (నార్సింగి), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో విషాదం చోటు చేసుకుంది. మూడు రోజుల కింద అదృశ్య మైన ప్రేమజంట గ్రామంలోని చెరువులో గురువారం శవాలై తేలారు. రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి కథనం ప్రకారం.. నార్సింగి మండల కేంద్రానికి చెందిన కల్పన అనే వివాహిత మహిళ,అదే గ్రామానికి చెందిన ఖలీల్ అనే యువకుడు మూడు రోజుల క్రితం కన బడకుండా పోయారని వారి బంధువులు ఫిర్యా దు చేశారన్నారు. ఫిర్యాదు మేరకు పోలీ సులు గాలించగా నార్సింగి చెదువు వద్ద వారి చెప్పులు,బైక్ కనబడడంతో చెరువులో గత 2 రోజులుగా గజ ఈతగాళ్లచే గాలించగా అదృ శ్యమైన ప్రేమజంట కల్పన, ఖలీల్ మృతదేహాలు నేడు లభ్యమయ్యాయని తెలిపారు. కాగా కల్పనకు రెండు నెలల క్రితం వివాహ మైందని, ప్రేమ విఫలం చెందడం కల్పనకు ఇష్టం లేకుండా వేరే వ్యక్తితో వివాహ కావడం తో కల్పన, ఖలీల్‌లు ఇద్దరు అనుకొని ఆత్మ హత్య చేసుకుని ఉంటారని ప్రాథమిక నిర్ధార ణలో తేలిందని అన్నారు. ఆ దిశగా విచారణ ప్రారంభించ మని పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. మృత దేహాలను రామాయంపేట ప్రభుత్వ ఆసు పత్రికి తర లించి, కేసు విచారణ చే స్తున్నా మని సీఐ చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు.

# గుజరాత్‌లో రోడ్డుప్రమాదం

## ఏడుగురు మృతి.. మరో ఎనిమిదిమందికి తీవ్రగాయాలు

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 16:** రాష్ట్రంలోని పటాన్‌జిల్లా వారాహి దగ్గర ఒక ట్రక్కును జీపు ఢీకొన దంతో ఏడుగురు మృతిచెంది మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం ధాటికి జీపు టైర్ పగిలిపోవడంతో అదుపుతప్పింది.ప్రమాదసమయంలో జీపులో మొత్తం 15 మంది వరకూ ఉన్నారు. గాయపడ్డ క్షతగాత్రులను అంబులెన్స్‌లోస్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏడుగురి మృత దేహాలను పోస్టుమార్టంకోసం తర లించారు. ప్రమాద సమ యంలో జీపు బోల్తా పడకపో వడంతో పెనుప్రమాదం తప్పింది. మహీంద్ర జీపు 15 మందితో వారాహికి వెళుతోంది. ఈ క్రమంలో అటుగా వస్తున్న ఓ ట్రక్కును జీపు ఢీకొట్టిం ది. దీనితో ప్రమాదం ధాటికి జీపు టైర్ ఒక్కసారిగా పేలిపోయింది. అయితే జీప్ వేగంతో ఉండటంతో కుదుపులకు లోనుకాగా లోపల ఉన్నవారంతా ఒకరికొకరు బలంగా ఢీకొన్నారు. అలాగే మరికొంత మంది జీపునుండి రోడ్డుమీద పడ్డట్లు తెలుస్తోంది. మొత్తం 15 మందిలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా మరో 8 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాదం ఎప్పుడు ఎటువైపునుంచి వస్తుందో కూడా తెలియనివిధంగా సంభవిం చడంతో మృతుల కుటుంబాలు హాహాకారాలు చేస్తున్నాయి.

## సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా

# ప్రభుత్వాస్పత్రులో మొక్కలు నాటాలి.. పండ్లు పంపిణీ చేయాలి!

**హైదరాబాద్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్ర పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాస రావు మరో వివాదంలో చిక్కు కున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు రావు జన్మదినం సందర్భంగా నేడు(శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో మొక్కలు నాటాలని.. అలాగే రోగులకు పండ్లు పంపిణీ చేయాలని పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ జి శ్రీనివాసరావు సర్క్యులర్ జారీ చేశారు.

# పండుగ వాతావరణంలో కెసిఆర్ క్రికెట్ ట్రోఫీ సంగ్రామం షురూ

- తరలివచ్చిన క్రీడాభిమానులు.. కిటకిటలాడిన స్టేడియం
- హాజరైన మంత్రి హరీశ్‌రావు, హీరో నాని, అంబటి రాయుడు
- సిద్దిపేట నుంచి వజ్రంలాంటి క్రీడాకారులను తయారు చేస్తాం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం కెసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు అధ్వర్యంలో ప్రతి యేటా సిద్దిపేటలో నిర్వహించే సిఎం కెసిఆర్ ట్రోఫీ జిల్లా కేంద్రంలోని స్టేడియంలో గురువారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. క్రికెట్ ట్రోఫీని మంత్రి హరీష్‌రావు, న్యాచురల్ స్టార్ నాని, క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. వేదికపై న్యాచురల్ స్టార్ నాని నటించిన దసరా చిత్రానికి సంబం ధించిన వాల్ పోస్టర్‌ను అభిమానులు, సిద్దిపేట ప్రజల మధ్య అవిష్కరించారు. సిఎం కెసిఅర్ క్రికెట్ ట్రోఫీకి క్రీడాభిమానులు, ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ శ్రేణులు, క్రీడాకారులు పెద్దయెత్తున్న తరలి రావడంతో స్టేడియం కిటకిటలాడింది. ట్రోఫీలో 368 జట్లు, 5,600 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. అంతర్జా తీయ నియమ నిబంధనలతో టోర్నీ కొనసాగుతుంది. టోర్నీలో విన్నర్‌కు రూ. 2 లక్షలు, రెండో బహుమతిగా రూ.1 లక్ష నగదు బహుమతిగా అందించడం జరుగు తుంది. మ్యాన్ అఫ్ ద సిరీస్‌కు రూ.50 వేల నగదు బహుమతి ఇవ్వనున్నారు. ప్రతి మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఫ్యాన్ అఫ్ ద మ్యాచ్ వెయ్యి రూపాయాల నగదు, సిక్స్ కొట్టిన వారందరికీ ప్రతి సిక్స్‌కు రూ.500 నగదు బహుమతి ఇవ్వనున్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాధాకృష్ణశర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, గుండ్ల యోగి,వరల కవితసురేష్, అర్‌టిఏ సభ్యులు ఇర్షద్, బిఆర్ఎస్ నాయకులు సాకి అనంద్, గుడాల శ్రీకాంత్‌గౌడ్, వంగ తిరుమల్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ దరిపల్లి శ్రీను, నిర్వాహకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కలకుంట్ల మల్లికార్జున్ తది తరులు పాల్గొన్నారు.

**వజ్రం లాంటి క్రీడాకారులను తయారు చేస్తాం : మంత్రి హరీశ్‌రావు**

సిద్దిపేట స్టేడియం నుంచి వజ్రంలాంటి క్రీడాకారులను తయారుచేస్తామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిఎం కెసిఅర్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్టేడియంలో సిఎం కెసిఅర్ ట్రోఫీ సీజన్-3 టోర్నీని ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కిందన్నారు. సిఎం కెసిఅర్ నాయకత్వంలో పేద లకు ఎన్నో అద్భుతమైన సంక్షేమ ఫలాలు అందుతున్నా యన్నారు. గొప్ప క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడని తెలిపారు. 140 కోట్ల జనాభాలో 11 మంది సభ్యులు అడే ఇండియా జట్టులో తెలుగు రాష్ట్రం నుంచి అడిన క్రీడాకారుడు అంబటి రాయుడు అన్నారు. సినీహీరో నాని నటించిన దసరా తప్పకుండా విజయం సాధిస్తుందని అశాభావం వ్యక్తం చేశారు.

# పాటల చిత్రీకరణలో 'కస్టడీ'

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. ప్రస్తుతం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. లీడ్ పెయిర్ నాగచైతన్య, కృతిశెట్టిపై ఒక పాటను గ్రాండ్‌గా రూపొందిస్తున్నారు. ఈ పాట చిత్రీకరణ కోసం ఏడు విభిన్నమైన భారీసెట్లు వేశారు. ఇళయరాజా , యువన్ శంకర్ రాజా కలిసి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరిస్తున్న పాటకు శేఖర్ మాస్టర్



కొరియోగ్రఫీ అందిస్తున్నారు. సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కు మంచి స్పందన వస్తోంది.. అరవింద్‌స్వామి విలన్‌పాత్రలో నటిస్తున్నారు ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనుంది.. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటిగా ఉంది.. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం మే12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది

# 'వెయ్ దరువెయ్' టీజర్ రిలీజ్

సుప్రీం హీరో సాయిధరమ్‌తేజ్ చేతులమీదుగా 'వెయ్ దరువెయ్' టీజర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసినిమా టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు సినిమా చూడాలి అని కుతూహలాన్ని రేపుతోందన్నారు. సినిమా కచ్చితంగా తెలుగులో సక్సెస్





అవ్వాలని, సాయి అన్నకు, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌కు మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. సినిమాలో పనిచేసిన వాళ్ల అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. హీరో సాయి రామ్ శంకర్ మాట్లాడుతూ, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. కోటికి పైగా వ్యూస్ రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. రద్శకుడు నవీన్‌రెడ్డి మాట్లాడుతూ, హీరో సాయి గారు నా మీద ఉంచిన నమ్మకాన్ని జయించానని అనుకుంటున్నానని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ గారికి థాంక్స్ అన్నారు కార్యక్రమంలో ప్రొడ్యూసర్ దేవరాజ్, హీరో కెరీర్‌లో మంచి హిట్ అవుతుందన్నారు. ఇది మేమంతా గట్టిగా నమ్ముతున్నామన్నారు. మార్చిలో రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నామని వెల్లడించారు.









# ఈ విజయం 'రైటర్ పద్మభూషణ్'కు రాసిపెట్టుంది: నాని



రైటర్ పద్మభూషణ్ చిత్రం యూనిట్‌ను నాచురల్‌స్టార్ నాని అభినందించారు. సుహాస్ హీరోగా నటించారు. షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్ర, చంద్రుమనోహర్ నిర్మించారు.. ఈచిత్రం పెద్ద విజయం అందుకుంది.. స్టార్‌హీరోలు ఈచిత్రంపై ప్రశంసల జల్లు కురిపించారు. తాజాగా నాచురల్‌స్టార్ నాని , రైటర్ పద్మభూషణ్ యూనిట్‌కు అభినందనలు తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంతకుముందు చాలా సార్లు చెప్పానని, సుహాస్ నా ఫేవరేట యాక్టర్ అననఆనరు. ఈచిత్రం గొప్పగా ఆడుతోందన్నారు. ఇంత మంది నుంచి ప్రశంసలు వస్తున్నాయన్నారు.. చాలా ఆనందంగా ఉందన్నారు. సుహాస్‌కు అభినందనలు అని

# 'బంగారు తెలంగాణ' త్వరలో రిలీజ్


బిపిన్, రమ్య జంటగా షిరిడీ సాయి క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి రమ్య సమర్పణలో సాయిచరణ్, సాయి త్రిశాంక్ నిర్మాణ సారధ్యంలో డాక్టర్ ఏవిస్వామి, డాక్టర్ ఏవీ అనురాధ కోప్రొడ్యూసర్స్‌గా బిపిన్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం బంగారు తెలంగాణ.. సెన్సార్ పూర్తిచేసుకుంది. యు సర్టిఫికెట్ అందుకుంది. అతి త్వరలో తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా



నిర్మాత, దర్శకుడు బిపిన్ మాట్లాడారు. ఫిబ్రవరి 17న పుట్టినరోజు జరుపుకుంటున్న ప్రజల మనిషి తెలంగాణ సిఎం కెసిఆర్ అని అన్నారు. బంగారు తెలంగాణ కోసం ఎంతో మంది విద్యార్థులు ఉద్యమాలు చేసి తమ ప్రాణాలను అర్పించారన్నారు. అలాగే కేసిఆర్‌గారు ఆమరణనిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలకు సైతం లెక్కచేయ కుండా పోరాడారని అన్నారు. వారందరి సమష్టి కృషి కారణంగానే బంగారు తెలంగాణ సాధ్యమైందన్నారు. తెలంగాణ రాక ముందు, వచ్చిన తర్వాత విషయాలను ఈచిత్రంలో చూపించటం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేలా ఈచిత్రం ఉంటుందన్నారు.

# టివి రంగానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి 'తలసాని'

తెలంగాణ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఒకరోజు ముందుగానే గురువారం నాడు తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా టెక్నీషియన్లు, వర్కర్స్ ఫెడరేషన్ నిర్వహించింది.. యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు సాయంత్రం దాకా నిర్వహించారు. టివి ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడ నాగబాల సురేష్, ప్రస్తుత ఫెడరేషన్ అధ్యక్షుడు కె.రాకేష్, జనరల్ సెక్రటరీ పి.విజయ్‌కుమార్, ట్రెజరర్ కె.నరేందర్‌రెడ్డి, గ్రాఫిక్స్ యూనియన్ అధ్యక్షుడ మోహన్‌రాజు, మ్యూజిక్ యూనియన్‌అధ్యక్షుడు ఖుద్దూస్, డాన్సరీ యూనియన్ అధ్యక్షుడు ఇ.రమేష్ ఇలా అన్ని యూనియన్ల తాలుకూ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు




పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను గుర్తుచేస్తూ రాసిన పాట చాలా బాగుందన్నారు. రచయిత, సంగీత దర్శకులకు అభినందనలు తెలిపారు. ఈరోజుల్లో టెలివిజన్ రంగానికి ఎంతోప్రాధాన్యత ఉందని, తెలుగు భాషలోనే అధిక సంఖ్యలో సీరియల్స్ నిర్మాణం జరుగుతున్నట్టు తెలుస్తోందన్నారు. ఫెడరేషన్‌వారు టివి నగర్, టివి భవనన కావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని అది ఇచ్చే సందర్భం కూడ త్వరలోనే వస్తుందన్నారు. ఈ రంగంలో వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, అర్హులందరికీ ఆరోగ్యశ్రీ, కల్యాణలక్ష్మి పథకాలన్నీ ఏర్పాటు చేస్తామన్నారు. టివి రంగానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తెలంగాణ ఎఫ్‌డిసి ఛైర్మన్ అనిల్ కూర్మాచలం, తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, వివికె అధినేత విజయ్‌కుమార్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్సీ పురాణం సతీష్ పాల్గొన్నారు

**తమిళచిత్రం 96లో తనదైన నటనలో ఆకట్టుకున్న గౌరి జి.కిషన్ తర్వాత జాను అనే చిత్రంలో నటించి మెప్పించింది.. ఇపుడామె హీరోయిన్‌గా నటించిన తొలి తెలుగు చిత్రం 'శ్రీదేవి శోభన్‌బాబు'.. సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్నారు. ప్రశాంత్‌కుమార్‌దిమ్మల దర్శకత్వం వహిస్తున్నారు. గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని సుస్మిత కొణిదెల , విష్ణుప్రసాద్ నిర్మిస్తున్నారు.. ఈసినిమాను ఫిబ్రవరి 18న విడుదల చేస్తున్నారు. ఈనేపథ్యంలో హీరోయిన్ గౌరి.జి.కిషన్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..**



# అందుకే అన్నీ తెలుసు కుంటున్నా

vaartha.com

2018లో 96తో కెరీర్ స్టార్ట్ చేశా.. అపుడు నేను 12 చదువుతునాన. నా బోర్డ్ ఎగ్జామ్స్ జరుగుతున్నపుడు 98 కోసం ఆర్టిస్టులు కావాలని ఆడిషన్స్ పోస్టర్ కన్పించింది.. నేనెపుడూ నటిగా అవ్వాలని అనుకోలేదు. కానీ ఆడిషన్ గురించి వినగానే మా పేరెంట్స్ చాలా సపోర్ట్‌చేశారు. బేసిగ్గా నేను ట్రెయిన్డ్ భరతనాట్యం డ్యాన్సర్‌ని. నాకు స్టేజ్‌మీద ఉపయోగ పడుతుందని అన్పిస్తే ఆడిషన్స్‌కు వెళ్లమని మా వాళ్లు చెప్పారు. అలాగే ఆడిషన్స్‌కు వెళ్లాను. అది వన్ ఇయర్ ప్రాసెస్ అయింది.. ఒకసారి ఆడిషన్ ఇచ్చాక ఇంకో నాలుగు రౌండ్స్ ఉన్నాయని అన్నారు. వెళ్లాను.. నిజానికి త్రిష చాలా టాల్‌గా ఉంటుంది.. అమె లుక్ ఎలా ఉంటుంది? ఈ అమ్మాయి ఆ లుక్‌కి మ్యాచ్ అవుతుందా. అనే విషయాలు గురించి మాట్లాడారు. అలా 96 మొదలైంది. శ్రీదేవి శోభన్‌బాబు సినిమా పక్కా కమర్షియల్ మూవీ.. ఇందులోనాది చాలా వైవిధ్యమైన పాత్ర. నాపాత్ర చాలా బావుంటుంది. 96లో చేసిన జాను పాత్ర తమిళ సినిమాలోనిదే అయినా.. తెలుగు రాష్ట్రాల్లో చాలా మంచి స్పందన వచ్చింది. ఈచిత్రంలో నా క్యారెక్టర్ అర్బన్ గర్ల్, మోడ్రన్‌గా ఉంటుంది. వైవిధ్య మైన జానుని చూస్తారు. ఫ్యామిలీ అంతా కలిసి చూసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. నాకు మలయాళం చదవటానికి, రాయటానికి వచ్చు.. తమిళం ఇపుడు నేర్చుకుంటున్నా. భాష తెలిస్తే నటిగా ఎంతైనా ప్రూవ్ చేసుకోవచ్చు. ఏదైనా బయోపిక్ చేయాలన్నా, ఇంకేమన్నా చేయాలన్నా నేను రెడీగా ఉండాలి. అందుకే నేను అన్నీ నేర్చుకుంటున్నా.. స్క్రీన్ రైటింగ్ కోర్సు కూడ చేశా. కొన్ని ఇష్యూస్ గురించి ఓపెన్‌గా మాట్లాడగా.. మిలియన్ ఫాలోయర్లు ఉన్నపుడు నువ్వేం షేర్ చేయట్లేదని చాలా మంది అడిగారు. అలాంటిపుడు మా అంకుల్ నాకు కొన్ని విషయాల గురించి చెప్పారు. సోషల్‌మీడియాను ఫ్రెషర్‌గా తీసుకోను.. కానీ స్ట్రాంగ్‌గా ఏదైనా అన్పిస్తే దాని గురించి చెప్పమని అన్నారు. నేను ప్రస్తుతం దాన్ని అర్థం చేసుకోవటానికి ట్రై చేస్తున్నా. రామ్‌చరణ్ నా ఫేవరేట్ హీరో..




# ఢిల్లీ స్టేడియంలో ఢీ అంటే ఢీ

## ఆసీస్ వర్సెస్ భారత్ నేడు రెండో టెస్ట్మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో రెండో టెస్టు కోసం భారత్ సిద్ధం అయింది. నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 1:0తో ఆధిక్యంలోఉన్న భారత్ రెండో టెస్టులోనూ విజయం సాధించేపట్టుదలతో ఉంది. ఇప్పటికే టెస్టుల్లో అగ్రస్థానానికి చేరువగా వచ్చినభారత్ తొలిస్థానం దక్కించుకోవాలంటే ఈ విక్టరీ ఎంతోకీలకం. ఈక్రమంలో ఢిల్లీ వేదికగా జరిగే మ్యాచ్లో పలు రికార్డులు సొంతంచేసుకునే ఛాన్స్ ఉంది. ఐదేళ్ల తర్వాత ఢిల్లీలోని అరుణ్జైట్లీ స్టేడియంలో టెస్టుమ్యాచ్జరుగుతోంది. చివరిసారి గెలిచిన ఆసీస్ ఇప్పటివరకూ మరొక విజయం సాధించలేకపోయింది. ఛతేశ్వర్పుజారా, రవీంద్రజడేజా, అక్షర్పటేల్, అశ్విన్, నాథన్ లయన్, స్టీవ్స్మిత్లు అరుదైన ఘనతలను తమ ఖాతాలో వేసుకునేందుకు ఢిల్లీ స్టేడియం వేదిక అవుతోంది. జడేజా ఒక్క వికెట్తీస్తే టెస్టుల్లో 250 మార్క్ను చేరుకుంటాడు. 2500 పరుగులు, 250 వికెట్లు తీసిన రెండో వేగవంతమైన క్రికెటర్గా రికార్డుసాధిస్తాడు. ఇక మరో రెండు వికెట్లు తీస్తే అక్షర్పటేల్ పేరిట కూడా ఒకరికార్డు ఉంటుంది. తక్కువ టెస్టుల్లోనే 50 వికెట్ల మార్క్ను తాకిన రెండోబౌలర్గా వస్తాడు. అశ్విన్కేవలం తొమ్మిది టెస్టుల్లోనే ఈమార్క్ అందుకున్నాడు. రవిచంద్రన్ అశ్విన్కూడా మూడు వికెట్లు తీస్తే తన ఖాతాలో ఒక రికార్డువస్తుంది. ఆసీస్పై వంద వికెట్లుతీసిన రెండోబౌలర్గా ఉంటాడు. కుంబ్లేమాత్రమే ఆసీస్పై 100 వికెట్లు తీసాడు. మరో ఐదు వికెట్లను లతీస్తే కుంబ్లే రికార్డు బ్రేక్చేస్తాడు. అలాగే బోర్డర్ గవాస్కర్ట్రోఫీలో వంద వికెట్లు తీసిన బౌలర్గా నాథన్ లయన్కు రికార్డురావాలంటే ఐదు వికెట్లు సాధించాలి. బ్రెట్లీమాత్రం 53 వికెట్లుతీసాడు. టెస్టు క్రికెట్లో ఆసీస్ బ్యాటర్ స్టీవ్స్మిత్ టాప్20 జాబితాలోకి వస్తున్నాడు. మరో 73 పరుగులుచేస్తే ఎబిడివిలియర్స్, వివియన్ లక్ష్మణ్లను దాటేసి టెస్టు క్రికెట్లో అత్యధిక పరుగుల టాప్20 జాబితాలోకి వస్తాడు. ఛతేశ్వర్పుజారా వందో టెస్టు ఆడుతున్న 13వ భారతీయ క్రికెటర్గా మారతాడు. ఇపుడున్న జట్టు సభ్యుల్లో విరాట్కోహ్లీమాత్రమే వంద టెస్టులు ఆడిన క్రికెటర్గా ఉన్నాడు. మరో వందపరుగులుచేస్తే ఆసీస్ పై రెండువేల పరుగులుచేసిన క్రికెటర్గా పుజారా రికార్డుసాధిస్తాడు. ఇప్పటికే రెండుజట్లు ఢిల్లీ స్టేడియంలో ప్రాక్టీస్ ముమ్మురంచేసాయి. ఆసీస్ క్రికెటర్లు మొత్తంగా స్పిన్పైనే దృష్టికేంద్రీకరించి ప్రాక్టీస్ ముమ్మురంచేసారు.

# దిగ్గజ ఫుట్బాలర్ తులసీదాస్ మృతి



**హైదరాబాద్:** భారత దిగ్గజ ఫుట్బాలర్, ఒలింపియన్ తెలుగు క్రీడాకారుడు తులసీదాస్ బలరాం(87) గురువారం కన్నుమూసారు. కొంతకాలంగా అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలోమృతిచెందారని కుటుంబసభ్యులు తెలిపారు. గత ఏడాది డిసెంబరు 26న అనారోగ్య సమస్యలపై ఆసుపత్రిలో జాయిన్ అయిన తులసీదాస్ బలరాం మూత్రవ్యాధులు, ఉదరభాగాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకున్నాడు. గురువారం ఉదయం పరిస్థితి విషమించి ఆయన కన్నుమూసారు. అంతర్జాతీయ స్థాయిలో ఫుట్బాల్ ఆడి దేశఖ్యాతిని పెంచిన తులసీదాస్ 1936 అక్టోబరు4న సికింద్రాబాద్లోని బొల్లారంలో జన్మించారు. తన కెరీర్లో జాతీయ జట్టుతోపాటు హైదరాబాద్, ఈస్ట్బెంగాల్ ఫుట్బాల్జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. దిగ్గజ ఫుట్బాలర్గాపేరున్న తులసీదాస్ బలరాం 1962లో జరిగిన ఏసియన్గేమ్స్లో గోల్డ్మెడల్గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించాడు. 1959లో మెర్డెకా టోర్నమెంట్రన్నరప్గా వచ్చాడు. ఈస్ట్బెంగాల్ తరపున 1598లో ఐఎఫ్ఎ షీల్డ్ట్రోఫీ, హైదరాబాద్ తరపున సంతోష్ట్రోఫీ, బెంగాల్ తరపున సంతోష్ట్రోఫీ, అర్జున అవార్డు కూడా పొందాడు. కలకత్తా ఫుట్బాల్లీగ్ టాప్స్కోరరుగా 1961లోనే రికార్డుసాధించాడు. ఆయన మృతిపట్ల క్రీడాసంఘాలు, అభిమానులు, స్నేహితులు ఒక దిగ్గజ ఫుట్బాలర్ను కోల్పోయామని సంతాపాలు ప్రకటించారు.

# పొరపాట్లు జరిగాయి క్షమించండి.. ఐసిసి




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్మండలి ఐసిసి మరోసారి తన తప్పులు బయటపెట్టుకుని క్షమాపణలు కోరింది. టెస్టుర్యాంకుల్లోను ఆల్ఫార్మాట్లలోను లీడింగ్ జట్ల పేర్లను తారుమారుచేసింది. ముందురోజు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ గురువారంమరో ట్వీట్చేసి క్షమాపణలుకోరింది. తమ రేటింగ్ పాయింట్ల లెక్కల్లో తప్పిదంతో ఈ గందరగోళం చోటుచేసుకుందని వివరణ ఇచ్చింది. టెస్టుర్యాంకింగ్స్లో ఆస్ట్రేలియా 126 పాయింట్లతోరేటింగ్లో టాప్ర్యాంకులో ఉంటే భారత్ 115 రేటింగ్తోరెండోర్యాంక్లో ఉన్నాయి. తమ తప్పిదానికి గురువారం క్షమాపణలు కోరింది. నిజానికి తొలిటెస్టుకుముందు టీమిండియా 111 పాయింట్లతోరెండోస్థానంలోను, 126 పాయింట్లతో ఆసీస్ తొలిస్థానంలోను ఉన్నాయి. తొలిటెస్టులో టీమిండియా 132 పరుగులతేడాతో విజయం సాధించిన తర్వాత ఐసిసి ర్యాంకింగ్స్ టేబుల్ అప్డేట్చేసింది. మ్యాచ్గెలిచిన భారత్కు నాలుగుపాయింట్లురాగా ఆసీస్కు ఎలాంటి పాయింట్లురాలేదు. అయితే ఐసిసి పొరపాటున టీమిండియా 115 పాయింట్లను టాప్గా పరిగణించి ఆసీస్కు 111 పాయింట్లు అంటూ చూపించింది. దీనితో టీమిండియా నంబర్వన్ అనిప్రకటించింది. ఐసిసి ర్యాంకుల్లో పొరపాట్లు కొత్తేమీకాదు. గతంలోకూడా ఇలాగే సాంకేతికలోపంకారణంగా 126 పాయింట్లతో వన్ప్లేస్లో ఉన్న ఆసీస్జట్టుకు 15 పాయింట్లుకోతపడటంతో రేటింగ్ 111కి పడిపోయింది. 115 పాయింట్లతో ఉన్న టీమిండియా నంబర్వన్ అని ప్రనకటించింది. రెండు గంటల్లోనే తప్పును సరిచేసుకుని ఐసిసి లెక్కసరిచేసింది. ఈ ఏడాదిలో నెలరోజుల్లోనే ఐసిసి రెండుసార్లు పొరపాట్లుచేసి ఆపై క్షమాపణలు కోరడం చర్చనీయాంశంఅయింది.



# ఆసీస్ను కంగారు పెడుతున్న కోహ్లీ రికార్డులు!

**న్యూఢిల్లీ:** టీమిండియాతో ఢిల్లీ గ్రౌండ్లో జరిగే రెండో టెస్టు ముంగిట ఆసీస్టీమ్లో కోహ్లీ రికార్డులు కంగారుపుట్టిస్తున్నాయి. ఢిల్లీ టెస్టులోనూ ఆజట్టు గెలవడం కష్టమేనని మాజీ క్రికెటర్లు చెపుతున్నారు. ఇందుకు ఢిల్లీ గ్రౌండ్లోపిచ్ ఒకటయితే రెండోది కోహ్లీ రికార్డులు. ఢిల్లీకి చెందిన విరాట్కోహ్లీకి అరుణ్జైట్లీ స్టేడియం కొట్టిన పిండి. చిన్నప్పటినుంచి అక్కడే మ్యాచ్లు ఆడుతూ పెరిగిన కోహ్లీకి పిచ్పైకూడా పూర్తిగా అవగాహన ఉంది. భారత్ తరపున ఢిల్లీ వేదికగా ఆడిన చివరిమూడు టెస్టుల్లో కలిపి కోహ్లీచేసిన పరుగులు 467. ఆస్టేడియంలో కోహ్లీ టెస్టు సగటు 77.83గా ఉంది. అలాగే విరాట్కోహ్లీ టెస్టుల్లో నమోదుచేసిన అత్యధిక స్కోరు 243పరుగులు కూడా ఇక్కడేచేసాడు.

శ్రీలంకతోజరిగిన టెస్టుమ్యాచ్లో ఆస్కోరు సాధించాడు. అది కూడా చివరిగా అక్కడ ఆడిన టెస్టుమ్యాచ్లోనే కోహ్లీచేసాడు. కోహ్లీ టెస్టుల్లో సెంచరీచేసి సుమారు మూడేళ్లవుతోంది. 2019లో బంగ్లాదేశ్పై ఐదురోజుల ఫార్మాట్లోసెంచరీచేసిన కోహ్లీ మళ్లీ మూడంకెలస్కోరుచేయలేదు. ఢిల్లీ మ్యాచ్లో కోహ్లీని కట్టడిచేయడం సులువు కాదని ఆస్ట్రేలియా మాజీలు తమ బౌలర్లను హెచ్చరిస్తున్నారు.

# సెల్ఫీలివ్వలేదని పృథ్వీషాపై దాడి



**ముంబయి:** యువక్రికెటర్పృథ్వీషా దాడికిగురయ్యాడు. తన స్నేమితుడితో కలిసి ఒక హోటల్కువెళ్లినపుడు ఈ సంఘటన జరిగింది. ముంబయిలోని ఓషివారా పోలీస్స్టేషన్లో ఫిర్యాదుకూడాచేసాడు. తొలుత సెల్ఫీలను తిరస్కరించినందుకు దాడిచేసినట్లు భావించినా డబ్బు ఇవ్వకపోతే తప్పుడుకేసులు పెడతామని బెదిరించినట్లు కూడా ఫిర్యాదులో పృథ్వీషా స్నేహితుడు ఆశిశ్సురేంద్రపేర్కొన్నాడు. సురేంద్రతో కలిసి పృథ్వీషా శాంతాక్రూజ్లోని ఒక ఫైవ్స్టార్ హోటల్కువెళ్లాడు. నిందితులు సెల్ఫీకోసం పృథ్వీషాముందుకువచ్చారు. అయితే ఇద్దరితోమాత్రమే సెల్ఫీదిగేందుకు షా ఆసక్తిచూపించగా గ్రూప్లోని మిగతా వారుకూడా వచ్చి సెల్ఫీ ఇవ్వాలన్నారు. తాను స్నేమితులతోకలిసి భోజనానికి వచ్చానని ఇపుడు అందరితో సెల్ఫీ ఇవ్వడం కుదరదని పృథ్వీ షా వారికి సమాధానం ఇచ్చాడు. అప్పటికీ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టడంతో షా స్నేహితుడు వెంటనే హోటల్మేనేజర్కు పిర్యాదుచేసాడు. హోటల్నుంచి వెళ్లిపోవాలని నిందితులకు మేనేజర్ హెచ్చరిచడంతో బయటకు వచ్చిన పృథ్వీషా ఆతడి స్నేహితుడి కారుపై బేస్బాల్ బ్యాట్లతో దాడికి పాల్పడ్డారు. బిఎండబ్ల్యు కారువెనుక ముందు భాగంలోని కిటికీలు ధ్వంసం అయినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన సమయంలో కారులోనే పృథ్వీషా ఉన్నాడని, అయితే దీనిని వివాదంచేయకూడదనే ఉద్దేశ్యంతో ఆతడిని వేరేకారులో సురక్షితంగా ఇంటికి పంపించినట్లు సురేంద్రతెలిపాడు. ఒక మహిళ తన కారును వెంబడించి మరీ జోగేశ్వరి లోటస్ పెట్రోల్పంప్దగ్గర ఆపేసిందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే 50వేలు ఇవ్వాలని డిమాండ్చేసిందని, లేదంటే తప్పుడు కేసులుపెడతామని బెదిరించారని వెల్లడించారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతంచేసారు. పృథ్వీషాను సెల్ఫీలు అడిగిన వివరాలను హోటల్సిబ్బందినుంచి రాబట్టిన పోలీసులు నిందితులిద్దరిని గుర్తించారు.సనా అలియాస్ సప్నాగిల్, శోభిత్ ఠాకూర్ను అదుపులోకి తీసుకున్నారు. ఎనిమిది మందిపై ఐపిసి సెక్షన్స్ 143, 148, 149, 384, 437, 504, 506 పరిధిలోకేసులునమోదుచేసి వారికోసం గాలింపుచర్యలు షురూచేసారు.

# మూడు మార్పులతో ఆసీస్ రెండో టెస్ట్కు రెడీ



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ట్రోఫీలో రెండో టెస్టుమ్యాచ్కు సంబంధించి ఆసీస్జట్టులోకూడా మూడు మార్పులుజరిగాయి. మ్యాచ్కి టీమ్ సన్నద్ధతపై వివరిస్తూనే జట్టులోమార్పులుచేస్తున్నట్లు తెలిపాడు. సీనియర్ ఓపెనర్ డేవిడ్ వార్నర్పై వేటువేసే ఆలోచనలేదని కమ్మిన్స్ తెలిపాడు. నాగ్పూర్మ్యాచ్లో కేవలం 11 పరుగులుమాత్రమేచేసిన వార్నర్ టెస్టుల్లో రికార్డులు సాధించలేకపోయాడు. వార్నర్ సగటు 22.16 మాత్రమే. అయినా కూడా ఢిల్లీకే9పిటల్స్కి ఐపిఎల్లో ఆడుతున్న వార్నర్ ఆ టీమ్ సొంతగడ్డ జైట్లీ స్టేడియంలో మళ్లీ ఫామ్లోకి వస్తాడని కమ్మిన్స్ చెప్పాడు. టాపార్డర్ బ్యాటర్ మాట్ రెన్షాపై వేటుపడే ఛాన్స్ ఉంది. ఆతడిస్థానంలో ట్రావిస్ హెడ్ను టీమ్లోకి తీసుకునే ఛాన్స్ ఉంది. జట్టునుంచి బోలాండ్ను తప్పించి కామెరూన్గ్రీన్ను తుదిజట్టులోకి తసీఉకునే సూచనలున్నాయి. పిచ్పేస్కు అనుకూలంగా ఉంటే మర్ఫీనికూడా తప్పించి పేసర్ మిచెల్స్టార్క్ను తీసుకుంటాడని అంచనాలున్నాయి. తుదిజట్టులో పాట్కమిన్స్ మిచెల్స్టార్క్, కామెరూన్గ్రీన్, నాథన్ లయన్లరూపంలో నలుగురు ప్రొఫెషనర్స్ ఉన్నారు. ఆస్ట్రేలియా తుదిజట్టులో డేవిడ్ వార్నర్; ఉస్మాన్ఖ్వాజా, ట్రావిస్ హెడ్, మార్కస్ లబుషేన్, స్టీవ్స్మిత్, పీటర్ హ్యాండ్స్కబ్, కామెరూన్గ్రీన్, అలెక్స్ క్యారీ, పాట్కమిన్స్ నాథన్ లయన్, మిచెల్స్టార్క్ వంటివారున్నారు.

# సిమెంట్ వ్యాపారాలకు బూస్ట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దాదాపు మూడు వారాలుగా అదానీ గ్రూప్ కంపెనీల పరిస్థితి అస్తవ్యస్థంగా ఉంది. గ్రూప్ వ్యాపారాలపై వచ్చిన అనేక ఆరోపణల నేపథ్యంలో దేశీయ ఇన్వెస్టర్ల నుంచి అంతర్జాతీయ సంస్థల వరకు అందరూ అదానీకి దూరంగా జరుగుతూ ఉన్నారు. పైగా ఈ అంశం దేశంలో రాజకీయ అస్త్రంగా కూడా మారిపోయింది. చివరికి యవ్వారం కోర్టు మెట్లు కూడా ఎక్కింది. పరిస్థితులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్న ప్రస్తుత తరుణంలో అదానీ మంచి జాక్పాట్ కొట్టారు. ఇది ఆయన కొత్తగా కొనుగోలు చేసిన సిమెంట్ వ్యాపారానికి చాలా కీలకమైంది. అదానీకి చెందిన అంబుజా సిమెంట్ లిమిటెడ్ భారీ డీల్ను దక్కించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒడిశాలోని ఉస్కల్వాగు సున్నపురాయి బ్లాక్కు ప్రాధాన్య బిడ్డర్గా అదానీ కంపెనీ ఎంపికైనట్లు కంపెనీ తెలిపింది. మల్కన్గిరి జిల్లాలో ఉన్న సున్నపురాయి బ్లాక్ కోసం ఒడిశా ప్రభుత్వం ఈ-వేలం నిర్వహించింది. ఇందులో అదానీ గ్రూప్కు చెందిన అంబుజా సిమెంట్ కూడా బిడ్ దాఖలు చేసింది. అయితే బిడ్ ఎంతకు దాఖలు చేసిందనే విషయం వెల్లడికాలేదు. 547 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఈ బ్లాక్లో మొత్తం 141 మిలియన్ టన్నుల సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని అంచనా. బిడ్ పొందినట్లు అంబుజా సిమెంట్ స్టాక్ మార్కెట్లకు వెల్లడించింది. బిడ్ గెలిచిన వార్త వెలువడడంతో అంబుజా సిమెంట్ స్టాక్ 3శాతం మేర లాభపడింది. అంబుజా సిమెంట్స్ స్టాక్ ధర 348.85 రూపాయల వద్ద ఉంది. హిండెన్బెర్గ్ నివేదిక తర్వాత కంపెనీ స్టాక్ విలువ క్షీణించిన విషయం విదితమే.




# ఎయిరిండియా భారీ డీల్..

## 840 కొత్త విమానాలు కొనుగోలుకు రెడీ

**ముంబై, ఫిబ్రవరి 16:** ఎయిరిండియా రికార్డుస్థాయిలో మొత్తం 840 కొత్త విమానాలు కొనుగోలుకు సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని సంస్థ చీఫ్ కమర్షియల్ అండ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫీసర్ నిపుణ్ అగర్వాల్ తాజాగా ధ్రువీకరించారు. ఇప్పటికే ఎయిరిండియా ఎయిర్బస్ నుంచి 250 విమానాలు, బోయింగ్ నుంచి 220 విమనాల కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. దీనికి అదనంగా వచ్చే పదేళ్లలో 370 విమానాలు కొనుగోలుకు వీలుగా బోయింగ్, ఎయిర్బస్ సంస్థలతో ఆప్షన్స్ అండ్ పర్చేస్ రైట్స్ను కొనుగోలు చేశామని నిపుణ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందాలు పూర్తిస్థాయిలో కార్యరూపం దాలిస్తే ప్రపంచంలోని ప్రధాన నగరాలన్నిటికీ భారత్ నుంచి సర్వీసులు నడిపే అవకాశం చిక్కుతుందని అన్నారు. భారత వైమానిక రంగంలోనే ఈ ఒప్పందం ఓ కీలక మైలురాయిగా నిలిచిపోతుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎయిరిండియా పగ్గాలు చేపట్టాక టాటా గ్రూప్ సంస్థ కార్యకలాపాలను భారీస్థాయిలో విస్తరిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే కొత్త విమానాల కొనుగోలుకు సిద్ధమైంది. తొలుత ఆర్డర్ ఇచ్చిన 470 విమానాలు వచ్చే ఆరేడుయేళ్లలో సంస్థకు అందనున్నాయి. సంస్థ లాభాల బాట పట్టేందుకు కొత్త విమానాలు కీలకమని నిపుణులు చెబుతున్నారు. ఇక ఎయిర్బస్ నుంచి 210 ఎ320/321 నియో, ఎక్స్ఎల్ఆర్ విమానాలు, 40 ఎ350-900/1000 విమానాల కొనుగోలుకు ఎయిరిండియా ఒప్పందం చేసుకుంది. బోయింగ్ 190 బి737 మ్యాక్స్, 20 బి787ఎస్ మరియు 10 బి777 విమానాలు సరఫరా చేయనుంది.




# వాణిజ్యం

## వచ్చే యేడాదికి 15 కోట్ల 5జి యూజర్లు: నోకియా అంచనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** టెలికం సంస్థలు భారత్లో క్రమం గా 5జి సేవలు విస్తరిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన నగరాల్లో 5జి నెట్వర్క్ అందుబాటులోకి వచ్చింది. ఈ యేడాది చివరకు దాదాపు దేశంలోని అన్ని ప్రాంతాల్లో 5జి సేవల్ని అందు బాటులోకి తీసుకు రావాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు 5జి సేవలకు అనుగుణంగా యూజర్లు కూడా తమ హ్యాండ్ సెట్లను అప్గ్రేడ్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో 2024 నాటికి 15 కోట్ల 5జి మొబైల్ సబ్స్క్రైబర్లు ఉంటారని నోకియా అంచనా వేసింది. అదే సమ యంలో 2024 నాటికి దేశవ్యాప్తంగా 4జి, 5జి సబ్స్క్రైబర్ల సంఖ్య 99 కోట్లకు చేరుతుందని నోకియా




పేర్కొంది. అలాగే అప్పటికే 2జి వినియోగించే వారి సంఖ్య 99 కోట్లకు చేరుతుం దని నోకియా పేర్కొంది. అలాగే అప్పటికీ 2జి వినియోగించే వారి సంఖ్య 15 కోట్లుగా ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియా, ఎయిర్టెల్, బిఎస్ఎన్ఎల్లో 35 కోట్ల 2జి సబ్స్క్రైబర్లు ఉన్నట్లు తెలిపింది. మరోవైపు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 2 కోట్ల 5జి కస్టమర్లు ఉన్నట్లు వెల్లడించింది. గత యేడాది అక్టోబరులో దేశంలో 5జి సేవలు ప్రారంభమైన విషయం విదితమే. 2023 -24 చివరికి 10 కోట్ల 5జి కస్టమర్లను జత చేసుకోవాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది. నోకియా నివేదిక ప్రకారం 2022 లో భారత్కు ఏడు కోట్ల 5జి డివైజ్ దిగుమతి అయ్యాయి. మరోవైపు 73 కోట్ల యాక్టివ్ 4జియూజర్లలో 8.5కోట్ల మంది దగ్గర 5జిని సపోర్ట్ చేసే ఫోన్లు ఉన్నాయి. నెట్వర్క్ అందు బాటులోకి వస్తున్న కొద్దీ 5జి స్మార్ట్ఫోన్ల వినియోగం పెరుగుతుందని నివేదిక అభిప్రాయ పడింది. 5జి అమలు వల్ల దేశంలో డేటా వినియోగం గణనీయంగా పెరుగుతుందని నోకియా అంచనా వేసింది. 2027 నాటికి నెలకు ఒక్కో యూజర్ విని యోగించే సగటు డేటా 46 జిబికి చేరుతుందని తెలిపింది. ప్రస్తుతం అది 19.5 జిబిగా ఉన్నట్లు పేర్కొంది. ప్రపంచంలోనే అత్య ధికంగా డేటా వినియోగించే దేశంగా భారత్ నిలుస్తుందని తెలిపింది.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఫిబ్రవరి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం ఫ్లాట్గా ముగిసాయి. ఉదయం ఉత్సాహంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, ఇంట్రాడేలో గరిష్టాలను నమోదు చేశాయి. ఆద్యంతం లాభాల్లో కొనసాగిన సూచీలు చివరికి అమ్మకాల ఒత్తిడితో ఫ్లాట్గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 44.42 పాయింట్ల లాభపడి 61,319.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 20 పాయింట్లు లాభపడి 18,035.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, టాటా స్టీల్, ఎన్టిపిసి, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎంఅండ్ ఎం, హెచ్యూఎల్, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, మారుతి సుజుకీ, భారతీఎయిర్టెల్, ఎస్బిఐ, హెచ్సిఎల్ టెక్నాలజీ, హెచ్డిఎఫ్సి బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పిఐ ఇండస్ట్రీస్ డిసెంబర్ త్రైమాసికంలో నికర లాభంలో 58 శాతం వృద్ధిని నమోదు చేసిది. అదే సమయంలో ఆదాయం 18.9 శాతం పెరిగి రూ.1,613 కోట్లకు చేరింది. రానున్న త్రైమాసికాల్లోనూ వృద్ధి కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పిఐ ఇండస్ట్రీస్ షేరు ధర 8.11 శాతం పెరిగి రూ.3,375 వద్ద నిలిచింది.

# విప్రో ఉద్యోగులకు వేరియబుల్ పే

**ముంబై, ఫిబ్రవరి 16:** ఐటి పరిశ్రమలో టాప్ కంపెనీల్లో విప్రో కూడా ఒకటిగా కొనసాగుతోంది. ప్రస్తుతం ఐటి రంగంలోని కంపెనీలు ప్రపంచ ఆర్థికసంక్షోభం కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ తరుణంలో కంపెనీ మూడో త్రైమాసికానికి సంబంధించి తన ఉద్యోగులకు వేరియబుల్ పే గురించి కీలక ప్రకటన చేసింది. ఐటి పరిశ్రమలో కంపెనీలు తమ ఉద్యోగులకు వేతనాన్ని రెండు భాగాలుగా చెల్లిస్తుంటాయి. ఒకటి నెలవారీ చెల్లించే ఫిక్స్డ్ వేతనం కాగా, మరొకటి త్రైమాసికానికి ఒకసారి కంపెనీ పనితీరు ఆధారంగా చెల్లించేది. దీనినే వేరియబుల్ పే అని పిలుస్తారు. ఇది ఒక్కో కంపెనీలో ఒక్కోలాగా ఉంటుంది. అయితే కంపెనీ పనితీరును బట్టి ఏ క్యాటగిరీలోని ఉద్యోగులకు దీనిని ఎంతమేర చెల్లించాలనే నిర్ణయాన్ని కంపెనీలు ప్రతి త్రైమాసికంలోనూ ప్రకటిస్తుంటాయి. టెక్కీలు కూడా వీటి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తుంటాయి. విప్రోలో డిసెంబరుతో ముగిసిన త్రైమాసికానికి వేరియబుల్ పే ఫిబ్రవరి నెల జీతంతో విడుదల చేయాలని టెక్ దిగ్గజం నిర్ణయించిందని సమాచారం. దేశీయ ఐటి మేజర్ 2022-23 డిసెంబర్ ముగిసిన త్రైమాసికంలో ఎ నుంచి బి3 బ్యాండ్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు 87శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లించనుందని కంపెనీ ఉద్యోగులకు పంపిన అంతర్గత ఇ-మెయిల్లో వెల్లడించిందని తెలుస్తోంది. ఉద్యోగుల వేరియబుల్ వేతనం కంపెనీ పనితీరుతో పాటు ఉద్యోగులు పనిచేస్తున్న వ్యాపార యూనిట్ పనితీరుపై ఆధారపడి ఉంటుందని అందులో తెలిపింది. 2022-23కి సంబంధించి డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 14.3శాతం పెరిగి రూ.23,229 కోట్లకు చేరినటులన విప్రో రెగ్యులేటరీ ఫైలింగ్స్లో తెలిపింది. ఐటి సేవల నుంచి వప్రో ఆదాయం యేడాది ప్రాతిపదికన 10.4 శాతం పెరిగింది.

# డిబి పవర్తో నిలిచిన అదానీ ఒప్పందం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** డిబి పవర్కు చెందిన థర్మల్ విద్యుత్ ఆస్తుల కొనుగోలుకు అదానీ పవర్ కుదుర్చుకొన్న ఒప్పందం సమయం ముగిసింది. ఒప్పందంలో నిర్ణయించిన తేదీ నాటికి లావాదేవీ పూర్తికాకపోవడమే దీనికి కారణం. ఈ విషయాన్ని అదానీ పవర్ రెగ్యులేటరీ ఫైలింగ్లో తెలియచేసింది. డిజి పవర్ థర్మల్ విద్యుత్ ఆస్తుల కొనుగోలుకు ఆ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొన్నట్లు అదానీ పవర్ 2022 ఆగస్టులో స్టాక్ ఎక్ఛేంజీలకు తెలియచేసింది. ఈ ఒప్పందం విలువ రూ.7,017కోట్లు. దీనికి సంబంధించిన లావాదేవీని 2022 అక్టోబరు 31 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. తర్వాత ఈ గడువును నాలుగు విడతలు పొడిగించి 2023 ఫిబ్రవరి 15 వరకు చేర్చారు. తాజాగా ఆ తేదీ కూడా ముగియడం తో ఒప్పందం ముందుకు సాగకుండానే ముగిసిపోయిం ది. అమెరికా షార్ట్సెల్లర్ హిండెన్బెర్గ్ రీసెర్చ్ ఆరోపణల నేపథ్యంలో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న విషయం విదితమే ఈ తరుణంలో ఒప్పందం వీగిపోవడం చర్చనీయాంశంగా మారింది. తమ సూచీల్లో అదానీ గ్రూప్నకు చెందిన కంపెనీల వెయిటేజీని తగ్గిస్తున్నట్లు ఇటీవల మోర్గాన్ స్టాన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్ ప్రకటించిన విషయం విదితమే. అయితే వీటిలో రెండింటి వెయిటేజీ సవరణను మే నెల వరకు వాయిదా వేస్తున్నట్లు ఎంఎస్సిఐ తాజాగా ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్లు గురువారం పాజిటివ్గా ట్రేడయ్యాయి.




# శరవేగంగా భారత ప్రకటనల రంగం వృద్ధి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ప్రస్తుత యేడాదిలో భారత ప్రకటనల వ్యయం 15.5 శాతం వృద్ధి చెంది రూ.1.46 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఓ నివేదిక అంచనా వేసింది. గతీ యేడాది రెండంకెల వృద్ధి కారణంగా గత యేడాది తొమ్మిదో స్థానంలో ఉన్న దేశీయ ప్రకటనల వ్యయం ఈ యేడాది ఎనిమిదో స్థానానికి చేరుకోనుంది. ప్రధానంగా టెలికం, రిటైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్,ట్రావెల్, టూరిజం ఈ యేడాది ప్రకటనల వృద్ధికి దోహదపడే కీలక రంగాలుగా ఉండనున్నాయి. ప్రపంచ వ్యాప్తం గా భారత ప్రకటనల పరిశ్రమ అత్యంత వేగంగా వృద్ధి చెందుతోందని గ్రూప్ఎంకు చెందిన అశ్విన్ పద్మనాభన్ అన్నారు. ఈ యేడాదిలో ప్రకటనల ఖర్చులో 56శాతం డిజిటల్ విభాగంలో ఉంటుందని నివేదిక తెలిపింది. ఇది గత యేడాది కంటే 20శాతం ఎక్కువగా ఇది మొత్తం పరిశ్రమ వృద్ధికి దోహదపడు తుందని ఆయన పేర్కొన్నారు. 2021 నుంచి ఇప్పటి వరకు డిజిటల్ ప్రకటనల ఖర్చులు 50శాతానికి పైగా పెరిగాయి. ముఖ్యంగా కరోనా మహమ్మారి ప్రభావం వల్ల ఈ విభాగంలో యాడ్స్ గణనీయంగా పెరిగాయి. ఆ తర్వాత టివి యాడ్స్ 30శాతం, ప్రింట్ విభాగంలో 10 శాతం వాటాను కలిగిఉన్నాయని నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14